PRGI Reg No -"APTEL/26/A1193

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....
ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 138, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, బుధవారం - 08 - జూలై - 2026 , వెల రూ.5/-

# ట్రంప్ జోక్యం బూడిదలో పోసిన పన్నీరు.. ఫిఫా వరల్డ్ కప్ నుంచి అమెరికా ఔట్!

## ఫిఫా వరల్డ్ కప్ రౌండ్ ఆఫ్ 16లో అమెరికాపై 4-1 తేడాతో గెలిచిన బెల్జియం



స్ట్రైకర్ బలోగన్‌పై నిషేధం ఎత్తివేతకు ట్రంప్ జోక్యం.. వివాదాస్పదమైన ఫిఫా నిర్ణయం

ట్రంప్‌ను ఎగతాళి చేస్తూ డ్యాన్స్ చేసిన బెల్జియం స్ట్రైకర్ రొమెలు లుకాకు

బలోగన్ వివాదమే తమలో కసి పెంచిందని వెల్లడించిన బెల్జియం ప్లేయర్లు

కీలక మ్యాచ్‌లో

పూర్తిగా తేలిపోయిన అమెరికా స్టార్ ఆటగాడు బలోగన్ మిగతా 2 లో

# సింగరేణికి మరో 2 బొగ్గు బ్లాక్‌ల కేటాయింపు.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటన

సింగరేణికి నైనీ కోల్ బ్లాక్‌తాడిచెర్ల-2 బ్లాక్ కూడా కేటాయింపుబొగ్గు ఉత్పత్తి పెంచాలని సూచననైనీలో 35 ఏళ్లకు సరిపడా నిల్వలురూ.75 వేల కోట్ల ఆదాయం అంచనా



2లో సింగరేణికి మరో రెండు కీలక బొగ్గు బ్లాక్‌లు దక్కనున్నాయి. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్‌తో పాటు తాడిచెర్ల-2 కోల్ బ్లాక్‌ను కూడా సింగరేణికి కేటాయిస్తున్నట్లు కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి ప్రకటించారు.

# సీఎం పర్యటనలను మేము నియంత్రించాలా..?డీఎంకేపై సుప్రీం ఫైర్



2లో ఇంటర్నెట్ డెస్క్: కరూర్ తొక్కిసలాట నేపథ్యంలో డీఎంకే వేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. తమిళనాడు సీఎం విజయ్ (జవీ ఎఱయిఎ) జూలై 10న కరూర్ పర్యటనకు వెళ్లనున్నారు.

# విజయ్ గెలుపును సవాల్ చేస్తూ వేసిన పిటిషన్ ను విచారణకు స్వీకరించిన హైకోర్టు

విజయ్ విజయాన్ని రద్దు చేయాలంటూ డీఎంకే అభ్యర్థి పిటిషన్



తమిళనాడు రాజకీయాల్లో ప్రభంజనం సృష్టించి సీఎం పీఠం ఎక్కిన దళపతి విజయ్‌కు కొంత ఇబ్బందికర పరిస్థితి తలెత్తింది. ఆయన ఎన్నికల విజయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను మద్రాస్ హైకోర్టు విచారణకు స్వీకరించింది. ఆయనతో పాటు రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి ఆదవ్ అర్జున గెలుపుపై వచ్చిన పిటిషన్లను కూడా జస్టిస్ వీ లక్ష్మీనారాయణన్ ఏకసభ్య ధర్మాసనం విచారణకు స్వీకరించింది. ప్రారంభం అయిన వారం లోపు విశాఖ విమానాశ్రయ కార్యకలాపాలను భోగాపురానికి మార్చి పూర్తి స్థాయిలో సేవలు ప్రారంభిస్తామని తెలిపారు. మిగతా 2 లో

# ట్రంప్‌పై ఇరాన్‌లో ఆగ్రహం

## ఆయన్ని చంపేయాలంటూ మరింతగా డిమాండ్లు ఖమేనీ అంత్యక్రియల ఊరేగింపులో భారీగా జనం



టెహ్రాన్‌లో సోమవారం ఇరాన్ దివంగత అధినేత ఖమేనీ అంతిమయాత్రలో పాల్గొన్న పౌరులుటెహ్రాన్: తమ సర్వోన్నత నేత అయతుల్లా అలీ ఖమేనీని పొట్టనపెట్టుకున్నది అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంపేనని, ఆయన జీవించి ఉండటానికి వీల్లేదని ఇరాన్‌లో ఆగ్రహావేశాలు పెల్లుబుకుతున్నాయి. ట్రంప్ అంతాన్ని చూడాలంటూ ఖమేనీ అంత్యక్రియల ఊరేగింపులో నల్లని దుస్తుల్లో పెద్దసంఖ్యలో ప్రజలు పిడికిలి బిగించి నినాదాలు చేస్తున్నారు. వీరితో టెహ్రాన్ వీధులన్నీ కిక్కిరిసిపోతున్నాయి. కిలోమీటర్ల కొద్దీ ప్రజలు బారులుతీరిన దృశ్యాలను ఇరాన్ ప్రభుత్వ టీవీ ప్రసారం చేస్తోంది. ఖమేనీ పార్థివదేహాన్ని, ఆయన కుటుంబికుల మృతదేహాల శవపేటికల్ని ఒక వాహనంలో ఉంచి ప్రజా సందర్శనకు వీలు కల్పిస్తున్నారు. మిగతా 2 లో

# అదంతా ఫేక్.. ఆ ప్రకటన నేను చేయలేదు: సూర్యకుమార్



2లో ఇంటర్నెట్ డెస్క్: మొన్నటివరకు భారత టీ20 జట్టుకు కెప్టెన్‌గా ఉన్న సూర్యకుమార్ యాదవ్‌ను టీమ్ నుంచి తప్పించడమే కాకుండా సారథ్య బాధ్యతలను శ్రేయస్ అయ్యర్‌కు అప్పగించిన విషయం తెలిసిందే. ఈ పరిణామాలపై సూర్యకుమార్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ టీమ్‌ఇండియా మేనేజ్‌మెంట్‌ను విమర్శించినట్లు ఒక ప్రకటన సోషల్ మీడియాలో వైరల్



2లో

# ఇది చూసి నేను షాకయ్యా.. ఇది ప్రజల భద్రతకు, ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం: మంత్రి లోకేశ్

రాజమహేంద్రవరంలో ఇసుక లారీల వల్ల దెబ్బతిన్న రోడ్ల సమస్య

టీడీపీ కార్యకర్త ట్వీట్‌పై స్పందించిన మంత్రి నారా లోకేశ్

వెంటనే రోడ్డు నిర్మించాలని అధికారులకు తక్షణ ఆదేశాలు

ప్రజల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత అని స్పష్టీకరణ

గత రెండేళ్లుగా పరిష్కారం కాని సమస్యపై మంత్రి జోక్యం

సోషల్ మీడియాలో వచ్చిన ఒక ఫిర్యాదుపై రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ తక్షణమే స్పందించారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం పరిధిలో ఇసుక లారీల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న రోడ్డు సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. టీడీపీ మహిళా కార్యకర్త

# భోగాపురం విమానాశ్రయం సిద్ధం..

## భోగాపురం విమానాశ్రయాన్ని సందర్శించిన రామ్మోహన్ నాయుడు

అన్ని పనులు పూర్తయ్యాయని తెలిపిన కేంద్ర మంత్రి

మోదీ సమయం ఖరారు చేస్తే ప్రారంభోత్సవం ఉంటుందని వెల్లడి



ఉత్తరాంధ్రలో కొత్త అభివృద్ధి చరిత్రకు నాంది పలుకుతూ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం పూర్తి స్థాయికి చేరుకుంది. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఈరోజు విమానాశ్రయాన్ని సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన స్పష్టమైన ఆదేశాలతో జీఎంఆర్ సంస్థ షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తి చేసిందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఇప్పటికే ఎయిరోడ్రోమ్ లైసెన్స్ వచ్చేసిందని వెల్లడించారు. ప్రధాని మోదీ సమయం ఖరారు చేస్తే వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవ వేడుక ఉంటుందని కేంద్ర మంత్రి తెలిపారు. 78 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మితమైన టెర్మినల్ భవనం సంవత్సరానికి ఏకంగా నాలుగు కోట్ల మంది ప్రయాణికులకు సేవలు అందించే సామర్థ్యం కలిగి ఉంటుందని చెప్పారు. ఉత్తరాంధ్ర సంస్కృతి, కళలు ఉట్టిపడేలా డిజైన్ చేయడంతో ఇది దేశంలోనే అత్యుత్తమ విమానాశ్రయాల్లో ఒకటిగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు. మిగతా 2 లో



2లో

# తుని చిన్నారి జ్ఞానేశ్వరి మిస్సింగ్ కేసులో బిగ్ ట్విస్ట్..

కారుపై మాట మార్చిన బంధువు

తుని చిన్నారి జ్ఞానేశ్వరి

మిస్సింగ్ కేసులో రోజుకో మలుపు

అనుమానాస్పద కారు తనను ఢీకొట్టిందన్న బంధువు.. గంటల్లోనే మాట మార్పు

అది దాడి కాదని, కేవలం ప్రమాదం మాత్రమేనని వీడియోలో వెల్లడి

నెల రోజులు దాటినా వీడని చిన్నారి ఆచూకీ మిస్టరీ

కాకినాడ జిల్లా తునిలో తీవ్ర కలకలం రేపిన చిన్నారి జ్ఞానేశ్వరి అదృశ్యం కేసులో మరో కీలక మలుపు చోటుచేసుకుంది. చిన్నారి ఇంటి వద్ద అనుమానాస్పదంగా కనిపించిన కారే తనను ఢీకొట్టిందని చెప్పిన ఆమె బంధువు కోటేశ్వరరావు, కొన్ని గంటల్లోనే మాట మార్చారు. అది దాడి కాదని, కేవలం ప్రమాదం మాత్రమేనని స్పష్టం చేయడంతో ఈ కేసులో మిస్టరీ మరింత పెరిగింది.



2లో

# వయనాడ్‌లో సొరంగం నిర్మాణ ప్రాంతంలో ప్రమాదం.. కొండచరియలు విరిగిపడి ఇద్దరు మృతి

కేరళ వయనాడ్‌లో సొరంగం వద్ద విరిగిపడిన కొండచరియలు

ఘటనలో ఇద్దరు కార్మికులు మృతి, పలువురికి గాయాలు

మట్టి పెళ్లల కింద మరో పది మంది చిక్కుకున్నట్లు అనుమానం

ఇది కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే జరిగిందని మంత్రి ఆరోపణ

కేరళలోని వయనాడ్ జిల్లాలో భారీ వర్షాల ధాటికి ఘోర ప్రమాదం సంభవించింది. కల్లాడిలోని మీనాక్షి వంతెన సమీపంలో సొరంగం నిర్మాణ పనులు జరుగుతున్న ప్రదేశంలో మంగళవారం కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ దుర్ఘటనలో ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో పది మంది వరకు మట్టిపెళ్లల కింద చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు.మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అనక్కంపొయిల్-కల్లాడి-మెప్పాడి జంట సొరంగం రహదారి పనులు సాగుతున్న క్రమంలో, ఒక్కసారిగా కొండ పైనుంచి భారీగా మట్టి, రాళ్లు విరిగిపడ్డాయి.



2లో

# ఏపీ హస్తకళలను ప్రపంచ నలుమూలలకు తీసుకెళ్దాం: పవన్ కల్యాణ్

విజయవాడ: ఏపీ హస్తకళలను ప్రపంచ నలుమూలలకు తీసుకెళ్దామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. మార్కెటింగ్ ఇంకా పెంచగలిగితే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చున్నారు. విజయవాడ అంబేద్కర్ కళా వేదికలో నిర్వహించిన ఏపీ హస్తకళా మహోత్సవానికి పవన్ కల్యాణ్ హాజరయ్యారు. హస్తకళాకారులను అనారోగ్య సమస్యల నుంచి కాపాడాలన్నారు. తొలుత అందరికీ ఆరోగ్య పరీక్షలు చేయించాలని, హస్తకళాకారుల పిల్లలు చదువుకునేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు."వంశపారపర్యంగా వచ్చిన కళను ముందుకు తీసుకెళ్లడం కూడా ముఖ్యమే. హస్తకళా రంగాలు భారతదేశ మూలాలు. దేశ సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగాలంటే హస్తకళను, చేనేతను కాపాడుకోవాలి. ఒక జాతి గొప్పతనం.. నిర్మించిన భవనాల్లో కాదు.. కళాకారుల్లో కనిపిస్తుంది. కళాకారుల ప్రతిభ.. వారి కష్టాన్ని గుర్తించడానికే ఇక్కడికి వచ్చాను. సంప్రదాయ హస్తకళా వారసత్వానికి ఆంధ్రప్రదేశ్ పుట్టినిల్లు. అద్భుత

# ఇండోనేషియాలోని ఈ హిందూ ఆలయానికి మోదీ ఎందుకు వెళ్లనున్నారు?

## ఇండోనేషియాలోనే అతిపెద్ద హిందూ ఆలయ సముదాయం ప్రంబనన్

9వ శతాబ్దంలో మతారం రాజవంశం ఆధ్వర్యంలో నిర్మాణం

యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడంగా గుర్తింపు

శివ, విష్ణు, బ్రహ్మ ఆలయాలు ప్రత్యేక ఆకర్షణ

గోడలపై రామాయణ శిల్పాలు

ఆలయ పునరుద్ధరణకు భారత్ సహకారం



ఇండోనేషియాలోని చారిత్రక ప్రంబనన్ ఆలయ సముదాయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ సందర్శించనున్నారు. ఆ దేశ అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోతో కలిసి ఈ పర్యటన చేపట్టనున్నారు. భారత్, ఇండోనేషియా మధ్య శతాబ్దాలుగా కొనసాగుతున్న సాంస్కృతిక బంధానికి ప్రతీకగా ఈ పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది. ఆలయ పునరుద్ధరణకు సహకరించే అంశంపై కూడా భారత్ తన ఆసక్తిని వెల్లడించే అవకాశం ఉంది.ప్రంబనన్ ఇండోనేషియాలోనే అతిపెద్ద హిందూ ఆలయ సముదాయంగా గుర్తింపు పొందింది. 9వ శతాబ్దంలో మతారం రాజవంశం కాలంలో దీన్ని నిర్మించారు. ఒకప్పుడు ఇక్కడ మొత్తం 240 ఆలయాలు ఉండేవి. ప్రస్తుతం మిగతా 2 లో

# ట్రంప్ జోక్యం బూడిదలో పోసిన పన్నీరు.. ఫిఫా వరల్డ్ కప్ నుంచి అమెరికా ఔట్!

ఫిఫా వరల్డ్ కప్ 2026లో ఆతిథ్య జట్లలో ఒకటైన అమెరికా ప్రస్థానం ముగిసింది. ఎన్నో అంచనాల మధ్య బరిలోకి దిగిన అమెరికా, రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌లో బెల్జియం చేతిలో 4-1 తేడాతో చిత్తుగా ఓడిపోయి టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది. ఈ మ్యాచ్‌కు ముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జోక్యం చేసుకోవడం, వివాదాస్పద స్ట్రైకర్ ఫోలరిన్ బలోగన్‌పై నిషేధాన్ని ఫిఫా ఎత్తివేయడం పెద్ద దుమారం రేపింది. అయితే, ట్రంప్ పలుకుబడి కూడా అమెరికాను ఓటమి నుంచి కాపాడలేకపోయింది.

ఏమిటీ బలోగన్ వివాదం?

అంతకుముందు జరిగిన మ్యాచ్‌లో రెడ్ కార్డ్ చూడటంతో అమెరికా స్టార్ స్ట్రైకర్ ఫోలరిన్ బలోగన్‌పై ఒక మ్యాచ్ నిషేధం పడింది. దీంతో అతను బెల్జియంతో కీలకమైన నాకౌట్ మ్యాచ్‌కు దూరం కావాల్సి వచ్చింది. అయితే, ఈ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేరుగా రంగంలోకి దిగారు. ఆయన ఫిఫా అధ్యక్షుడు గియాని ఇన్ఫాంటినోకు ఫోన్ చేసి, ఈ నిర్ణయాన్ని సమీక్షించాలని కోరారు. అనూహ్యంగా ట్రంప్ జోక్యం తర్వాత ఫిఫా తన నిర్ణయాన్ని మార్చుకుంది. బలోగన్‌పై ఉన్న నిషేధాన్ని ఒక సంవత్సరం పాటు సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించి, బెల్జియంతో మ్యాచ్ ఆడేందుకు అనుమతించింది. ఫిఫా తీసుకున్న ఈ నిర్ణయం ఫుట్‌బాల్ ప్రపంచంలో తీవ్ర విమర్శలకు దారితీసింది. ఒక దేశాధ్యక్షుడి ఒత్తిడికి ఫిఫా తలొగ్గిందని పలువురు మాజీ ఆటగాళ్లు, విశ్లేషకులు ఆరోపించారు.

మైదానంలో తేలిపోయిన అమెరికా

ఈ మ్యాచ్‌లో బలోగన్ ఆరంభం నుంచే మైదానంలో ఉన్నప్పటికీ, అతని ప్రభావం ఏమాత్రం కనిపించలేదు. మరోవైపు ఈ వివాదంతో మరింత కసిగా ఆడిన బెల్జియం ఆటగాళ్లు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు. అమెరికా డిఫెన్స్‌ను ఛేదిస్తూ గోల్స్ వర్షం కురిపించారు. మ్యాచ్ ఆసాంతం బెల్జియం పట్టు సాధించడంతో అమెరికా తేలిపోయింది. ఈ ఘన విజయం తర్వాత బెల్జియం స్ట్రైకర్ రొమేలు లుకాకు తనదైన శైలిలో డ్యాన్స్ చేస్తూ పరోక్షంగా ట్రంప్‌ను ఎగతాళి చేయడం విశేషం. ఈ ఘటన అమెరికా జట్టు గాయాలపై కారం చల్లినట్టయింది.వివాదమే మాలో కసి పెంచింది: బెల్జియం బలోగన్ వివాదమే తమలో కసి పెంచిందని మ్యాచ్ అనంతరం బెల్జియం మిడ్‌ఫీల్డర్ యూరి టైల్‌మాన్స్ చెప్పడం గమనార్హం. "నిజం చెప్పాలంటే, బలోగన్‌పై నిషేధం ఎత్తివేశారన్న వార్త వినగానే మేమంతా ఒక సమావేశం ఏర్పాటు చేసుకున్నాం. మాటలతో కాదు, మైదానంలోనే మన సత్తా చూపించాలని నిర్ణయించుకున్నాం. ఈ రోజు అదే చేశాం. జట్టు ప్రదర్శన పట్ల చాలా గర్వంగా ఉంది" అని తెలిపాడు. "మేం పట్టుదలతో ఆడాం. వారిపై ఒత్తిడి పెడితే తప్పులు చేస్తారని మాకు తెలుసు, అదే వ్యూహాన్ని అమలు చేశాం" అని టైల్‌మాన్స్ వివరించాడు.మొత్తానికి ట్రంప్ పలుకుబడితో బలోగన్‌ను ఆడించినా అమెరికాకు ప్రయోజనం లేకుండా పోయింది. వరల్డ్ కప్ నుంచి జట్టు నిష్క్రమించడంతో సోషల్ మీడియాలో ట్రంప్‌పై మీమ్స్ వెల్లువెత్తాయి. మైదానంలో ఆటతీరే అంతిమమని ఈ మ్యాచ్ నిరూపించింది.

## సింగరేణికి మరో 2 బొగ్గు బ్లాక్‌ల కేటాయింపు.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటన

ఈ నిర్ణయం సంస్థ భవిష్యత్తుకు పెద్ద ఊరటనిస్తుందని చెప్పారు.ఢిల్లీలో మంగళవారం మాట్లాడిన కిషన్ రెడ్డి సింగరేణికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందన్నారు. బొగ్గు ఉత్పత్తిని మరింత పెంచాల్సిన అవసరం ఉందని సూచించారు. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కేలా కేంద్రం చొరవ తీసుకుందని వెల్లడించారు. ఇతర రాష్ట్రాల్లో జరిగే బొగ్గు బ్లాకుల వేలంలోనూ సింగరేణి పాల్గొనేలా తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు.నైనీ కోల్ బ్లాక్‌లో మరో 35 ఏళ్లకు సరిపడా బొగ్గు నిల్వలు ఉన్నాయని కిషన్‌రెడ్డి చెప్పారు. దీని వల్ల సింగరేణికి సుమారు రూ.75 వేల కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. తెలంగాణలో లక్షలాది కుటుంబాల జీవనాధారం సింగరేణి అని పేర్కొన్నారు. తాడిచెర్ల-2 కోల్ బ్లాక్‌ను కూడా సింగరేణికే కేటాయించాలని కేంద్రం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. ఈ బ్లాక్‌తో సంస్థ కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయన్నారు. భవిష్యత్తులో ఉత్పత్తి పెరగడానికి ఇది దోహదపడుతుందని తెలిపారు.

## సీఎం పర్యటనలను మేము నియంత్రించాలా..?డీఎంకేపై సుప్రీం ఫైర్

ఈ నేపథ్యంలో తొక్కిసలాటలో మరణించిన వారి కుటుంబాలతో మాట్లాడకుండా.. బహిరంగ ప్రకటనలు చేయకుండా విజయ్‌ను నిరోధించాలని డీఎంకే విజ్ఞప్తి చేయడాన్ని తప్పుబట్టింది. సీఎం పర్యటనలను తాము నియంత్రించాలా..? అని జస్టిస్ కె.వి. విశ్వనాథన్, జస్టిస్ అలోక్‌లతో కూడిన ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశంలోని పౌరులందరికీ భావ ప్రకటనా స్వేచ్ఛ ఉంటుందని.. ఆ స్వేచ్ఛపై ఆంక్షలు విధించాలా..? అంటూ పిటిషనర్‌ను ప్రశ్నించింది.కరూర్ తొక్కిసలాట విషయంలో స్వయంగా సీబీఐ విచారణకు ఆదేశించిన తామే ఒక రాజకీయ ప్రత్యర్థి పిటిషన్‌ను ఎలా అంగీకరిస్తామని సుప్రీం కోర్టు (ాబజూతీవవవ జశీబతీ) పేర్కొంది. సర్వోన్నత న్యాయస్థానాన్ని రాజకీయ వేదికగా మార్చొద్దని హెచ్చరించింది. ఈ ఘటనలో విజయ్ కూడా నిందితుడే అని డీఎంకే తరఫు న్యాయవాది వాదించారు. కాగా ఘటనపై నమోదైన రెండు ఎఫ్ఐఆర్‌లలో విజయ్‌ని నిందితుడిగా పేర్కొనలేదని స్పష్టం చేస్తూ.. సుప్రీం కోర్టు పిటిషన్‌ను కొట్టేసింది.

అయోధ్య ఆలయంలో.. 39 రోజుల్లో 70 సార్లు చోరీ!

విజయ్ కరూర్ పర్యటన తమిళనాడు సీఎం విజయ్ జులై 10న కరూర్ పర్యటన (ఎఙయిఎ ఖుతీబతీ జఙంఝ)కు వెళ్లనున్నారు. మృతుల కుటుంబాలను కలిసి..వారికి కారుణ్య నియామకాలు, ఆర్థిక సహాయం అందించనున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన పర్యటనకు అనుమతి ఇవ్వొద్దని ప్రతిపక్ష డీఎంకే సుప్రీం కోర్టులో పిటిషన్ వేసింది.

# ట్రంప్‌పై ఇరాన్‌లో ఆగ్రహం

2020లో రివల్యూషనరీ గార్డ్ జనరల్ ఖాసెం సొలెమని అంత్యక్రియల ఊరేగింపులో దాదాపు 10 లక్షల మందికిపైగా పాల్గొనడం ఒక రికార్డు కాగా ఇప్పుడు అంతకంటే ఎక్కువమంది వస్తున్నట్లు కనిపిస్తోంది. ట్రంప్ దిష్టిబొమ్మను ప్రదర్శిస్తూ.. ఆయన్ని అంతం చేయాలంటూ అనేకమంది నినాద ఫలకాలు, బ్యానర్లు చేతపట్టి కదం తొక్కుతున్నారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహునూ చంపేయాలని మరికొందరు నినాదాలిస్తున్నారు.భారత్‌కు కృతజ్ఞతలు: భారత్ చూపిస్తున్న మిత్రభావం, సహానుభూతి, హృదయపూర్వక గౌరవాన్ని తాము ఎప్పటికీ మరువలేమని ఇరాన్ దౌత్య కార్యాలయం పేర్కొంది. ఖమేనీ అంత్యక్రియల్లో పాల్గొంటున్న భారతీయ సమాజానికి కృతజ్ఞతలు తెలిపింది. పరస్పర గౌరవాలను శక్తిమంతంగా చాటేలా ఈ చర్య ఉందని పేర్కొంది

# అదంతా ఫేక్.. ఆ ప్రకటన నేను చేయలేదు: సూర్యకుమార్

ఇంటర్నెట్ డెస్క్: మొన్నటివరకు భారత టీ20 జట్టుకు కెప్టెన్‌గా ఉన్న సూర్యకుమార్ యాదవ్‌ను టీమ్ నుంచి తప్పించడమే కాకుండా సారథ్య బాధ్యతలను శ్రేయస్ అయ్యర్‌కు అప్పగించిన విషయం తెలిసిందే. ఈ పరిణామాలపై సూర్యకుమార్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ టీమ్‌ఇండియా మేనేజ్‌మెంట్‌ను విమర్శించినట్లు ఒక ప్రకటన సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే దానితో ఎలాంటి సంబంధం లేదని యాదవ్ క్లారిటీ ఇచ్చాడు. అలాంటి దుష్ప్రచారాలను నమ్మొద్దని అభిమానులకు సూచించాడు. భారత జట్టు గొప్ప విజయాలు సాధించాలని.. టీమ్‌ఇండియాకు తన మద్దతు ఎప్పటికీ ఉంటుందని తెలిపాడు."జట్టు కూర్పు పట్ల చాలా సంతోషంగా ఉన్నా. టీమ్‌ఇండియాకు మంచి జరగాలని కోరుకుంటాను. కుర్రాళ్లు ఎంతో గొప్పగా రాణిస్తున్నారు. వారికి నా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది. ముఖ్యంగా వైభవ్ సూర్యవంశీ.. నీ ప్రయాణం ఇప్పుడే మొదలైంది. ప్రతి క్షణాన్నీ ఆస్వాదించు. దేశాన్ని గర్వపడేలా చేయాలి. సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న ఒక ప్రకటన నా దృష్టికి వచ్చింది. అదంతా ఫేక్. నకిలీ వార్తలను నాకు ఆపాదిస్తున్నారు. ఆ ప్రకటనను నేను చేయలేదు. అసత్య ప్రచారాలను నమ్మొద్దు. భారత క్రికెట్, సహచర ఆటగాళ్లకు నా మద్దతు ఎప్పుడూ ఉంటుంది" అని సూర్యకుమార్ ఇన్‌స్టా స్టోరీలో రాసుకొచ్చాడు.

## మహారాష్ట్రలో జలవిలయం 13 మంది మృతి.. పలు ప్రాంతాల్లో రెడ్ అలర్ట్

మహారాష్ట్ర: మహారాష్ట్రను భారీ వర్షాలు ముంచెత్తాయి. గడిచిన రెండు రోజులుగా కురుస్తున్న కుండపోత వానలు, బలమైన ఈదురుగాలుల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 13 మంది మరణించగా, మరో 10 మంది గాయపడ్డారు. వందకు పైగా ఇళ్లు దెబ్బతినడంతో వందలాది మంది నిరాశ్రయులయ్యారని రాష్ట్ర విపత్తు నిర్వహణ కేంద్రం (ఎస్ఈఓసీ) తెలిపింది. గడిచిన 48 గంటల్లో రాష్ట్రంలోని తీరప్రాంత, పశ్చిమ ప్రాంతాల్లో వర్షాల తీవ్రత అత్యధికంగా ఉంది. పర్యాటక ప్రాంతమైన లోనావాలాలో గత 48 గంటల్లో ఏకంగా 625 మిల్లీమీటర్ల (24.71 అంగుళాలు) రికార్డు స్థాయి వర్షపాతం నమోదైంది. రాయ్‌గఢ్‌లో 236 మి.మీ., థాణేలో 161 మి.మీ., రత్నగిరిలో 152 మి.మీ., ముంబైలో 100 నుంచి 161 మి.మీ. వరకు వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ వర్షాల ధాటికి రాష్ట్రంలోని జలాశయాలు వేగంగా నిండిపోతున్నాయి. అంబా, సావిత్రి, కుండలిక, పాతాళగంగ, ఉల్హాస్ సహా పలు నదులు ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. దీంతో బద్లాపూర్, మోహనే, జాంభూల్‌పాడ ప్రాంతాల్లో వరద హెచ్చరికలు జారీ చేశారు. వర్షాల కారణంగా పలుచోట్ల విషాద సంఘటనలు చోటుచేసుకున్నాయి. ముంబైలోని మాన్‌ఖుర్ద్ ప్రాంతంలో ఓ భవనం మురికివాడపై కూలిపోవడంతో ఆరుగురు మరణించగా, మరొకరు గాయపడ్డారు. చెట్టు కూలి ఒకరు, నీట మునిగి పాల్ఘర్, సింధుదుర్గ్‌లలో చెరొకరు ప్రాణాలు కోల్పోయారు. సతారాలో కొండచరియలు విరిగిపడటంతో ఒకరు మృతి చెందగా, నలుగురు గాయపడ్డారు. భారీ వర్షాల నేపథ్యంలో మాథెరాన్, లోనావాలా, ఖోపోలి వంటి హిల్ స్టేషన్లలో కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉండటంతో 'రెడ్ అలర్ట్' ప్రకటించారు. సహాయక చర్యల కోసం రెండు జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డీఆర్ఎఫ్) బృందాలను మోహరించారు. తలేగావ్-దాభాడే సమీపంలో వరద నీటిలో చిక్కుకున్న 25 మంది ప్రయాణికులతో ఉన్న బస్సును ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. రాయ్‌గఢ్ జిల్లాలో ఇంటి పైకప్పుపై చిక్కుకుపోయిన ఆరుగురు కుటుంబ సభ్యులను పడవల సాయంతో రక్షించారు. ముంబై-గోవా, ముంబై-పుణె ఎక్స్‌ప్రెస్‌వేలపై కొండచరియలు విరిగిపడటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మహారాష్ట్రలోని ఒక భాగం ఇలా జలవిలయంతో అల్లాడుతుండగా, మరోవైపు విదర్భ ప్రాంతం మాత్రం వర్షాల కోసం ఎదురుచూస్తోంది. వార్ధా, అకోలా, అమరావతి, యవత్‌మాల్, చంద్రపూర్ జిల్లాల్లో ఇప్పటివరకు వర్షాలు కురవకపోవడం గమనార్హం.

## తుని చిన్నారి జ్ఞానేశ్వరి మిస్సింగ్ కేసులో బిగ్ ట్విస్ట్..

కాకినాడ జిల్లా తునిలో తీవ్ర కలకలం రేపిన చిన్నారి జ్ఞానేశ్వరి అదృశ్యం కేసులో మరో కీలక మలుపు చోటుచేసుకుంది. చిన్నారి ఇంటి వద్ద అనుమానాస్పదంగా కనిపించిన కారే తనను ఢీకొట్టిందని చెప్పిన ఆమె బంధువు కోటేశ్వరరావు, కొన్ని గంటల్లోనే మాట మార్చారు. అది దాడి కాదని, కేవలం ప్రమాదం మాత్రమేనని స్పష్టం చేయడంతో ఈ కేసులో మిస్టరీ మరింత పెరిగింది.

### ఏం జరిగింది?

చిన్నారి జ్ఞానేశ్వరి అదృశ్యమై నెల రోజులు దాటిన సందర్భంగా, ఆమె బంధువులు చుట్టుపక్కల గ్రామాల్లో మిస్సింగ్ పోస్టర్లు అంటిస్తున్నారు. ఈ క్రమంలో నర్సీపట్నం సమీపంలో పోస్టర్లు అంటిస్తున్న పాప బంధువు కోటేశ్వరరావును ఆదివారం ఓ కారు ఢీకొట్టింది. ఈ ఘటనపై స్పందించిన ఆయన, చిన్నారి కనిపించకుండా పోయిన రోజు వారి ఇంటి వద్ద అనుమానాస్పదంగా తిరిగిన కారే తనను ఢీకొట్టిందని తొలుత ఆరోపించారు. ఈ ఘటనతో పాప అదృశ్యానికి, ఈ కారుకు సంబంధం ఉందనే అనుమానాలు బలపడ్డాయి. దీంతో పోలీసులు ఆ కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. అయితే, ఈ ఆరోపణలు చేసిన కొన్ని గంటలకే కోటేశ్వరరావు తన మాటను వెనక్కి తీసుకున్నారు. తాను కంగారు, కన్ఫ్యూజన్‌లో అలా చెప్పానని, తనను ఢీకొట్టిన కారు వేరని, పాప ఇంటి దగ్గర కనిపించిన కారు వేరని ఓ వీడియో ద్వారా వివరణ ఇచ్చారు. తనపై జరిగింది దాడి కాదని, కేవలం ఒక ప్రమాదం మాత్రమేనని ఆయన తేల్చిచెప్పారు. దీంతో, ఈ ఘటనపై దాడి కోణంలో దర్యాప్తు చేస్తున్న పోలీసులకు గందరగోళం ఏర్పడింది.

### నెల రోజులుగా వీడని మిస్టరీ

కాకినాడ జిల్లా తుని మండలం సీహెచ్ అగ్రహారంలో జూన్ 6వ తేదీన జ్ఞానేశ్వరి తన ఇంటి సమీపంలోని పామాయిల్ తోటలో ఆడుకుంటూ అదృశ్యమైంది. ఘటన జరిగి 32 రోజులు గడుస్తున్నా పాప ఆచూకీ ఇప్పటికీ లభించలేదు. పాపతో పాటు కనిపించకుండా పోయిన పెంపుడు కుక్క కొన్నాళ్ల తర్వాత తిరిగి వచ్చినప్పటికీ, అనారోగ్యంతో మృతి చెందింది. దాని ద్వారా ఆచూకీ కనిపెట్టాలన్న ప్రయత్నాలు విఫలమయ్యాయి. పోలీసులు పామాయిల్ తోటతో పాటు సమీప అటవీ ప్రాంతాన్ని క్షుణ్ణంగా జల్లెడపట్టారు. చిన్నారిని ఎవరైనా కిడ్నాప్ చేశారా అనే కోణంలోనూ విచారణ జరుపుతున్నారు. అయినా ఇప్పటివరకు ఎలాంటి కీలక ఆధారాలు లభించలేదు. పాప ఆచూకీ తెలిపిన వారికి రూ. లక్ష పారితోషికం ఇస్తామని పోలీసులు ప్రకటించారు. తాజాగా బంధువు కోటేశ్వరరావు మాట మార్చడంతో ఈ కేసులో అనుమానాలు మరింత పెరిగాయి. చిన్నారి ఆచూకీ కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.

## ఏపీ హస్తకళలను ప్రపంచ నలుమూలలకు తీసుకెళ్దాం: పవన్ కల్యాణ్

విజయవాడ: ఏపీ హస్తకళలను ప్రపంచ నలుమూలలకు తీసుకెళ్దామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. మార్కెటింగ్ ఇంకా పెంచగలిగితే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చన్నారు. విజయవాడ అంబేడ్కర్ కళా వేదికలో నిర్వహించిన ఏపీ హస్తకళా మహోత్సవానికి పవన్ కల్యాణ్ హాజరయ్యారు. హస్తకళాకారులను అనారోగ్య సమస్యల నుంచి కాపాడాలన్నారు. తొలుత అందరికీ ఆరోగ్య పరీక్షలు చేయించాలని, హస్తకళాకారుల పిల్లలు చదువుకునేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు."వంశపారపర్యంగా వచ్చిన కళను ముందుకు తీసుకెళ్లడం కూడా ముఖ్యమే. హస్తకళా రంగాలు భారతదేశ మూలాలు. దేశ సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగాలంటే హస్తకళను, చేనేతను కాపాడుకోవాలి. ఒక జాతి గొప్పతనం.. నిర్మించిన భవనాల్లో కాదు.. కళాకారుల్లో కనిపిస్తుంది. కళాకారుల ప్రతిభ.. వారి కష్టాన్ని గుర్తించడానికే ఇక్కడికి వచ్చాను. సంప్రదాయ హస్తకళా వారసత్వానికి ఆంధ్రప్రదేశ్ పుట్టినిల్లు. అద్భుత కళల వెనుక లక్షల మంది కళాకారుల కృషి ఉంది. వస్తువుల తయారీ మాత్రమే కాదు.. వారసత్వాన్నీ సజీవంగా ఉంచుతున్నారు. తరతరాల సంప్రదాయాన్ని కళాకారులు కాపాడుతున్నారు. రాష్ట్రంలో 2 లక్షల మందికిపైగా కళాకారులున్నారు. గ్లోబల్ మార్కెట్‌కు అనుసంధానం చేస్తూ హస్తకళా రంగానికి కొత్త దశను తీసుకొస్తాం. వదిలేసిన వస్త్రాలు కూడా వ్యర్థం కాకుండా వస్తువుల తయారీ చూస్తున్నాం. డబ్బు సంపాదనే కాదు.. పర్యావరణ పరిరక్షణ కూడా ప్రాముఖ్యంగా తీసుకుంటున్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా హస్తకళా రంగం కూడా అభివృద్ధి చెందాలి. మారుమూల గ్రామంలోని కళాకారుడి కృషి.. ప్రపంచానికి చేరాలనేదే ప్రభుత్వ లక్ష్యం. వోకల్ ఫర్ లోకల్ మాత్రమే కాదు.. లోకల్ టు గ్లోబల్ లక్ష్యంగా పని చేద్దాం" అని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

## వయనాడ్‌లో సొరంగం నిర్మాణ ప్రాంతంలో ప్రమాదం.. కొండచరియలు విరిగిపడి ఇద్దరు మృతి

కేరళలోని వయనాడ్ జిల్లాలో భారీ వర్షాల ధాటికి ఘోర ప్రమాదం సంభవించింది. కల్లాడిలోని మీనాక్షి వంతెన సమీపంలో సొరంగం నిర్మాణ పనులు జరుగుతున్న ప్రదేశంలో మంగళవారం కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ దుర్ఘటనలో ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో పది మంది వరకు మట్టిపెళ్లల కింద చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు.మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అనక్కంపొయిల్-కల్లాడి-మెప్పాడి జంట సొరంగం రహదారి పనులు సాగుతున్న క్రమంలో, ఒక్కసారిగా కొండ పైనుంచి భారీగా మట్టి, రాళ్లు విరిగిపడ్డాయి. సమాచారం అందిన వెంటనే జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్), అగ్నిమాపక మరియు పోలీసు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో గాయపడిన సుమారు ఎనిమిది మందిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేరళ మంత్రి టి. సిద్దిఖీ స్పందిస్తూ, ఇది ముమ్మాటికి మానవ తప్పిదమేనని విమర్శించారు. వదులుగా ఉన్న మట్టిని తొలగించాలని జూన్ 20వ తేదీనే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వి.డి. సతీశన్ ఈ ఘటనపై అత్యవసర సమావేశం నిర్వహించి, సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు మంత్రులను ఘటనా స్థలానికి పంపారు. గత 24 గంటల్లో వయనాడ్ జిల్లాలో 265 మిల్లీమీటర్ల భారీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ జిల్లాకు 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. పర్యావరణపరంగా అత్యంత సున్నితమైన ఈ ప్రాంతంలో 2024లో సంభవించిన పెను విపత్తులో సుమారు 300 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కురుస్తున్న వర్షం సహాయక చర్యలకు ఆటంకం కలిగిస్తున్నప్పటికీ, శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.c

## ఇండోనేషియాలోని ఈ హిందూ ఆలయానికి మోదీ ఎందుకు వెళ్లనున్నారు?

వాటిలో చాలావరకు శిథిలావస్థలో ఉన్నాయి. అయినప్పటికీ ఈ ఆలయ సముదాయం ఇప్పటికీ ఇండోనేషియా చారిత్రక సంపదలో కీలక స్థానాన్ని దక్కించుకుంది.ఈ ఆలయ సముదాయంలో ప్రధాన ఆకర్షణ 47 మీటర్ల ఎత్తైన శివ మహాదేవాలయం. ప్రంబనన్‌లో ఇదే అత్యంత ఎత్తైన నిర్మాణం. దీనితో పాటు విష్ణుమూర్తి, బ్రహ్మదేవుడికి చెందిన మరో రెండు ప్రధాన ఆలయాలు ఉన్నాయి. హిందూ ఆలయ నిర్మాణ కళకు ఇది అత్యుత్తమ ఉదాహరణగా గుర్తింపు పొందింది. 1991లో యునెస్కో ప్రంబనన్‌ను ప్రపంచ వారసత్వ కట్టడాల జాబితాలో చేర్చింది. గతంలో భూకంపాల కారణంగా ఆలయం దెబ్బతిన్నా తర్వాత పునరుద్ధరణ పనులు చేపట్టారు. ఆలయ గోడలపై భారత ఇతిహాసం రామాయణంలోని ఘట్టాలను అద్భుతంగా చెక్కారు. ఆలయం చుట్టూ సవ్యదిశలో ప్రదక్షిణ చేస్తూ వెళితే రామాయణ కథ మొత్తం కనిపించేలా శిల్పాలు రూపొందించారు. పర్యాటక కేంద్రంగా మాత్రమే కాకుండా ప్రంబనన్ ఇప్పటికీ హిందువులకు ప్రముఖ ఆరాధనా కేంద్రంగానూ కొనసాగుతోంది. మహాశివరాత్రి వంటి పండుగల సందర్భంగా వేలాది మంది భక్తులు ఇక్కడికి చేరుకుంటారు. ఈ పర్యటనతో భారత్, ఇండోనేషియా మధ్య సాంస్కృతిక, వ్యూహాత్మక, ఆర్థిక సంబంధాలు మరింత బలపడే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఆలయ పునరుద్ధరణలో భారత్ భాగస్వామ్యం రెండు దేశాల మధ్య నాగరికతల అనుబంధాన్ని మరింత బలోపేతం చేసే అవకాశముంది.

## ఇది చూసి నేను షాకయ్యా.. ఇది ప్రజల భద్రతకు, ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం: మంత్రి లోకేశ్

సోషల్ మీడియాలో వచ్చిన ఒక ఫిర్యాదుపై రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ తక్షణమే స్పందించారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం పరిధిలో ఇసుక లారీల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న రోడ్డు సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. టీడీపీ మహిళా కార్యకర్త జాహ్నవి చేసిన ట్వీట్‌కు స్పందించిన ఆయన, ప్రజల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. వివరాల్లోకి వెళితే.. రాజమహేంద్రవరం సమీపంలోని కాతేరు, మల్లయ్యపేట ప్రాంతాల్లోని రోడ్లు ఇసుక లారీల నిరంతర రాకపోకలతో పూర్తిగా ధ్వంసమయ్యాయి. రోడ్లన్నీ గుంతలమయంగా మారి, వాహనాల రాకపోకలతో పెద్ద ఎత్తున దుమ్ము లేస్తోంది. ఈ దుమ్ము స్థానికుల కళ్లలోకి, ముక్కుల్లోకి చేరి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు కారణమవుతోంది. ఈ సమస్యపై టీడీపీ కార్యకర్త జాహ్నవి గత నెలలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌లను ట్యాగ్ చేస్తూ ఎక్స్ లో ఫిర్యాదు చేశారు. గత రెండేళ్లుగా ఈ సమస్య గురించి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం లభించలేదని జాహ్నవి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పెద్దలు ఎవరైనా ఆ మార్గంలో పర్యటిస్తే మాత్రమే తాత్కాలిక మరమ్మతులు చేస్తున్నారని, ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన సందర్భంగా కూడా అలాగే చేశారని ఆమె పేర్కొన్నారు. సమస్య తీవ్రతరం కావడంతో జాహ్నవి తాజాగా మరోసారి ట్వీట్ చేశారు. తాను మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తే, అది గనుల శాఖ పరిధిలోకి వస్తుందని ఆయన చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. దుమ్ము, ధూళి, ప్రమాదాలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరిస్తూ శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఈ ట్వీట్‌పై మంత్రి నారా లోకేశ్ వెంటనే స్పందించారు. "ఇది చూసి షాకయ్యాను. ఇది ప్రజల భద్రతకు, ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం" అని పేర్కొన్నారు. తక్షణమే రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్‌తో పాటు గనుల శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని, దెబ్బతిన్న రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆయన ఆదేశించారు. కేవలం తాత్కాలికంగా కాకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. తమ సమస్యపై మంత్రి లోకేశ్ వేగంగా స్పందించి ఆదేశాలు జారీ చేయడంతో జాహ్నవి ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి జోక్యంతో తమ దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఏపీకి పెట్టుబడుల వేట.. కొరియాలో లోకేశ్ వరుస సమావేశాలు

అమరావతి: రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ దక్షిణ కొరియాలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో వరుస సమావేశాలు నిర్వహిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని కోరుతున్నారు. సియోల్‌లో ఎల్జీ కెమ్ గ్లోబల్ స్ట్రాటజీ సెంటర్ ప్రెసిడెంట్ యున్-జు కోహ్?తో లోకేశ్ భేటీ అయ్యారు. కాకినాడ పోర్టు సమీపంలో పాలీస్టైరిన్ తయారీ కేంద్రాన్ని, మూలపేటలో ప్రపంచస్థాయి నాఫ్తా క్రాకర్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని కోరారు. అలాగే, ఎల్జీ ఎలక్ట్రానిక్స్ గ్లోబల్ సీఈవో ల్యూ జె చెయోల్‌తో సమావేశమై... విశాఖపట్నంలో ఒక ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం హ్యుందాయ్ మోబిస్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ యంగ్ బిన్ కిమ్‌తో సమావేశమైన లోకేశ్, ఏపీలో ఈవీ సెమీకండక్టర్స్ హబ్ ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా, శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ ప్రతినిధులతో భేటీ సందర్భంగా... ఏపీని డేటా సెంటర్లు, సర్వర్ తయారీకి భారతదేశపు స్థావరంగా మార్చాలని ప్రతిపాదించారు. ఈ సందర్భంగా క్వాంటమ్ టెక్నాలజీ రంగంలో ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టడమే తమ లక్ష్యమని లోకేశ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో 150 క్యూబిట్‌ల క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటు నుంచి, దాని తయారీ వరకు సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని వివరించారు. ఈ బిజీ షెడ్యూల్ మధ్య ఆయన ఎల్జీ సైన్స్ పార్క్ లో రోబోతో ఫొటో దిగారు.

## ఏపీకి పెట్టుబడుల వెల్లువ.. ఎస్ఐపీబీ ఆమోదం తెలిపిన 11 ప్రాజెక్టులు ఇవే!

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతికి ఊతమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం సచివాలయంలో జరిగిన 19వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో రూ.9,076.11 కోట్ల విలువైన 11 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో సుమారు 10,531 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు కలగనున్నాయి. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, రైతు కుటుంబాలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా పారిశ్రామికీకరణ జరగాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. భవిష్యత్తులో ఇథనాల్‌కు డిమాండ్ పెరగనున్న నేపథ్యంలో, ఆ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించాలన్నారు. దీనివల్ల మొక్కజొన్న రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. ఇథనాల్, మీథేన్, ఏవియేషన్ ఫ్యూయల్‌కు సంబంధించి ఒక ప్రత్యేక పాలసీని రూపొందించాలని ఆదేశించారు. పర్యాటక రంగంలో ఉన్న అపార అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 100 పర్యాటక ప్రాంతాల్లో 'ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు' ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. పోలవరం, గండికోట, లంబసింగి వంటి ప్రాంతాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు. పునరుత్పాదక ఇంధన రంగంలో సోలార్ సెల్స్ తయారీలో ఏపీని అగ్రగామిగా నిలపాలని, పెండింగ్‌లో ఉన్న 38 ఎంఎస్ఎంఈ పార్కులను త్వరితగతిన ప్రారంభించాలని సూచించారు. ఈ సమావేశంలో మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, పి.నారాయణ, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ాఞాదీ ఆమోదం తెలిపిన 11 ప్రాజెక్టుల వివరాలు:

1. డీఎస్ఆర్ హాస్పిటాలిటీ: నెల్లూరులో రూ.139.92 కోట్లతో 4-స్టార్ హోటల్ (180 మందికి ఉపాధి). 2. మాధవి లీజర్ అండ్ స్టేస్: కడపలో రూ.52.10 కోట్లతో 3-స్టార్ హోటల్ (400 మందికి ఉపాధి). 3. శ్రీనివాసం అమ్యూజ్‌మెంట్: కడపలో రూ.68.69 కోట్లతో ఇంటిగ్రేటెడ్ అమ్యూజ్‌మెంట్ పార్క్ (690 మందికి ఉపాధి). 4. వజ్ర హాస్పిటాలిటీ: విజయవాడలో రూ.62.40 కోట్లతో హోటల్, బ్యాంక్వెట్ సెంటర్ (450 మందికి ఉపాధి). 5. నెక్సస్ ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ పార్క్: తిరుపతి జిల్లాలో రూ.255 కోట్లతో లాజిస్టిక్స్ పార్క్ (400 మందికి ఉపాధి). 6. అక్షత్ గ్రీన్‌టెక్: అనకాపల్లి జిల్లాలో రూ.1,600 కోట్లతో సోలార్ సెల్, మాడ్యూల్ యూనిట్ (750 మందికి ఉపాధి). 7. బెర్రీ అలాయ్స్: బొబ్బిలిలో రూ.1,200 కోట్లతో మాంగనీస్ సిన్టర్ ప్లాంట్ (831 మందికి ఉపాధి). 8. జియో మైసూర్ ఇండియా: కర్నూలు జిల్లా తుగ్గలిలో రూ.689 కోట్లతో స్వర్ణగిరి గోల్డ్ మైనింగ్ ప్రాజెక్ట్ (1,750 మందికి ఉపాధి). 9. ఈకో బాక్స్ ఇండస్ట్రియల్స్ (గూగుల్ వేర్‌హౌస్ పార్ట్‌నర్స్): విశాఖలో రూ.1,008 కోట్లతో లాజిస్టిక్స్ పార్క్ (5,000 మందికి ఉపాధి). 10. అదానీ ఫౌండేషన్: విశాఖ జిల్లా కపులుప్పాడలో రూ.2,200 కోట్ల ప్రాజెక్టు. 11. మోండెలీజ్ ఇండియా ఫుడ్స్: శ్రీ సిటీలో రూ.1,801 కోట్లతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ (80 మందికి ఉపాధి). గత రెండేళ్లలో ఇప్పటివరకు 19 ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహించగా, మొత్తం 339 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. వీటి ద్వారా రాష్ట్రానికి రూ.11.86 లక్షల కోట్ల పెట్టుబడులు, 10.41 లక్షల ఉద్యోగాలు రానున్నాయని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. తాజా నిర్ణయాలతో పారిశ్రామికంగా రాష్ట్రం మరింత బలోపేతం కానుంది.

## పార్టీ పేరు వివాదం.. ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన కవిత

హైదరాబాద్: కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ పార్టీ పేరు నమోదుకు సంబంధించి నెలకొన్న వివాదంపై ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తాను ప్రతిపాదించిన 'తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్) పేరుకు అనుమతినిచ్చేలా కేంద్ర ఎన్నికల సంఘాన్ని (ఈసీ) ఆదేశించాలని కోరుతూ ఆమె పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం, ముందుగా ఎన్నికల సంఘం లేవనెత్తిన అభ్యంతరాలకు సమాధానం ఇవ్వాలని కవితకు సూచించింది. ప్రస్తుత దశలో తాము జోక్యం చేసుకోవడం ఎన్నికల సంఘం విధుల్లో తలదూర్చడమే అవుతుందని కోర్టు స్పష్టం చేసింది. బీఆర్ఎస్ పార్టీ పాత పేరు 'తెలంగాణ రాష్ట్ర సమితి'ని పోలి 'టీఆర్ఎస్' అనే సంక్షిప్త నామం వస్తుండటంతో, దీనిపై జూన్ 23న కేంద్ర ఎన్నికల సంఘం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ పేరు ప్రజల్లో గందరగోళానికి దారితీస్తుందని పేర్కొన్న ఈసీ, 15 రోజుల్లోగా మూడు ప్రత్యామ్నాయ పేర్లను సూచించాలని కవితను ఆదేశించింది. ఎన్నికల సంఘం జారీ చేసిన ఈ ఆదేశాలనే కవిత కోర్టులో సవాలు చేశారు. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన కవిత, ఈ ఏడాది ఆరంభంలో సొంతంగా రాజకీయ పార్టీని ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఆమె ప్రతిపాదించిన 'తెలంగాణ రక్షణ సేన' పేరుకు ఏప్రిల్‌లో ఈసీ ప్రాథమిక ఆమోదం తెలిపింది. అయితే, ఈ పేరులోని 'టీఆర్ఎస్' అనే సంక్షిప్త రూపం పాత పార్టీని గుర్తుచేస్తోందంటూ 1,100కు పైగా అభ్యంతరాలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకున్న ఎన్నికల సంఘం కవితకు నోటీసులు జారీ చేసింది.

## మోదీ నాయకత్వానికి గుర్తింపు.. ప్రధానికి ఇండోనేసియా అత్యున్నత పౌర పురస్కారం



ఢిల్లీ: భారత్, ఇండోనేషియా తమ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సరికొత్త శిఖరాలకు చేర్చాయి. రక్షణ, వాణిజ్యం, సాంకేతికత, ఆరోగ్యం, సాంస్కృతిక రంగాల్లో సహకారాన్ని విస్తృతం చేసే లక్ష్యంతో ఇరు దేశాలు పలు కీలక ఒప్పందాలపై సంతకాలు చేశాయి. ఈ చారిత్రక పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీకి ఇండోనేషియా తమ దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'బింటాంగ్ ఆదిపుర్ణ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ఇండోనేషియా'ను ప్రదానం చేసి అరుదైన గౌరవాన్ని అందించింది. జకార్తా పర్యటనలో భాగంగా ఇరు దేశాల మధ్య జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ ఒప్పందాలు కుదిరాయి. రక్షణ రంగంలో సహకారం ఈ ఒప్పందాల్లో ప్రధానంగా నిలిచింది. సముద్ర భద్రత, భద్రతా సహకారంపై ఉన్న అవగాహన ఒప్పందాన్ని ఇరు దేశాలు పొడిగించాయి. దీనికితోడు, ఇండోనేషియాకు బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థను అందించేందుకు ఒక రక్షణ కాంట్రాక్టుపై సంతకాలు జరిగాయి. అదేవిధంగా, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్), ఇండోనేషియాకు చెందిన రిపబ్లికోర్ప్ మధ్య గగనతలం నుంచి గగనతలంలోకి ప్రయోగించే క్షిపణుల సహకారంపైనా ఒక ఒప్పందం కుదిరింది. వాణిజ్య, ఆర్థిక రంగాల్లోనూ వ్యూహాత్మక భాగస్వామ్యానికి బలమైన పునాది పడింది. ఖనిజాలు, ఉక్కు సరఫరా వ్యవస్థలలో సహకారాన్ని మరింతగా పెంచుకోవాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. ఇందులో భాగంగా స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, ఇండోనేషియాకు చెందిన పీటీ క్రాకటౌ స్టీల్ మధ్య ఒక వ్యూహాత్మక జాయింట్ వెంచర్ ఏర్పాటు కానుంది. వీటితో పాటు విపత్తు నిర్వహణ, వ్యవసాయం, టెలికమ్యూనికేషన్స్, వైద్య ఉత్పత్తుల నియంత్రణ, ఎన్నికల నిర్వహణ వంటి అంశాలపై కూడా పలు అవగాహన ఒప్పందాలు జరిగాయి.

మోదీకి అరుదైన గౌరవం

జకార్తాలోని అధ్యక్ష భవనంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో.. ప్రధాని మోదీకి 'బింటాంగ్ ఆదిపుర్ణ' పురస్కారాన్ని స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రబోవో మాట్లాడుతూ.. "ఇండో-పసిఫిక్ ప్రాంతంలో స్థిరత్వాన్ని నెలకొల్పే శక్తిగా భారత్ పోషిస్తున్న కీలక పాత్రకు, ద్వైపాక్షిక సంబంధాలను మార్చడంలో ప్రధాని మోదీ వ్యక్తిగత నాయకత్వానికి ఈ పురస్కారం ఒక గుర్తింపు. మా గణతంత్రం అందించే అత్యున్నత పురస్కారం ఇది. ఇండోనేషియా, భారత్ మధ్య ఉన్న చారిత్రక నాగరికతా బంధాలు, విడదీయరాని వ్యూహాత్మక విశ్వాసానికి ఇది నిదర్శనం" అని ప్రకటించారు. విద్యా, సాంస్కృతిక సంబంధాలను పెంపొందించే దిశగా ఐఐఎం బెంగుళూరు, పీటీ ఇంటెలిజెన్షియా గ్రహతామా మధ్య ఒక ఎంఓయూ కుదిరింది. అలాగే, ఇండోనేషియాలోని చారిత్రక ప్రంబనన్ ఆలయ సముదాయ పరిరక్షణ, పునరుద్ధరణ కోసం ఒక లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను కూడా మార్చుకున్నారు. ఈ పరిణామాలు ఇరు దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేశాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ప్రెస్ మీడియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ మొదటి సమావేశం



జులై 7 విజయవాడ నేటి శుభోదయ. ప్రెస్ మీడియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ( ప్రింట్ రిపోర్టర్స్ ఎలక్ట్రానిక్ స్టూడియో సోషల్ మీడియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ )మొదటి సమావేశం విజయవాడ సీతా రామపురం లో రెడ్ బ్రిక్స్ లో జరిగింది ఈ సమావేశంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు కొన్ని తీర్మానాలు చేశారు. ప్రెస్ మీడియా ప్రెసిడెంట్ బండారు వెంకటరమణ మాట్లాడుతూ జర్నలిజం అనేది ఒకప్పుడు కేవలం ప్రింట్ మీడియా అంటే న్యూస్ పేపర్ రూపంలోనే ఉండేదని తర్వాత కాలంలో టీవీలు వచ్చిన తర్వాత ఎలక్ట్రానిక్ మీడియా కూడా ఏర్పడిందని ఇప్పుడు ప్రతి ఒక్కరి చేతిలో సెల్ ఫోన్ ఉండటం వలన సోషల్ మీడియా కూడా బాగా సమాజాన్ని ప్రభావితం చేస్తుందని పేర్కొన్నారు. మరియు జర్నలిజం స్కూలు ఏర్పాటు చేసి మూడు నెలల సర్టిఫికెట్ కోర్స్ ని అందుబాటులో తీసుకొస్తున్నామని దీనిని జర్నలిస్టులు అందరూ మరియు జర్నలిస్టులు అవ్వాలనుకునే వాళ్ళు అందరూ ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశానికి వైస్ ప్రెసిడెంట్ పెనుమల గోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రెస్ మీడియా అసోసియేషన్ ముందుకు తీసుకెళ్లడానికి తన వంతు కర్తవ్యం గా పని చేస్తానని పేర్కొన్నారు ఇంకొక వైస్ ప్రెసిడెంట్ గోంగూర శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రెస్ మీట్ అసోసియేషన్ రెండు తెలుగు రాష్ట్రాల్లో బలోపేతం అవ్వాల్సిన అవసరం ఎంత ఉందని మరియు కర్ణాటక తమిళనాడులో కూడా దీన్ని ముందుకు తీసుకెళ్లాలని సౌత్ ఇండియాలో బలోపేతం చేయాలి అని ఆయన పేర్కొన్నారు సెక్రటరీ వెంకటరమణ సరగడ మాట్లాడుతూ తన విధుల్ని సక్రమంగా నిర్వర్తిస్తానని పేర్కొన్నారు జాయింట్ సెక్రెటరీ సంకు తిరుమల్ నాయుడు మాట్లాడుతూ కర్ణాటక తమిళనాడులో ప్రెస్ మీడియా బలోపేతానికి కనువంతు కృషి చేస్తానని పేర్కొన్నారు ట్రెజరర్ దాసు భాను సత్యనారాయణ మాట్లాడుతూ తన వంతు సహాయం గా ఈ సంస్థని నిలబెట్టడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా ఉన్న చింతా నాగ పవన్ కుమార్ మాట్లాడుతూ మీడియాకు ఉన్నటువంటి పవర్ దేనికి లేదని దాని ద్వారా ఎన్నో మంచి కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు చేయవచ్చు అని పేర్కొన్నారు ఈ సందర్భంగా సభ్యులు తీర్మానం చేశారు జర్నలిజం స్కూల్ ని ఏర్పాటు చేయాలని మరియు ప్రెస్ మీడియాకి శాశ్వత భవనాన్ని ఏర్పాటు చేసుకోవాలని తీర్మానం చేసి సంతకాలు చేశారు ఈ కార్యక్రమానికి అతిథిగా పఠాన్ బాజీ ఖాన్ విచ్చేశారు.

# ఎస్ ఐ ఆర్ గడువును మరో నెలపాటు పెంచాలి

**పౌరుడికి తన ఓటు హక్కును నిరూపించుకోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడింది - ఓట్లను తొలగించేందుకు కుట్ర చేస్తున్నారు. ఓటరు నమోదుకు 2002 ప్రామాణికంగా తీసుకోవడాన్ని ఉపసంహరించాలి. 100% ఎన్యూమరేషన్ ఫామ్ అందించామని అబద్ధాలు చెబుతున్నారు "యునైటెడ్ జేఏసీ కన్వీనర్ జాఫర్" మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్"**



అనంత పురం బ్యూరో జులై 07 నేటి శుభోదయ:కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ దేశ పౌరుడు తన ఓటు హక్కును నిరూపించుకోవాల్సిన దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొని ఉందని యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ జాఫర్, జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్ లు ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం నగరంలోని యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో ఎన్నికల కమిషన్ 16 రాష్ట్రాలు మూడు కేంద్రపాలిత ప్రాంతాలలో మూడవ విడత నోటిఫికేషన్ ద్వారా విడుదల చేయడం జరిగిందని తెలిపారు. గతంలో ప్రకటించిన రెండు నోటిఫికేషన్ల ద్వారా ఆరు రాష్ట్రాలలో జరిగిన ఈ ప్రక్రియ తో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఆరు రాష్ట్రాలలో ఆరు కోట్ల 50 లక్షల ఓటర్లను పూర్తిగా తొలగించారని తెలిపారు. ఓటర్ల సవరణ కార్యక్రమం 1951 నుంచి ప్రతి 20 సంవత్సరాలకి ఒకసారి జరుగుతోందన్నారు. కానీ స్వయం ప్రతిపత్తిగా వ్యవహరించాల్సిన ఎన్నికల కమిషన్ కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో ప్రభుత్వ పెద్దల నిర్ణయాలతో తన వ్యవహార శైలిని నడుపుతోందని తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దీనివల్ల దేశ పౌరులు తమ స్వతంత్ర ప్రతిపత్తి అయిన ఓటు హక్కును కూడా వినియోగించుకోలేని పరిస్థితికి తీసుకువచ్చారన్నారు. ఇటీవల ప్రకటించిన మూడవ విడత ఎస్ ఐ ఆర్ ప్రక్రియకు సంబంధించి ఓటర్లలో అదేవిధంగా దేశ పౌరులలో అనేక సందిగ్ధం నెలకొని ఉందని దానిని నివృత్తి చేసే కనీస వ్యవహారాన్ని కూడా నడిపించకుండా కేవలం ప్రజలను ఓటర్లను మభ్యపెట్టేందుకు ఈ వ్యవహారాన్ని నడుపుతున్నారని తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రధానంగా ఇటీవల జరిగిన ఎన్నికల ప్రక్రియలో భాగంగా కోట్ల ఓటర్లను తొలగించారని వార్తలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. అదేవిధంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి సంబంధించి 100% తాము ఎన్యూమరేషన్ ఫారాలను ప్రతి ఓటరుకు అందజేశామని చెబుతున్నారు. ఇది పూర్తిగా అవాస్తవమని తాము విచారించిన ప్రతి చోట కూడా తమకు ఎన్యూమరేషన్ ఫారాలు అందలేదనే సమాధానం లభిస్తోందని తెలిపారు. కనీసం దీనిపై సమగ్ర విచారణ చేసి పరిశీలించాల్సిన ఉన్నతాధికారులు కేవలం సాయంత్రం సమయంలో నివేదికలను అందిస్తున్నారే తప్ప క్షేత్రస్థాయిలో వాటి వివరాలు నమోదు పూర్తిగా వెనుకబాటుకు గురవుతోందని తెలియజేశారు. ఎన్యూమరేషన్ ఫారాలను సంబంధిత పార్టీలకు సంబంధించిన వారి వద్దనే ఉంచుకొని 100% అందించారని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయని అన్నారు. ఇలాంటి అనేక ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో యునైటెడ్ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆనంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి లోటుపాట్లను సరిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణను ఏర్పాటు చేయాలని కోరామన్నారు. ప్రస్తుతం అనుసరిస్తున్న వ్యవహారంలో 2002 ఓటరు జాబితాను ఏ విధంగా ప్రామాణికంగా చేసుకున్నారని ప్రశ్నించారు. 2002 ప్రామాణికంగా అయితే 20 సంవత్సరాలకు ఒకసారి జరగాల్సిన కార్యక్రమాన్ని 2026 ఎందుకు పెంచారని ప్రశ్నించారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియకు సంబంధించి మరో వారం రోజులలో దరఖాస్తులను పూర్తిస్థాయిలో పూర్తిచేసి అందించాలని నిబంధనలను పెట్టారు. ప్రస్తుతం ఓటర్లలో అనేకమైన అనుమానాలు సందిగ్ధం నెలకొని ఉన్న నేపథ్యంలో వాటిని ఎలా పూర్తి చేయాలని కనీస సామర్థ్యం కూడా లేని విధంగా ప్రస్తుతం పరిస్థితి కొనసాగుతోందని దీనిని ఆధారంగా చేసుకుని ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి మరో నెల పాటు గడువును పెంచాలని యునైటెడ్ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారు బాషా (టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ ), బాబాషా , అల్లీపీరా , జాకీర్ , చాంద్ బాషా , షఫీ , మహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా..

**32వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు**



కారంపూడి, జూలై 7: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకుని, ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పల్నాడు జిల్లా కారంపూడి మండల కేంద్రంలోని ఆంధ్ర ఇవాంజెలికల్ లూథరన్ చర్చి సమీపంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం మూడు దశాబ్దాలకు పైగా నిరంతర పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేస్తున్న కృషి ఆదర్శప్రాయమని పేర్కొంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కారంపూడి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాలిపోగు ముత్తయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి అల్లి కరుణాకర్ రావు, మండల ఉపాధ్యక్షుడు కోట దాసు, జనసేన నాయకుడు బాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పాల్గొని మందకృష్ణ మాదిగకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# సంక్షోభంలో వ్యవసాయం ఉచిత పంటల బీమాకు మంగళం పాడిన చంద్రబాబు

**రైతులు ప్రీమియం కట్టినా పరిహారం ఏదీ చంద్రబాబు సీఎం అయ్యాక జిల్లాలో 75 మంది రైతుల ఆత్మహత్యలు. ఒక్క రైతు కుటుంబానికీ దక్కని ఆర్థిక సాయం. ఖరీఫ్ ప్రారంభమై నెలదాటినా ఇంకా బీడుగా 7.10 లక్షల ఎకరాలు. ప్రభుత్వమే రైతుల తరఫున బీమా ప్రీమియం కట్టి మానసిక ధైర్యమివ్వండి.హంద్రీనీవా నుంచి 52 టీఎంసీలు వస్తే ఒక్క ఎకరాకైనా నీళ్లిచ్చారా.రైతాంగ సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు.వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి**



అనంతపురం బ్యూరో జూలై 07 నేటి శుభోదయ:రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయిందని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. ఆదుకునేవారు లేక రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయానికి పెద్ద పీట వేస్తాం.. రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటాం..విత్తనాలు, ఎరువులు అందిస్తాం అని ప్రభుత్వం గొప్పలు చెబుతున్నా క్షేత్రస్థాయిలో అలాంటి పరిస్థితి లేదన్నారు. ఇంకా అనంత వెంకటరామిరెడ్డి ఏమన్నారంటే.."రెండేళ్లుగా అతివృష్టి, అనావృష్టి వల్ల పంటలు దెబ్బతిన్నాయి. వైఎస్ జగన్ హయాంలో ఎప్పటికప్పుడు ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ అందేది. కానీ రెండేళ్లుగా ఈ ప్రభుత్వం ఇవ్వలేదు. కరువు మండలాలుగా ప్రకటించినా, పంటలు దెబ్బతిన్నా బీమా రూపంలో ఆర్థికసాయం ఇవ్వలేదు. వైఎస్ జగన్ హయాంలో ఉచిత పంటల బీమా అమలు చేస్తే ఈ ప్రభుత్వం మంగళం పాడింది. కూటమి అధికారంలోకి వచ్చాక రైతులతో ప్రీమియం కట్టించుకున్నా ఇన్సూరెన్స్ ఇవ్వలేదు. అనంతపురం జిల్లాలో రెండేళ్లలో వ్యవసాయ, ఉద్యాన పంటలకు రూ.120 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ పెండింగ్‌లో ఉంది. ఇన్సూరెన్స్ కూడా అదిగో..ఇదిగో అంటున్నా రైతులకు ఒక్క రూపాయి అందలేదు. అదే వైఎస్ జగన్ హయాంలో ఐదేళ్లలో రూ.1160 కోట్లు పంటల బీమా అందజేశాం. రూ.436 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ అందజేశాం. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నా దాన్ని సమర్థవంతంగా ఎలా ఎదుర్కోవాలో ప్రభుత్వానికి ముందుచూపు లేకుండాపోయింది. కార్తెలు ముగుస్తున్నా రైతులను పట్టించుకునే నాథులు కరువయ్యారు. అనంతపురం జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం 8 లక్షల 65 వేల ఎకరాలుంటే ఇప్పటి వరకు కేవలం 1 లక్షా 38 వేల ఎకరాల్లో మాత్రమే పంటలు సాగయ్యాయి. సాధారణ సాగులో సగం వేరుశనగ పంటను పెడతారు. వైఎస్ జగన్ సీఎంగా ఉన్న సమయంలో లక్ష నుంచి 1.50 లక్షల క్వింటాళ్లు విత్తన వేరుశనగ సబ్సిడీతో అందిస్తే ఈ ప్రభుత్వం వచ్చాక కుదించారు. ఈ ఖరీఫ్‌లో 56 వేల క్వింటాళ్లు అందిస్తామని చెప్పి 25 వేల క్వింటాళ్లు కూడా అందించలేదు. సరఫరా చేసిన వాటిలో కూడా నాసిరకం ఉన్నాయి. మరోవైపు ఎరువుల ధరలు పెరిగాయి. రూ.150 నుంచి రూ.200 అధిక ధరకు యూరియా అమ్ముతున్నారు. దీని వల్ల చిన్న, సన్నకారు రైతులపై ఆర్థికభారం పడుతోంది. గతంలో 3 వేల క్వింటాళ్ల వరకు కందులు సరఫరా చేస్తే నేడు 1200 క్వింటాళ్లు మాత్రమే సరఫరా అయ్యింది. వేరుశనగ గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పటి వరకు కేవలం 6.7 శాతం మాత్రమే సాగు అయ్యింది. అధికారిక లెక్కల ప్రకారమే జిల్లాలో 7 లక్షల 10 వేల ఎకరాలు బీడుగా ఉంది. మరోవైపు తుంగభద్ర జలాల ఆధారంగా రాయదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో నార్లు వేసుకున్న రైతుల పరిస్థితి అయోమయంగా ఉంది. ఇలాంటి కష్టకాలంలో ప్రజాప్రతినిధులు మాటలకు, రాజకీయాలకే పరిమితం అవుతున్నారు. రైతులను ఆదుకునే విషయంలో చొరవ చూపడం లేదు. మరోవైపు సాగు చేసిన పంటలు కూడా వాడు ముఖం పడుతున్నాయి. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో అటు సాగు, ఇటు తాగునీటి పరిస్థితులపై ప్రజాప్రతినిధులకు చీమకుట్టినట్టు కూడా లేదు. ప్రతిపక్ష పార్టీలు గొంతెత్తుతున్నా.. పత్రికల్లో కథనాలు వస్తున్నా పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు రాని పరిస్థితులు ఉన్నాయి. గతంలో పంటల బీమాకు సంబంధించి క్రాప్‌లోన్ తీసుకునే సమయంలోనే రైతుల వాటాను ప్రభుత్వం చెల్లించేది. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక ఉచిత పంటల బీమాకు మంగళం పాడింది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పంటల బీమా నోటిఫికేషన్‌ను సోమవారం విడుదల చేశారు. వాతావరణ బీమాకు జూలై 15వ తేదీ.. అంటే మరో ఏడు రోజులు మాత్రమే గడువు పెట్టారు. అసలు ఎకరాకు ఎంత కట్టాలో కూడా తెలియని పరిస్థితి. ఈ సమయంలో లక్షలాది మంది రైతులు తమ ప్రీమియం వాటాను కట్టడానికి బ్యాంకుల చుట్టూ తిరగాలి. ప్రస్తుతం రైతులు ప్రీమియం కట్టుకోలేరు. ప్రభుత్వమే బీమా ప్రీమియం కట్టి రైతులకు మానసిక ధైర్యం ఇవ్వాలి. రెండేళ్లుగా రైతులను ఆదుకునే వారు కరువయ్యారు. భార్యాపిల్లలను పోషించుకోలేక.. పంట సాగు కోసం చేసిన అప్పు తీర్చే మార్గం లేక రెండేళ్లలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో 160 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఒక్క అనంతపురం జిల్లాలోనే 75 మందికి పైగా అన్నదాతలు తనువుచాలించారు. రైతు కుటుంబాలకు రూ.7 లక్షల చొప్పున ఆర్థిక సాయం ఇవ్వాల్సి ఉంటే చంద్రబాబు ప్రభుత్వం ఒక్కరికీ ఇవ్వలేదు. కనీసం డివిజన్ స్థాయిలో త్రిమెన్ కమిటీ బాధిత కుటుంబాలను కలిసి నివేదికలు తయారు చేయకపోవడం ఎంత దౌర్భాగ్యం? ఇదేనా రైతుల పట్ల మీకున్న చిత్తశుద్ధి? ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు ఉన్నారు. ఇందులో ముగ్గురు మంత్రులు. ఆర్థికశాఖ మంత్రి కూడా మన జిల్లావాసే. వ్యవసాయానికి హబ్ చేస్తామనే చోటే రైతు ఆత్మహత్యలా? హంద్రీనీవా నుంచి 52 టీఎంసీలు తెచ్చామని గొప్పగా అంటున్నారు. సంతోషమే. మరి ఆ నీళ్లు ఎక్కడున్నాయి? ఒక్క ఎకరా అయినా సాగు చేశారా ఉమ్మడి జిల్లాలోని 160 చెరువులకు ఇచ్చామంటున్నారు. ఎన్ని చెరువులు పూర్తిగా నింపారు అని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారుఈసమావేశంలో వైసీపీ నేతలు నరసింహులు, ఆలమూరు శ్రీనివాసరెడ్డి, వెన్నం శివారెడ్డి పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం నిర్మాణానికి రూ.40లక్షలు మంజూరు నూతన దేవాలయాలు అభివృద్ధి దేయం



**మాచర్ల శాసనసభ్యులు జూలకంటి ఆధ్వర్యంలో**

నేటి శుభోదయ 07 పల్నాడు జిల్లా కారంపూడి:తిరుమల తిరపతి దేవస్థానం శ్రీవారి ట్రస్ట్ సేవ ఆధ్వర్యంలో కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామంలోని పొట్టి శ్రీరాములు (వడియరాజులు బీసీ) కాలనీలో 30సెంట్లులో నిర్మించనున్న లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నూతన నిర్మాణానికి రూ.40 లక్షలు మంజూరైనట్లు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామాలలో నూతన దేవాలయాలు నిర్మాణాలకు తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ ఎంతగానో సాయం అందిస్తుందని అయన అన్నారు.. తమ ముందు చూపుతో మాచర్ల నియోజకవర్గంలో నూతనంగా ఆరు దేవాలయాల నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ సేవలో భాగంగా నూతన నిర్మాణానికి అన్ని పర్మిషన్లను మంజూరు చేయించిన ఘనత శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డికే దక్కిందని రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి పంగులూరి.పుల్లయ్య అన్నారు. మాచర్ల నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గ రూపురేఖలను మార్చేసిన ఘనత జూలకంటి బ్రహ్మానంద రెడ్డిదే అని అన్నారు. రానున్న గత మూడు సంవత్సరాల్లో కూడా అనేక అభివృద్ధి పనులకు ముందు అంచనాలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి ఇప్పటికే తీసుకెళ్లడం జరిగిందని ఆయన అన్నారు. మాచర్ల నియోజకవర్గం గతంలో అభివృద్ధి లేక పల్నాడు జిల్లాలో మాచర్ల నియోజకవర్గం వెనకబడింది. అలాంటి వెనకబడిన మాచర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలోకి తీసుకెళ్లేందుకు శ్రీకారం చుట్టారని పంగులూరి పుల్లయ్య అన్నారు. అలాగే నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సహకారంతో.. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో వెల్దుర్తి,దుర్గి, కారంపూడి మండల ప్రజల కల వరికిపూడిశేలతో రైతుల పంటలకు నీళ్లు అందించే విధంగా కృషి చేస్తున్నారునీ ఆయన గుర్తు చేశారు.

# ప్రజల చెంతకు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ..

**- రాజానగరం కార్యాలయంలో అర్జీల స్వీకరణ, తక్షణ పరిష్కారాలు..!!**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ నిరంతరం శ్రమిస్తున్నారు. ఇందులో భాగంగా ఈరోజు రాజానగరంలోని ప్రధాన కార్యాలయంలో ఎమ్మెల్యే బలరామకృష్ణ ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఉదయం 10 గంటల నుండి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు, మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రజలు తమకు ఎదురవుతున్న పలు రకాల సమస్యలపై, వ్యక్తిగత మరియు సామాజిక అవసరాలపై బలరామకృష్ణకి స్వయంగా అర్జీలను సమర్పించారు. రైతు సమస్యలు, పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు వంటి పలు విషయాలపై ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వచ్చిన ప్రతి ఒక్క అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, బాధితులతో మాట్లాడి వారి సమస్యల తీవ్రతను తెలుసుకున్నారు. అర్జీల స్వీకరణ అనంతరం ఎమ్మెల్యే తక్షణమే స్పందించారు. పలు సమస్యల తీవ్రతను బట్టి సంబంధిత శాఖల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు.'ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఆశతో కార్యాలయానికి వస్తున్నారు. అధికారులు ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా, నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ తక్షణమే న్యాయం చేయాలి. ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వాన్ని సహించేది లేదని బత్తుల బలరామకృష్ణ అన్నారు. తమ సమస్యలను ఓపికగా విని, అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కార మార్గం చూపిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ చొరవ పట్ల నియోజకవర్గ ప్రజలు మరియు లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడు దొరకడం ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం : జాయింట్ రిజిస్ట్రార్ గట్టు గంగాధర్

**సిట్ జన్ బ్యాంకు ఆధ్వర్యంలో**

**వైద్య శిబిరం విజయ వంతం : డాక్టర్ డిఎస్ ఎల్ ఆనంద్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆరోగ్యమే మహాభాగ్యం అని ఖమ్మం జాయింట్ రిజిస్ట్రార్ గట్టు గంగాధర్ పేర్కొన్నారు. మంగళవారం ఖమ్మం నగరంలో గల ది సిట్ జన్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో బ్యాంకు ఆవరణలో నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సహకార వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా ది సిట్ జన్ బ్యాంకు ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం ఎంతో అభినందనీయం అని తెలిపారు. నేటి సమాజంలో నిరంతరం పేదలకు వైద్య ఆరోగ్యం అందుబాటులో లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమయంలో ఇలాంటి వైద్య ఆరోగ్య శిబిరాలు పేద ప్రజలకు ఎంతో చేయూత ఇచ్చినట్లు అవుతుంది అని తెలిపారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ గంగవరపు ఉషశ్రీ మాట్లాడుతూ భవిష్యత్తులో సిట్ జన్ బ్యాంకు ఆధ్వర్యంలో అనేక మందికి వైద్య ఆరోగ్య శిబిరాల ద్వారా ఎక్కువ మందికి వైద్య సేవలు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. ప్రముఖ సీనియర్ వైద్యులు డిఎస్ ఎల్ ఆనంద్ మాట్లాడుతూ మాకు సొసైటీ రీజనల్ మేనేజర్ గంగవరపు సాయిబాబు వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని మీరు తప్పకుండా రావాలని కోరడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఉచితంగా వైద్య ఆరోగ్య సేవలు అందించడంతో పాటు రాయితీపై మందులు అందజేయడం గొప్ప మనసున్న మనిషి సాయిబాబు అని కొనియాడారు. రానున్న రోజుల్లో కూడా బ్యాంకు నిర్వహించే ప్రతి కార్యక్రమంలో తాము పాలు పంచుకోవడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు. అనంతరం అతిధులను ఘనంగా సన్మానించారు. ఈ వైద్య శిబిరం సుమారు 150 మంది రోగులు పాల్గొని వైద్య సేవలు పొందారు. ఇంకా వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు వేముల రాజశేఖర్, సామాల అమర్ నాథ్, సొసైటీ రీజనల్ మేనేజర్ గంగవరపు సాయిబాబు. సొసైటీ బ్రాంచ్ మేనేజర్ కొత్తా సైదేశ్వరరావు, సొసైటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# వనమహోత్సవ సంబురాలలో రాష్ట్ర డిజిపితో గీతాంజలి విద్యార్థులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక శ్రీనివాస్ నగర్ లోని గీతాంజలి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లో మంగళవారం జరిగిన వన మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సి. వి. ఆనంద్ పాల్గోన్నారు. ఈ సందర్భంగా డిజిపి సి.వి ఆనంద్ మాట్లాడుతూ విద్యార్థులు మొక్కలను విరివిగా నాటి పర్యావరణ సమతుల్యతను కాపాడాలని విద్యార్థులను కోరారు. ప్రతి విద్యార్థి సంవత్సరానికి ఒక మొక్క నాటి వాటిని పరిరక్షించాలని కోరారు. ఈ విషయంపై విద్యార్థులు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని కోరారు. ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో గీతాంజలి పాఠశాల డైరెక్టర్ టి. అరుణ్ పాల్గొన్నారు.

# యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్ట్

**-- రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్ వీడి వోస్ కాలని విధ్యార్థిని ప్రతిభ**




ఖమ్మం, నేటి శుభోదయ ::: జూలై 5 న భక్త రామదాసు కళాక్షేత్రం ఖమ్మం లో స్వర్ణమధురిమ కల్చరల్ అసోషియేన్ ఖమ్మం వారు నిర్వహించిన, క్లాసికల్ నైట్ ఇన్ మన ఖమ్మం వారు నిర్వహించిన భరతనాట్యం, కూచిపూడి 30 మినిట్స్ నాన్ స్టాప్ డ్యాన్స్ పోటీలో విజేత రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్ వీడిస్ కాలని పాఠశాలలో 2వ తరగతి చదువుతున్న పి. జ్ఞాపిక కు యూనివర్సల్క్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్ పురస్కారం లభించింది. అందుకు గాను రెజోనెన్స్ విధ్యాసంస్థల డైరెక్టర్స్ ఆర్.వి నాగేంద్రకుమార్, నీలిమా, కొండా శ్రీధర్ కుమార్ తమ విధ్యార్ధిని సాధించిన ప్రగతికి అభినందనలు తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గోనటానికి పాఠశాల ప్రోత్సాహం ఎల్లప్పుడు ఉంటుందని వ్యక్తం చేశారు. రెజొనెన్స్ పాఠశాలలో చదువు తో పాటు పిల్లలకు సృజనాత్మక తను పెంపొందించే కరాటె, యోగ,డాన్స్, వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పిల్లలలో నైపుణ్యాన్ని పెంపోందిచటం జరుగుతుంది. ఇంత చక్కటి ప్రతిభ కనబరిచిన చిన్నారి జ్ఞాపిక కు ప్రిన్సిపాల్ టి. గోపాల కృష్ణ, ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేసారు.

## నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం

**- ఖమ్మం కమిషనరేట్ పోలీసుల విధులు అభినందనీయం**

**- ఖమ్మంలో మీడియా సమావేశంలో డీజీపీ సీవీ ఆనంద్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా పరిరక్షణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి సివి ఆనంద్ జిల్లాలో పర్యటించిన అనంతరం ఖమ్మం లో మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసు కుంటున్నామని, ఖమ్మం కమిషనరేట్ పోలీసుల విధులు భేష్ అని అన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ ఆఫ్ పోలీస్ సునీల్ దత్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.నిన్న భద్రాచలంలో పర్యటించానని, ఎస్ హెచ్ ఓ, అంతకంటే ఎక్కువ స్థాయిలో ఉన్న అధికారులతో సమావేశం ఏర్పాటు చేశాం అన్నారు. ఎస్ హెచ్ ఓ, ఎస్ఐ లు వారి ఇబ్బందులు ఏంటి అని అడిగి తెలుసుకున్నానన్నారు. కొన్ని రోజుల క్రితం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించినట్లు వెల్లడించారు. ఎఫెక్టివ్, గట్టిగా పోలీసులు తమ విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పాం అన్నారు. బేసిక్ పోలీస్ అంటాం, మాకు అకాడమీ లో చెప్పారని, గ్రామాలను పట్టణాలను సందర్శించడం,మా సిబ్బందితో మాట్లాడటం జరిగిందన్నారు. 3 నుండి 5 వరకు అందరూ కూడా అందుబాటులో ఉండాలని ఆదేశించాం అన్నారు.నేరస్తులను అరెస్ట్ చేస్తే సరిపోదు, ఛార్జ్ షీట్ వేయడం, కోర్టు లో హాజరవడం, దానివలన కష్టం చేస్తే వృధా కాకుండా ఒక ఫలితం చూస్తాం అన్నారు.కీలకమైన అంశం పైన దృష్టి మళ్ళింది, పని భారం, లా అండ్ ఆర్డర్ వలన ఈ పరిస్థితి వచ్చిందన్నారు.డే, నైట్ పెట్రోలింగ్ చేయడం జరుగుతుందని, ఖమ్మం కమిషనరేట్ తీరుతో సంతోషంగా ఉన్నాను అని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలో తెలంగాణ పోలీసులు ముందంజలో ఉన్నారన్నారు. ఏఐ పోలీసింగ్ అంశాల్లో ఎలా వాడుకోవాలో ట్రైనింగ్ ఇచ్చి ప్రయాణిస్తున్నాం అని చెప్పారు. ఖమ్మం కమిషనరేట్ పై కొన్ని అంశాలలో దృష్టి సారించాం అన్నారు.నార్కోటిక్ అంశాల వలన ముప్పు వాటిల్లే అవకాశం ఉంది, అందుకే దానిపై దృష్టి సారిస్తున్నాం అన్నారు.నార్కోటిక్ పై యుద్ధంలా పని చేయాలని, కొన్ని రాష్ట్రాలు పేరు చెప్పను కానీ ఆ రాష్ట్రాలు ఎంతో ముందుండేవి, కానీ నార్కోటిక్స్ కి అలవాటు పడి వెనక్కు వెళ్తున్నాయన్నారు.మన బోర్డర్ జిల్లాలో నేను పర్యటిస్తున్నాను, ఇక్కడ మన రాష్ట్రాన్ని రక్షణ కవచం లా పని చేయాలన్నారు.ఇక్కడ నేరస్థుల పై కఠిన చర్యలు తీసుకుని, పీడీ యాక్ట్ వంటివి వేస్తే అవి అదుపులోకి వస్తాయని అన్నారు.వీటిని నిర్వహించడం లో ఖమ్మం పోలీసులు ముందంజలో ఉన్నారు వారిని నేను అభినందిస్తున్నాను అని చెప్పారు. సైబర్ క్రైమ్ ఎక్కువ అవుతున్నాయి, దాని కోసం ఖమ్మం లో సైబర్ క్రైమ్ ఆఫీస్ ఏర్పాటు చేశాం అన్నారు.గత మూడు సంవత్సరాలు చూస్తే ఆస్తుల నేరాలు అదుపులో ఉన్నాయన్నారు.అధికారులు అందరూ కూడా కోర్టులలో పాల్గొనాలి, మెజిస్ట్రేట్ తో మంచి సంబంధాలు కలిగి ఉండాలన్నారు.ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులు మంచిగా పని చేస్తున్నారన్నారు.సీసీ కెమెరా ఫీడ్ బ్యాక్ బాగా వినియోగిస్తున్నారు, వారిని కూడా అభినందిస్తున్నాను అని వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో సిపి సునీల్ దత్, ఏసిపి లు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులే ప్రభుత్వానికి వెన్నెముక

**-గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**-ఎమ్మెల్యే రాముకు సమస్యల వినతిపత్రం అందించిన.....**



గుడివాడ, జులై 7 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) ఉద్యోగులే ప్రభుత్వానికి వెన్నెముక అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరాలంటే ఉద్యోగ వర్గం కీలక పాత్ర పోషిస్తుందనీ ఆయన ఉద్ఘాటించారు.ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మిక,పెన్షనర్స్ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజాప్రతినిధులకు తమ సమస్యల వినతి పత్రాలు అందించే కార్యక్రమంలో భాగంగా గుడివాడ జేఏసీ ఆధ్వర్యంలో జేఏసీ జిల్లా చైర్మన్ ఆకూరి శ్రీనివాస్, గుడివాడ చైర్మన్ కేపీ రావు, జేఏసీ నాయకులు ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు వేదిక కార్యాలయంలో మంగళవారం ఉదయం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సమస్యలను జేఏసీ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సావదానంగా విన్న ఎమ్మెల్యే రాము సీఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో ఉద్యోగ వర్గాలకు ప్రభుత్వం చేసిన మంచిని కూడా పట్టించుకోవాలని చెప్పగా ప్రభుత్వం అనేక సమస్యలు పరిష్కరించిందని ఆ విషయంలో తమకు ఎటువంటి ఫిర్యాదులు లేవని జేఏసీ నాయకులు తెలిపారు. కాకపోతే కొన్ని ప్రధాన సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని వాటి పరిష్కారం కోసమే తమ విజ్ఞప్తి అని జేఏసీ నాయకులు చెప్పడంతో ఆర్థిక పరిస్థితి మెరుగైతే ఉద్యోగ వర్గాల సమస్యలను ప్రభుత్వం తప్పకుండా పరిష్కరిస్తుందని ఎమ్మెల్యే రాము చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక,వర్గం ప్రభుత్వానికి వెన్నెముక లాంటిదని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగ వర్గాలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు ఉద్యోగ వర్గాల పట్ల సానుకూలంగా ఉన్నారని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడగానే పెండింగ్‌లో ఉన్న పిఆర్సి, డిఏ బకాయిలు వంటి అన్ని సమస్యలు దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మీరంతా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే రాము కోరారు.తమ సమస్యలను సావదానంగా విని సీఎం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే రాము చెప్పడం సంతోషకరమని పేర్కొన్న జేఏసీ నాయకులు ఆయనకు కృతజ్ఞతలు చెప్పారు. పిఆర్సి కమిటీలు వేయడం, పెండింగ్ డిఏలు విడుదల చేయడం, సరెండర్ లీవ్ లు, తదితర ప్రధాన సమస్యలు పరిష్కారం కోసమే తమ విజ్ఞప్తులని జేఏసీ నాయకులు పేర్కొన్నారు.తమకు సీఎం చంద్రబాబుపై నమ్మకం ఉందని, తమ సమస్యలను పరిష్కరిస్తారని ఈ సందర్భంగా ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ కృష్ణాజిల్లా యూనిట్ అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ అకూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. తమ సమస్యల పరిష్కారానికి జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు.జేఏసీ నాయకులు డానియల్, పాపయ్య, ప్రసాద్, రామకృష్ణ, కిషోర్, వీరాస్వామి, సత్యనారాయణ, మహేష్, శ్రీనివాస్, విద్యావతి, జ్వాలా కిరణ్, విక్టర్ బాబు, కోటేశ్వరరావు, వెంకటాద్రి, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు, నాల్గవ తరగతి ఉద్యోగులు , ఆర్టీసీ తదితర ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులు ఎమ్మెల్యే రామును కలిసిన వారిలో ఉన్నారు.

## సంప్రదాయ పద్ధతిలో గిరిజనుల సీత్ల పండుగ

**: మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: సంప్రదాయ పద్ధతిలో గిరిజనుల సీత్ల పండుగను మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారని వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి పేర్కొన్నారు. సీత్ల పండుగను పురస్కరించుకుని ఖమ్మం రూరల్ మండలం పెద్ద తండా గ్రామంలో, కారేపల్లి మండల తులిశ్య తండాలో, రఘునాథ పాలెం మండలం శివాయిగూడెం లో స్థానిక మహిళలు, గ్రామల పెద్దలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా సిరి సంపదలతో వర్ధిల్లాలి అని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మహిళలు, పెద్దలు, యువతి యువకులు పాల్గొన్నారు.



## జూలై 11 ,12 తేదీలలో జరిగే సాహిత్య సమ్మేళనాన్ని జయప్రదం చేయండి



ఒంగోలు, నేటి శుభోదయ ::: జూలై 11, 12 తేదీలలో విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం నందు జరిగే రాష్ట్రస్థాయి సాహిత్య సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ఒంగోలులో సాహితీ స్రవంతి మరియు ప్రకాశం బాలోత్సవం ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి సాహిత్య స్రవంతి అధ్యక్షులు ఏ.వి. పుల్లారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో లౌకికవాదానికి, రాజ్యాంగానికి ముప్పు రాబోతుందని తెలిపారు. లౌకికవాదాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉన్నదన్నారు. విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి సాహిత్య సమ్మేళనంలో ఈ దిశగా చర్చలు జరుగుతాయని తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రకాశం రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు శ్రీనివాసులు మాట్లాడుతూ మంచి సాహిత్యం ద్వారానే సమాజం అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తుంది అన్నారు. ఈ సదస్సుకు జిల్లాలోని యువ రచయితలు, సాహితీ వేత్తలు హాజరుకావాలని తెలిపారు. అభ్యుదయ కవి జాలాది మోహన్ మాట్లాడుతూ నేడు సమాజంలో సాహిత్యం పెడ దోరణలు పడుతుందని ,వాటిని సరి చేసుకోవడానికి ఈ సాహిత్య సదస్సు ఎంతగానో దోహదం చేస్తుందని తెలిపారు. అమృత వర్షిని కార్యదర్శి కె. ఎస్. వి .ప్రసాద్ మాట్లాడుతూ రచయితలు ఎందుకు రాస్తున్నాము? లక్ష్యాలేమిటి ?ఇక ముందు ఏమి రాయాలి? అనే అంశాల గురించి ఈ సదస్సులో చర్చించడం జరుగుతుందని తెలిపారు. ప్రకాశం బాలోత్సవం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బండారు లక్ష్మీనారాయణ, కే.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ సదస్సు లో రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి, తెలకపల్లి రవి,గుంటూరు లక్ష్మీనరసయ్య ,కోయ కోటేశ్వరరావు, ఖాదర్ ము హియుద్దీన్ ,అట్టాడ అప్పలనాయుడు లాంటి దిగ్గజ సాహితీవేత్తలు మరియు ప్రముఖులు పాల్గొంటున్నారు. రెండు రోజులు పాటు ఐదు సెక్షన్లో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. కావున జిల్లాలోని కవులు రచయితలు మరియు ఈ రంగంలో ఆసక్తి కలిగిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సదస్సుకు హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి నాయకులు జి బాలకృష్ణ విద్యార్థి సంఘ నాయకుడు వీరాస్వామి, బాలోత్సవం కె. సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు. వివరములకు 9490300438 సంప్రదించగలరు.

## ఫార్మా, లీ హెల్త్ డొమైన్ ఆధ్వర్యంలో ఉచిత ఎముకలు, కీళ్ల వైద్య శిబి రానికి విశేష స్పందన

**ఫార్మా డైరెక్టర్ ఆళ్ల లీలారాణి**





విశాఖపట్నం జూలై 7 ప్రతినిధి : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా ఎముకలు, కీళ్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పోషకాహారం, క్రమమైన వ్యాయామం తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని లీ ఫార్మా లిమిటెడ్ డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి సూచించారు. దువ్వాడ ఫేజ్--2లోని రాజీవ్ నగర్‌లో ఉన్న కుసుమ హరినాథ్ ఆశ్రమం సహకారంతో లీ ఫార్మా లిమిటెడ్, లీ హెల్త్ డొమైన్ సంయుక్త ఆధ్వర్యంలో భక్తుల కోసం ఉచిత ఎముకలు, కీళ్ల ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించగా, సుమారు 100 మంది భక్తులు ఆరోగ్య పరీక్షలు చేయించుకుని వైద్యుల సలహాలు పొందారు. శిబిరంలో భాగంగా ఆంత్రోపోమెట్రిక్ కొలతలు, హ్యాండ్ గ్రిప్ స్ట్రెంత్ (చేతి పట్టు బలం), బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ), హిమోగ్లోబిన్ (హెచ్‌బీ), రాండమ్ బ్లడ్ షుగర్ (ఆర్‌బీఎస్), రక్తపోటు (బీపీ), బోన్ మినరల్ డెన్సిటీ (బీఎండీ), బాడీ కాంపోజిషన్ అనాలిసిస్ తదితర పరీక్షలను నిర్వహించారు. అనంతరం వైద్యులు, పోషకాహార నిపుణులు పరీక్షల నివేదికలను పరిశీలించి, ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా ఆహారపు అలవాట్లు, జీవనశైలి మార్పులపై వ్యక్తిగత కౌన్సెలింగ్ అందించారు. ఈ సందర్భంగా ఆళ్ళ లీలారాణి మాట్లాడుతూ, ఎముకలు, కీళ్ల దృఢత్వానికి నాణ్యమైన పోషకాహారం తీసుకోవడంతో పాటు ప్రతిరోజూ వ్యాయామం చేయడం అత్యంత అవసరమని అన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణను లక్ష్యంగా చేసుకుని లీ ఫార్మా లిమిటెడ్, లీ హెల్త్ డొమైన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను నిరంతరం నిర్వహిస్తూ, అవసరమైన ఆరోగ్య పరీక్షలు, వైద్య సలహాలు, ఉచిత మందులను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ కోఆర్డినేటర్లు సరోజిని, జయలక్ష్మి, వైద్యురాలు డాక్టర్ రాధిక, పోషకాహార నిపుణులు మాధురి, క్రాంతి, భాగ్యలత, యోగా మాస్టర్ అఖిల్, లీ ఫార్మా సిబ్బంది, కుసుమ హరినాథ్ ఆశ్రమం అధ్యక్షుడు బి. బాబాజీ, రమేష్, శేఖర్‌తో పాటు ఆశ్రమ బృంద సభ్యులు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

## "దస్తావేజు లేఖర్ల పెన్ డౌన్"



తాడేపల్లిగూడెం జులై 07 (అవినాష్ మారంపూడి నేటి-శుభోదయ):::తాడేపల్లిగూడెంలో దస్తావేజు లేఖర్లు మంగళవారం నిరసన వ్యక్తం చేస్తూ పెన్ డౌన్ పాటించారు. ప్రైవేటు భాగస్వామ్యంతో రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు విడుదల చేసిన 396 వ నెంబర్ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత మూడు రోజులుగా డాక్యుమెంట్ రైటర్లు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళ, బుధవారాలలో పెన్ డౌన్ చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం పిలుపు మేరకు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా సంఘం ఆధ్వర్యం వహిస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్ర సంఘం గౌరవ అధ్యక్షులు బుద్ధవరపు సత్య వెంకట సుబ్బారావు మాట్లాడుతూ లేఖర్ల వృత్తికి విఘాతం కలిగిస్తూ, కక్షిదారుల హక్కులను కాలరాసే విధంగా ఉన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం సంఘం అధ్యక్షులు పెదగాడి సూర్యం, ఇంకా పలువురు దస్తావేజు లేఖరులు పాల్గొన్నారు.

## "బైరాగి మఠం భూములు వేలం పాట నాలుగోసారి వాయిదా"



పెంటపాడు జులై 7 (అవినాష్ మారంపూడి నేటి శుభోదయ)::: పెంటపాడు మండలం కస్పా పెంటపాడు బైరాగి మఠం భూములకు మంగళవారం వేలం పాట నిర్వహించగా నాలుగోసారి మళ్లీ వాయిదా పడింది. ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం రావులపర్రు గ్రామంలో దీనికి సంబంధించినవి 85 ఎకరాల 47 సెంట్లు వ్యవసాయ భూములు ఉన్నాయి. వీటికి బహిరంగ వేలం పాట నిర్వహించడం ఇది నాలుగోసారి. కొందరు రైతులు వాయిదా వేయాలని కోరగా మరికొందరు రైతులు వేలంపాట కొనసాగించాలని పట్టుపట్టారు. దీంతో అధికారులు వీరి నుంచి లిఖితపూర్వకంగా లేఖలు తీసుకుని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. రైతులు అందజేసిన లేఖలతో సమగ్ర నివేదికను దేవదాయ శాఖ కమిషనర్ కు పంపిస్తామని బైరాగి మఠం ఫిట్ పర్సన్ దీ.ఎ.చంద్రశేఖర్ వెల్లడించారు. అక్కడ నుంచి వచ్చే ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా అధికారి ఎ.హరి సూర్య ప్రకాష్, తాడేపల్లిగూడెం ఎండోమెంట్స్ ఇన్స్పెక్టర్ దీ. లక్ష్మీనరసింహారావు, దేవదాయ శాఖ సిబ్బంది, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వేలంపాట నిమిత్తం పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. వేలంపాట వాయిదా వేయడంతో రైతులు వెనుతిరిగి వెళ్ళిపోయారు.


## శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల నిత్యాన్నదాన విభాగానికి విరాళం అందజేత



విజయవాడ, జూలై 7 (నేటి శుభోదయ):- శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల నిత్యాన్నదాన విభాగానికి విజయవాడ కు చెందిన బుద్ధ వెంకన్న అక్క జగదీశ్వరి, కూతురు ప్రత్యూష వారి అల్లుడు రవీంద్ర 2,00,000/-విరాళాన్ని ఆలయ అధికారులు, వేద పండితులు సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా దాతకు అమ్మవారి దర్శనం చేయించి, వేదపండితులు వేదాశీర్వచనం అందజేయగా. అమ్మవారి చిత్రపటాన్ని, శేష వస్త్రాన్ని, లడ్డు ప్రసాదాలను అందజేశారు.

## ఉచిత క్యాన్సర్ పరీక్షల మహా శిబిరం ఆరోగ్యమే మహాభాగ్యం

**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



నంద్యాల, నేటి శుభోదయ ::: సమాజ ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా, బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి, రాయలసీమ ఫౌండేషన్ సహకారంతో రూ.15,000 విలువైన ఉచిత క్యాన్సర్ పరీక్షలను నిర్వహిస్తున్నామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి మంగళవారం అన్నారు.నంద్యాల పార్లమెంట్ పరిధిలో ఉచిత వైద్య శిబిరం తేదీలు, ఈ నెల 12 వ తేదీ నందికొట్కూరు నియోజకవర్గం నెహ్రూ నగర్ గ్రామంలో, ఈ నెల 13 వ తేదీ నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాల్ లో, ఈ నెల 14 వ తేదీన డోన్ పట్టణంలో ప్రత్యేకంగా ఉచిత కాన్సర్ పరీక్ష శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని, ముందస్తు పరీక్షల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకుందామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

## శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల ఆలయంలో ఆషాఢ సారె, వారాహి నవరాత్రులు, శాకంబరీ ఉత్సవాల బ్రోచర్ ను విడుదల చేసిన ఆలయ చైర్మన్,ఈ.ఓ లు



విజయవాడ, జూలై 7 (నేటి శుభోదయ):- శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల ఆలయ ట్రస్ట్ బోర్డ్ సమావేశం మంగళవారం వన్ టౌన్ లోని జ౦ రెడ్డి చారిటీస్ లో ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ )అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఆషాఢ మాసం ఉత్సవాలు (ఆషాఢ సారె, వారాహి నవరాత్రులు, శాకంబరీ ఉత్సవాల) షెడ్యూల్ వివరాల బ్రోచర్ లను విడుదల చేశారు.ఆషాఢ సారె సందర్భంగా ఈ నెల 15 నుండి సారె సమర్పణ నిమిత్తం ఇంద్రకీలాద్రికి వచ్చే భక్తులు శ్రీ కనకదుర్గ నగర్ లో నమోదు చేసుకొని, పాద రక్షలు, లగేజ్ భద్రపరచు కొని అక్కడి నుండి ఘాట్ రోడ్ మీదుగా దేవస్థానం చేరి, దర్శనం అనంతరం మహా మండపం 6వ అంతస్తులో సారె సమర్పించి, అన్న ప్రసాదం స్వీకరించి మహా మండపం మీదుగా కనకదుర్గ నగర్ చేరుకోవాలని చైర్మన్ రాధాకృష్ణ,ఈవో వికె శీనా నాయక్ లు ప్రకటించారు. పెరుగుతున్న సారె సమర్పణ బృందాల భద్రత రీత్యా దసరా మాదిరిగా వన్ వే ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఈ సమావేశం లో 14 తీర్మానాలు ప్రవేశపెట్టగా కొన్ని తీర్మానాలను ఆమోదించి, కొన్నింటిని వాయిదా వేశారు.

## బుడమేరులో వ్యర్థాలు, పూడిక తొలగింపు పనులు ముమ్మరం



విజయవాడ, జూలై 7 (నేటి శుభోదయ):- వర్షాకాలంలో బుడమేరు కాలువలో నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం కలగకుండా విజయవాడ నగరపాలక సంస్థ నిరంతరం వ్యర్థాలు, పూడిక తొలగింపు పనులు చేపడుతోంది. నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు, చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు సూచనలతో బయాలజిస్ట్ సూర్యకుమార్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం రామకృష్ణాపురం వద్ద బుడమేరు కాలువలో పేరుకుపోయిన పూడిక, వ్యర్థాలను యంత్రాల సహాయంతో తొలగించారు.ఈ సందర్భంగా బయాలజిస్ట్ సూర్యకుమార్ నాయక్ మాట్లాడుతూ వర్షపు నీరు వేగంగా ప్రవహించేలా బుడమేరు కాలువను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తున్నామని తెలిపారు. కాలువల్లో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు వేయకుండా ప్రజలు సహకరించాలని, వ్యర్థాలను నిర్దేశించిన ప్రాంతాల్లో మాత్రమే వేయాలని సూచించారు. వర్షాకాలంలో నీటి ప్రవాహానికి ఆటంకం కలగకుండా నగరంలోని బుడమేరు పరిధిలోని అన్ని కీలక ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణతో పూడిక, వ్యర్థాల తొలగింపు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.

## షిఫ్టింగ్, డెత్, అబ్సెంట్ ఓట్లను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించిన తర్వాతే ఏఈఆర్వోలు చర్యలు తీసుకోవాలి వియంసి కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ, జూలై 7 (నేటి శుభోదయ):- భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్--2026) కార్యక్రమంలో షిఫ్టింగ్, డెత్, అబ్సెంట్ ఓట్లపై అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. బిఎల్వోలు సేకరించిన ప్రతి షిఫ్టింగ్, డెత్, అబ్సెంట్ ఓటును సంబంధిత ఏఈఆర్వోలు స్వయంగా బిఎల్వోలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ధారించుకున్న అనంతరం మాత్రమే చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం పశ్చిమ నియోజకవర్గంలోని కుద్దూస్ నగర్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని రామకృష్ణాపురం ప్రాంతాల్లో కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, బిఎల్వోలు సమర్పించే ప్రతి ఎలిమినేషన్ ఫారాన్ని అత్యంత జాగ్రత్తగా పరిశీలించాలని, ఓటరు నిజంగా మరణించారా, వేరే ప్రాంతానికి శాశ్వతంగా మారారా, లేదా ఆ చిరునామాలో నివసించడం లేదా అనే విషయాలను క్షేత్రస్థాయిలో ధృవీకరించిన తర్వాత మాత్రమే సంబంధిత ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఓటర్ల జాబితా స్వచ్ఛంగా, పారదర్శకంగా ఉండేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.ఎస్ఐఆర్ ప్రక్రియను మరింత వేగవంతంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఏఈఆర్వోకు అదనంగా ముగ్గురు అడిషనల్ ఏఈఆర్వోలు, ఒక జిల్లా స్థాయి అధికారిని నియమించినట్లు తెలిపారు. ఈ బృందాలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పెండింగ్ అంశాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ తక్కువగా ఉన్న బిఎల్వోలతో ఏఈఆర్వోలు ప్రత్యేకంగా సమావేశమై అందుకు గల కారణాలను తెలుసుకోవాలని, సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి బిఎల్వో పనితీరును నిరంతరం సమీక్షిస్తూ అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని, ఎక్కడైనా జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ పర్యటనలో పశ్చిమ నియోజకవర్గ ఈఆర్వో ఏ. రవీంద్రరావు, ఏఈఆర్వోలు ఎన్. శ్రీనివాస్, కె. లక్ష్మి, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయితీలకు నిధులు,విధులు అధికారాలు తక్షణమే బదిలీ చేయాలి

**: పంచాయతీ రాజ్ ఛాంబర్ జాతీయ రాజేంద్ర ప్రసాద్**

ఖమ్మం, నేటి శుభోదయ ::: పంచాయతీ రాజ్ ఛాంబర్ జాతీయ కమిటీ సమావేశాలు జాతీయ అధ్యక్షులు శ్రీ వై.వి.బి రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన కె.ఎల్.సి క్లబ్ నందు ప్రారంభమైనాయి . ఈ సమావేశానికి జాతీయ కమిటీ నాయకులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన రాష్ట్ర కమిటీల నాయకులు పెద్ద ఎత్తున హాజరైనారు . ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు శ్రీ వై.వి .బి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 2 లక్షల 60 వేల గ్రామ పంచాయతీలకు , మండల పరిషత్ లకు , జిల్లా పరిషత్ లకు , మున్సిపాలిటీలకు , కార్పొరేషన్లకు , చట్టబద్ధంగా , న్యాయబద్ధంగా , రాజ్యాంగబద్ధంగా ఇవ్వవలసిన నిధులు , విధులు అధికారాలని మరియు సిబ్బందిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే బదిలీ చేయాలని డిమాండ్ చేశారు . అధికార వికేంద్రీకరణ , స్థానిక స్వపరిపాలన , స్వయంపోషకత్వాలను స్థానిక సంస్థలకు బదిలీ చేయకపోవడం వలన పంచాయతీ రాజ్ సంస్థలు నిర్వీర్యమైపోతున్నాయని , తద్వారా గ్రామాలు శిదిలమైనాయి , గ్రామీణ ప్రజలు పట్టణాలకు వలసలు పోతున్నారని , దీనికి కారణం గ్రామాలలో , గ్రామీణ ప్రజలకు కావాల్సిన కనీస మౌలిక సౌకర్యాలు , త్రాగునీరు , రోడ్లు , డ్రైనేజ్ , లైటింగ్ , ఉపాధి , మొదలగునవి కొరవడడమేనని అన్నారు . ఇందు వల్లనే గ్రామీణ ప్రజలు పట్టణాలకు వలస పోతున్నారు . తద్వారా పట్టణాల్లో ఒత్తిడి పెరిగి , అక్కడ ప్రజలకు కనీస మౌలిక సౌకర్యాలు కొరవడుతున్నాయి . తత్ఫలితంగా గ్రామాలలోనూ , పట్టణాలలోనూ ఉన్న పేద ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారని రాజేంద్ర ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు . స్థానిక సంస్థలను – స్థానిక ప్రభుత్వాలుగా గుర్తించాలని , అందుకు అవసరమైతే 73 , 74 వ రాజ్యాంగ సవరణ చట్టాలను మళ్ళీ సవరణ చేయాలని కోరారు . సర్పంచులకు , ఎంపీటీసీలకు , ఎంపీపీలకు , జడ్పీటీసీలకు , జిల్లా పరిషత్ చైర్మన్లకు , కౌన్సిలర్లకు , కార్పొరేటర్లకు , చైర్మెన్లకు , మేయర్లకు కూడా గౌరవ వేతనాలు గణనీయంగా , పెంపుదల చేయాలని , ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు . తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి (రంగారెడ్డి జిల్లా) మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలు క్రమంగా అంతరించి పోతున్నాయని , గ్రేటర్ హైదరాబాద్ మహానగరం మరియు రీజనల్ రింగ్ రోడ్ తో (ఆర్ఆర్ఆర్) ఉత్తర తెలంగాణ వినహా మిగతా జిల్లాలు , ప్రాంతాలన్నీ గ్రామాలు కనుమరుగై , మినీ పట్టణాలు అవిర్భవిస్తున్నాయని . కానీ ప్రజల జీవన స్థితిగతులలో మార్పులు రావట్లేదని తెలంగాణ ప్రజలు పేదరికంలో అల్లాడిపోతున్నారని చింపుల సత్యనారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు . పంచాయతీ రాజ్ చాంబర్ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ పుసులూరి నరేంద్ర ( ఖమ్మం జిల్లా) మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు మౌలిక సౌకర్యాలు లేకపోవడమే కాక , ఉపాధి కూడా దొరకడం లేదని , అలాగే రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని , కనుక తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రజలకు మౌలిక సౌకర్యాలు , ఉపాధి, గిట్టుబాటు ధరలు కల్పించడానికి ప్రత్యేక ప్రణాళికతో , ప్రత్యేక బడ్జెట్ తో ముందుకు రావాలని పుసులూరి నరేంద్ర పిలుపునిచ్చారు . ఈ సమావేశంలో తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల పంచాయితీ రాజ్ ఛాంబర్ ప్రధాన కార్యదర్శులు బద్దేపల్లి సిద్దార్థ (మహబూబ్ నగర్) , బిర్రు ప్రతాప్ రెడ్డి (కర్నూలు జిల్లా) , తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు శశికళ యాదవ్ రెడ్డి (మెదక్ జిల్లా) , పురుషోత్తం రెడ్డి (మహబూబ్‌నగర్ జిల్లా) , పుస్కూరి అశోక్ రావు (కరీంనగర్ జిల్లా) , శ్రీశైలం యాదవ్ (యాదాద్రి భువనగిరి జిల్లా) , లోడిగ వెంకన్న యాదవ్ (ఖమ్మం జిల్లా) , జెడ్పిటీసీల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్ (ఖమ్మం జిల్లా) , కార్యదర్శులు వడ్డె నారాయణరావు (ఖమ్మం జిల్లా) , సామినేని హరిప్రసాద్ (ఖమ్మం జిల్లా) , వెంకట్ (శంషాబాద్ ) , శంకర్ యాదవ్ (మెదక్ జిల్లా) , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మి (విశాఖ జిల్లా ) , ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆనేపు రామకృష్ణ నాయుడు (శ్రీకాకుళం జిల్లా) , ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. వినోద్ రాజు (అనకాపల్లి జిల్లా) , ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వానపల్లి ముత్యాలరావు (విశాఖ జిల్లా) , ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపు మునిరెడ్డి (కడప జిల్లా) , ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య (చిత్తూరు జిల్లా) , ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగినేని వసుధ (గుంటూరు జిల్లా) , ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్లు కొండయ్య (కడప జిల్లా) , ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్



(ఒంగోలు) , ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ గౌరవ సలహాదారులు ముల్లంగి రామకృష్ణ రెడ్డి (కృష్ణా జిల్లా) , వీరభద్ర ఆచారి (ఒంగోలు) , పిల్లి సత్తి రాజు (పశ్చిమ గోదావరి జిల్లా) , ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి (అనంతపురం జిల్లా) , ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శులు గోపిరెడ్డి వెంకటేష్ (నెల్లూరు జిల్లా) , యలవర్తి లక్ష్మి (బాపట్ల జిల్లా) , ఇస్మాయిల్ (అనంతపురం జిల్లా) , ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శులు భూమా గోపాల్ రెడ్డి (నంద్యాల జిల్లా) , రామచంద్రుడు (నంద్యాల జిల్లా) , నాగేంద్ర రెడ్డి (నెల్లూరు జిల్లా) , చిత్తూరు జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు చుక్కా ధనుంజయ యాదవ్ , అల్లూరి సీతారామరాజు జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు బొర్రా నాగరాజు , అనకాపల్లి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు చింతకాయల ముత్యాలు , అనంతపురం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంగమ నాయుడు , పశ్చిమ గోదావరి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు లక్ష్మణ్ రావు , కోనసీమ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు ఎన్.వి. సుబ్బారావు , కృష్ణ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు గోలి వసంత కుమార్ , శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు భానోజి నాయుడు , సర్పంచుల సంఘం రాష్ట్ర నాయకులు బుచ్చిరాజు (కోనసీమ జిల్లా) , ప్రసాద్ (తూర్పు గోదావరి జిల్లా) , రౌతు శ్రీనివాస్ (శ్రీకాకుళం జిల్లా) , నందమూరి రాజా (తూర్పు గోదావరి జిల్లా ) , ముదునూరి శ్రీనివాస రాజు (కోనసీమ జిల్లా) , వెంకటేశ్వర రావు (అనకాపల్లి జిల్లా) , మన్నెం కిషోర్ (గుంటూరు జిల్లా) , మహంకాళి రంగ ప్రసాద్ (పశ్చిమ గోదావరి జిల్లా)తదితర రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు .

## విజయవాడ అంబేద్కర్ కళావేదికలో ఏపీ హస్త కళా మహోత్సవం

**డిప్యూటీ సీఎం పవన్, మంత్రి సవిత తో కలిసి పాల్గొన్న ఎంపీ కేశినేని చిన్ని**



విజయవాడ, జూలై 7 (నేటి శుభోదయ):– విజయవాడ అంబేద్కర్ కళా వేదికలో ఏపీ హస్తకళ మహోత్సవం అత్యంత వైభవంగా మంగళవారం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొని ప్రారంభించారు. డిప్యూటీ సీఎం పవన్ కు విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని స్వాగతం పలికి పవన్ కళ్యాణ్ తో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసినటువంటి స్టాల్స్ అన్నిటిని డిప్యూటీ సీఎం పవన్, మంత్రి సవిత, ఎంపీ కేశినేని చిన్ని, ఆంధ్రప్రదేశ్ హస్తకళ నైపుణ్య అభివృద్ధి సంస్థ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, పలువురు ఉన్నతాధికారులు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని చిన్ని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న లేపాక్షి హస్తకళ మహోత్సవం హస్తకళ ఎక్స్పో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదగా ప్రారంభించుకోవడం మంచి పరిణామం అని తెలిపారు లేపాక్షి అనేది ఒక సంస్థ మాత్రమే కాదు అది ఆంధ్రప్రదేశ్ హస్తకళల వారసత్వం సంస్కృతి సాంప్రదాయం కళాకారుల సృజనాత్మక ప్రతీకాని ఎంపీ చిన్ని తెలిపారు రాష్ట్రంలో వేలాదిమంది హస్తకళాకారుల జీవనోపాధికి బలమైన ఆధారంగా నిలుస్తున్న లేపాక్షిని ప్రపంచ స్థాయిలో మరింత ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి లక్ష్యమని అన్నారు సంప్రదాయ హస్తకళలను పరిరక్షిస్తూనే ఆధునిక మార్కెట్ అవసరాలకు అనుగుణంగా వాటిని ప్రపంచవ్యాప్తంగా ప్రోత్సహించేందుకు అన్ని రకాల చర్యలు కూటమి ప్రభుత్వం చేపడుతుందని స్పష్టం చేశారు ఆంధ్రప్రదేశ్ హస్తకళలు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తీసుకురావడం లేపాక్షి బ్రాండ్ మరింత బలోపేతం చేయడం ఈ కామర్స్ వేదికల ద్వారా విక్రయాలు విస్తరించడం లక్ష్యంగా కార్యచరణ కొనసాగుతుందని తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హస్తకళలను కళాకారులను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం నుంచి అన్ని రకాలుగా వారికి ప్రోత్సాహం అందించేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు భవిష్యత్తులో కళాకారులకు ఇంకా మెరుగైన సేవలు అందించే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎంపీ తెలియజేశారు. కొండపల్లి హస్తకళల భౌగోళిక గుర్తింపును కాపాడుతూ నకిలీల నివారణ, అంతర్జాతీయ మార్కెటింగ్ కు అణువుగా వీటికి పార్లమెంట్ వేదికగా చర్చించి జియో టాకింగ్ సౌకర్యాన్ని సైతం తీసుకురావడం జరిగిందని ఎంపీ గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో పలువురు ఐఏఎస్ లు, పలు శాఖల ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు

## 40 ఏళ్ల నిరీక్షణకు ముగింపు పేదలకు శాశ్వత ఆస్తి హక్కులు కల్పించడం ఆనందంగా ఉంది. ఎమ్మెల్యే బొండా ఉమా




విజయవాడ, జూలై 7 (నేటి శుభోదయ):– 36వ డివిజన్ గాంధీనగర్ సబ్–రిజిస్ట్రార్ కార్యాలయంలో మంగళవారం ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు 57వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరి పేట, సుబ్బరాజు నగర్, అరుణోదయ నగర్ ప్రాంతాల ప్రజలు 4 దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న భూ రిజిస్ట్రేషన్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా ప్రభుత్వం జారీ చేసిన +.ూ. చీశీ.306 అమలులో భాగంగా లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసి, రిజిస్ట్రేషన్ పత్రాలను రిజిస్ట్రర్లు ూని. ఆరిఫ్, వెంకటేశ్వర్లు సమక్షంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబాలకు వారు నివసిస్తున్న స్థలాలపై సంపూర్ణ హక్కులు కల్పించాలనే ఆకాంక్ష ఎన్నో ఏళ్లుగా ఉంది, 2024 ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన వెంటనే వారికి శాశ్వత హక్కులు కల్పిస్తామని నేను హామీ ఇచ్చాను, ఆ హామీని నేడు అమలు చేయడం ఎంతో సంతోషంగా ఉందని, అధికారంలోకి వచ్చినప్పటి నుంచే తాము ఈ అంశాన్ని రెవెన్యూ శాఖ, మున్సిపల్ శాఖ అధికారులు, ప్రిన్సిపల్ సెక్రటరీ, మంత్రులు, ముఖ్యమంత్రి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లామని, ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 306 ద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. సుబ్బరాజు నగర్, అరుణోదయ నగర్ ప్రాంతాల్లో దాదాపు 40 సంవత్సరాలుగా నివసిస్తున్న ప్రజలు రైల్వే, కార్పొరేషన్ శాఖల నుంచి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు, స్థలాలు ఖాళీ చేయాలంటూ నోటీసులు ఇవ్వడం, మార్కింగ్‌లు వేయడం వంటి చర్యలతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారని, ఆ సమయంలో తాము ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ హైకోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్ తీసుకువచ్చి ప్రజలకు అండగా నిలిచామని ఉమా తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెక్రటరీ తదితర అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టి జీవో అమలుకు పూర్తి అనుమతులు తీసుకువచ్చామని, దీంతో సబ్–రిజిస్ట్రార్ కార్యాలయంలో అర్హులైన లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయని. మొదటి విడతలో సుమారు 300 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పిస్తున్నామని, అనంతరం మిగిలిన వారికి కూడా దశలవారీగా రిజిస్ట్రేషన్లు పూర్తి చేస్తామని తెలిపారు, అలాగే గిరిపురం, దేవీనగర్ తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న వేలాది కుటుంబాలకు కూడా శాశ్వత ఆస్తి హక్కులు కల్పించి, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంపూర్ణ హక్కులు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఉమా చెప్పారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం తన బాధ్యత అని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా సమస్యలను పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయడమే తన లక్ష్యమని బొండా ఉమా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్టర్ లతో పాటు రాష్ట్ర నాగవంశ కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు, మద్దినేని సుబ్రహ్మణ్యం, ఇమ్మిడి శ్రీరామ్ ప్రసాద్, శ్రీనివాస గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## జంగాలపల్లిలో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ.

**మావిగన్ కాదు.. మాయాగన్..**

**జగన్ పిచ్చి చేష్టలను ప్రజలు గమనిస్తున్నారు.ఎమ్మెల్యే కృష్ణప్రసాదు**



విజయవాడ, జూలై 7 (నేటి శుభోదయ):– "మావిగన్ కాదు.. మాయాగన్. జగన్ పిచ్చి చేష్టలను రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారు." అని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు. మైలవరం మండలంలోని చంద్రగూడెం గ్రామపంచాయతీ శివారు జంగాలపల్లి గ్రామంలో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని, రాష్ట్ర విభజన అనంతరం ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నామని అన్నారు. 2014లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో పరిపాలన ప్రారంభించి, అమరావతి రాజధాని నిర్మాణానికి 33 వేల ఎకరాల భూములను సమీకరించి వేల కోట్ల రూపాయలు వ్యయం చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమరావతి అభివృద్ధిని నిలిపివేసి, మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని వెనక్కి నెట్టారని విమర్శించారు. 2024 ఎన్నికల్లో ప్రజలు జగన్‌కు గట్టి తీర్పు ఇచ్చారని, ప్రస్తుతం మళ్లీ అమరావతిపై విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. "అమరావతిపై జగన్ విష ప్రచారం చేయడం మానుకోవాలి. అమరావతి అనేది ప్రతి ఆంధ్రుడి కల. దానిని అడ్డుకునే వారిని ప్రజలే తగిన విధంగా బుద్ధి చెబుతారు" అని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాజధాని అభివృద్ధికి భారీ నిధులు సమకూరుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రహదారులు, సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు, విద్య, వైద్య రంగాల్లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని చెప్పారు. పరిశ్రమల ఏర్పాటు ద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, మరోవైపు పేదల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో కూడా అభివృద్ధిని కొనసాగించే ప్రభుత్వానికే ప్రజలు మద్దతు ఇవ్వాలని, రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించే శక్తులను ప్రజలు తిరస్కరించాలని వసంత కృష్ణప్రసాదు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), అధికారులు, రైతులు, పార్టీ నాయకులు, కూటమి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## 18 మంది లబ్ధిదారులకు 8.88 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ, జూలై 7 (నేటి శుభోదయ):– అజిత్ సింగ్‌నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం 57, 63 డివిజన్లకు చెందిన 18 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.8,88,000 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) చెక్కులను ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అందజేశారు.

ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ ప్రజలు తనపై ఉంచిన విశ్వాసాన్ని ఏమాత్రం వమ్ము చేయకుండా ప్రజాసేవనే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తానని తెలిపారు.

ఎమ్మెల్యే కార్యాలయానికి వచ్చే ప్రతి అర్జీని బాధ్యతాయుతంగా స్వీకరించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ వీలైనంత త్వరగా పరిష్కారం చూపేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.

ప్రతి శుక్రవారం నిర్వహించే ప్రజాదర్బార్ ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కార చర్యలు చేపడుతున్నామని, అవసరమైతే డివిజన్ నాయకులతో కలిసి ప్రజల వద్దకే వెళ్లి సమస్యలను పరిష్కరిస్తున్నామని ఉమా పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి కోసం పార్టీలకు, మతాలకు, కులాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరి దరఖాస్తులను ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపించి, త్వరితగతిన చెక్కులు మంజూరయ్యేలా ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని తెలిపారు.

లబ్ధిదారులకు చెక్కులను అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని ఉమా అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాగవంశ కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు, ఘంటా కృష్ణమోహన్, డివిజన్ అధ్యక్షులు కబీర్, 63వ డివిజన్ అధ్యక్షులు లబ్బా వైకుంఠం,

కోలా శ్రీను, మోత్కురి. కాసిం, లబ్బా దుర్గా, ఎరుబోతు కనకరావు, ూని మెహర్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించడమే లక్ష్యం.

**243 అంగన్వాడీ కేంద్రాలకు**

**ఇండక్షన్ స్టవ్‌లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు**



విజయవాడ, జూలై 7 (నేటి శుభోదయ):– మైలవరం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని నాలుగు మండలాల్లో 243 అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన ఇండక్షన్ స్టవ్‌లను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు మంగళవారం పంపిణీ చేశారు. మైలవరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలకు స్టవ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందించే పోషకాహారాన్ని మరింత పరిశుభ్రంగా, సురక్షితంగా తయారు చేసేందుకు ఇండక్షన్ స్టవ్‌లు ఎంతో ఉపయోగపడతాయన్నారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, అందుకు అనుగుణంగా అంగన్వాడీ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను దశలవారీగా కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తూ చిన్నారుల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేస్తున్నారని కృష్ణప్రసాదు ప్రశంసించారు. కేంద్రాల్లో పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పిల్లలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వం మహిళలు, చిన్నారుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని, అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేసే చర్యలు కొనసాగుతాయని తెలిపారు. ఇండక్షన్ స్టవ్‌ల వినియోగంతో వంట ప్రక్రియ వేగవంతమవడంతో పాటు ఇంధన వినియోగం తగ్గి, పరిశుభ్రమైన వాతావరణంలో ఆహార తయారీ సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఐసీడీఎస్ అధికారులు, సూపర్‌వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, పార్టీ నాయకులు, కూటమి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## చిత్ర పరిశ్రమ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తాం

**రాష్ట్ర ఫిల్మ్, టి. వి. అండ్ థియేటర్స్ దేవోలెప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ భరత్ భూషణ్**



విజయవాడ, జులై 7 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్, టి. వి. అండ్ థియేటర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్. పి. భరత్ భూషణ్, మేనేజింగ్ డైరెక్టర్ కె. యస్. విశ్వనాధన్ లు అన్నారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు,కమిటీ సభ్యులు కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధి పై వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా చైర్మన్, మాన్ట?జింగ్ డైరెక్టర్ లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి మావంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఛాంబర్ కమిటీ తమ సమస్యలను విన్నవించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సెన్సార్ బోర్డు ఆఫీస్ కావాలని, చిన్న సినిమాలకు సబ్సిడీ వెంటనే అమలు చేయాలని ఇప్పటివరకు అప్లై చేసిన సినిమాలకు సబ్సిడీ వెంటనే ఇవ్వాలన్నారు. ఆంధ్రాలో షూటింగులు చేసే సినిమాలకు అవుట్ డోర్ యూనిట్ సదుపాయం ఎఫ్. డి. సి. ద్వారా కల్పించాలని ప్రతి థియేటర్ లో 2.30 గంటల ఆటను చిన్న సినిమాలకు కేటాయించాలని,థియేటర్స్ లో టికెట్స్ రేట్స్, తినుబండారాల రేట్స్ తగ్గించాలని కోరారు. ఆంధ్రాలో షూటింగులు చేసే చిన్న సినిమాలకు ప్రభుత్వం వసతి గృహాలు ధరలో ఇవ్వాలని,నంది అవార్డ్స్ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో



ఎ. పి. ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు అంబటి మధుమోహన్ కృష్ణ, ఈ. సి. సభ్యులు, కమిటీ సభ్యులు అనగాని శ్రీనివాసరరావు తదితరులు ఉన్నారు. తొలుత చైర్మన్ భరత్ భూషణ్ ను శాలువాతో సత్కరించారు.

## రెండో రోజు రిజిస్ట్రేషన్ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోరుకొండలో లేఖర్ల నిరసన కార్యక్రమం..!

**జీవో నెంబర్ 396ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్..!**




కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖలో సంస్కరణల పేరుతో తీసుకువచ్చిన జీవో నెంబర్ 396ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రెండో రోజు కోరుకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖర్ల సంఘం ఆధ్వర్యంలో 'పెన్ డౌన్' (విధుల బహిష్కరణ) కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ ఆందోళన చేపట్టారు.రిజిస్ట్రేషన్ల వ్యవస్థను పీపీపీ (ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం) విధానంలో ప్రైవేటీకరించే ఆలోచనను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని దస్తావేజు లేఖర్లు, స్టాంప్ వెండర్లు మరియు డీటీపీ ఆపరేటర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

లేఖర్ల ఆందోళన -- ప్రధాన డిమాండ్లు -

ఉపాధికి విఘాతం కలుగుతుంద వాపోయారు. ఎన్నో ఏళ్లుగా ఈ వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న వేలాది మంది దస్తావేజు లేఖర్ల లైసెన్సులను పునరుద్ధరించాలని, ఈ కొత్త జీవో వల్ల వారి ఉపాధి పూర్తిగా దెబ్బతింటుందని సంఘ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.సామాన్యులపై అదనపు భారం పడుతుందన్నారు. సేవలను ప్రైవేట్ సంస్థలకు లేదా సేవా కేంద్రాలకు అప్పగించడం వల్ల రిజిస్ట్రేషన్ ఫీజులు పెరిగి, ఇళ్ల స్థలాలు, భూములు కొనుగోలు చేసే సామాన్య ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం మొండివైఖరి వీడి జీవో 396ను వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని దస్తావేజు లేఖర్ల సంఘం ప్రతినిధులు స్పష్టం చేశారు. అనంతరం స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులకు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ పెన్ డౌన్ నిరసన కారణంగా కోరుకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ల తయారీ రెండో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తిగా నిలిచిపోవడంతో కార్యాలయానికి వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ దస్తావేజు లేఖర్ల సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు మరియు స్టాంప్ వెండర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పేదపాటి భీమరాజు (అధ్యక్షులు) కోట వెంకట సాయి చక్రధర్ (ఉపాధ్యక్షులు) కాకర్లపూడి వెంకట సూర్యనారాయణ రాజుయేడిద వెంకట సత్య రామకృష్ణజాజుల శ్రీనివాసరావు(రాజా) మాదేపల్లి వీరభద్రంఅనదాసు శ్రీనివాసుశ్రీపాద వెంకటేశ్వరరావుబలబద్రుని సాయి ప్రసాద్పెదిరెడ్ల జగదీష్మంచాల కృపానందంపుణ్యమూర్తుల వెంకట నరసింహారావుఅడబాల సూర్యనారాయణమూర్తిమేడిపూడి గంగాధర్వెలిసి రాజుపడాల నాగేశ్వరరావునేతల ధనరాజునందూరి శ్రీనివాస్ప్రగల్లపాటి సోమరాజుశివ దంగేటి తదితరులు పాల్గొన్నారు.

## వివాదాస్పదంగా అధికారిణి తీరు ఫ్రెండ్లీ పోలీసింగ్ కు తూట్లు

**- బాధితులకు దక్కని భరోసా**

ఖమ్మం, నేటి శుభోదయ ::: దశాబ్దాలుగా నగరంలోనే పాతుకు పోయిన వైనం ఇప్పుడు ఆలస్యంగా వెలుగులోకి వస్తోంది. సంక్షేమ సంఘ సభ్యురాలి పేరుతో పెత్తనం ఇప్పుడు వివాదాస్పదంగా మారుతోంది అధికారిణి తీరు. తెలంగాణ పోలీస్ శాఖకు దేశంలోనే మంచి పేరు ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్ల నుండి ప్రజలతో పోలీసు వ్యవస్థ స్నేహపూర్వక వైఖరి అవలంబిస్తూనే ఉంది. ఇటీవల కాలంలో కొన్ని రక్షకభట్ట నిలయాలలో పరిస్థితులు భిన్నంగా మారాయి. బాధితులకు భరోసా కల్పించవలసిన రక్షకభట నిలయాలలో కొంతమంది సిబ్బంది పనితీరు నిత్యం వివాదాస్పదంగా మారుతుంది. తాజాగా ఖమ్మం నగరంలోని అర్బన్ ప్రాంతానికి చెందిన ఓ రక్షకబట నిలయంలో పనిచేసే అధికారిణి విపరీత ప్రవర్తన ఫిర్యాదు దారులకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందనే ఆరోపణలు సర్వత్ర వినబడుతున్నాయి. పోలీస్ స్టేషన్లో రిసెప్షన్ కౌంటర్ పక్కన కూర్చొని ప్రతి ఫిర్యాదుదారుడిని లెక్కలేని విధంగా మాట్లాడడం కనీస గౌరవం కూడా లేకుండా వ్యవహరించడం పరిపాటిగా మారిందనే విమర్శలు వినబడుతున్నాయి. తాజాగా జరిగిన ఓ ఘటంతో ఫిర్యాదారుడు తీవ్ర మనస్థాపానికి గురైనట్లు తెలుస్తుంది. ఫిర్యాదు చేయటానికి వచ్చిన అతనితో దురుసుగా ప్రవర్తించడంతో మనస్థాపానికి గురయ్యాడు. దీంతో తోటి పోలీసు సిబ్బంది ఫిర్యాదుదారుడిని సముదాయించి ఫిర్యాదును తీసుకోవడం జరిగింది. దశాబ్దాలుగా నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లో పనిచేస్తుండటంతో ఆ అధికారిణి విపరీత పోకడలకు అంతేలేకుండా పోయిందనే విమర్శలు వినపడుతున్నాయి. సంక్షేమ సంఘం సభ్యురాలుగా పనిచేస్తుండటంతో జిల్లా దాటి బయటికి పోకుండా నగరంలోనే పాతుకుపోయిందని సొంత శాఖలోని వారే గుసగుసలాడుతున్నారు. గత కొంతకాలంగా సదరు అధికారిణి వింత పోకడల పట్ల శాఖలోని తోటి ఉద్యోగులు కూడా ఆక్షేపిస్తున్నారు. సదరు అధికారిణి మానసిక స్థితిపై కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇకనైనా ఉన్నతాధికారులు సదరు అధికారిణి వ్యవహార శైలిపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి.

## దక్షిణ వైసీపీలోకి 100 మంది జనసేన కుటుంబాలు..!!

**- కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించినా మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి**



( నేటి శుభోదయ జులై : 08 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) దక్షిణ నియోజకవర్గం 30 వ వార్డు నుండి జనసేన పార్టీకి చెందిన 100మంది కుటుంబాలు వైఎస్సార్సీపీలోకి చేరారు ఆవార్డు వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు దశమంతుల మాణిక్యాలరావు ఆధ్వర్యంలో వార్డు ఎస్సీ సెల్ అధ్యక్షురాలు దశమంతుల సంతోషి నిర్వహణలో వారంతా పార్టీలో చేరారు.

మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ సమక్షంలో చేరిన జనసేన పార్టీకి చెందిన వారందరికీ వైఎస్ఆర్సిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వాసుపల్లి గణేష కుమార్ మాట్లాడుతూ ప్రశ్నిస్తానని చంద్రబాబుతో జతకట్టిన పవన్ కళ్యాణ్ కు రోజు రోజుకి చుక్కెదరవుతుందన్నారు. ఆయన గ్రాఫ్ దిగజారి పోతున్న ఇప్పటికీ చంద్రబాబు బందీ లోనే ఉన్నాడని ఆరోపించారు. కనీసం పవన్ కళ్యాణ్ తో నడిచిన నేతలకు గానీ కార్యకర్తలకు గానీ ఎ లటువంటి భరోసా కల్పించలేకపోయాడన్నారు.

చివరికి వారి ఉన్న ప్రాంతాన్ని కూడా వారు ఏమీ చేయలేకపోతున్నాం అన్న బాధతో మళ్ళీ అభివృద్ధి సంక్షేమం కోసం వైఎస్సార్సీపీలోకి చేరారన్నారు నేడు పార్టీలో జాయిన్ అయినా కోడిపందాలు వీధికి చెందిన వారి ప్రాంతంలో ద్విచక్ర వాహనం వెళ్లడానికి కూడా కష్టంగా ఉండేది అన్నారు.వాసుపల్లి హయంలోనే వారి ప్రాంతంలో రోడ్లను విస్తరించి నేడు అంబులెన్సులు కూడా వెళ్లే మార్గాన్ని కల్పించానని గుర్తు చేశారు జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో దక్షిణ నియోజకవర్గ అభివృద్ధి జరిగిందన్నారు. మళ్లీ అటువంటి అభివృద్ధిని కోరుకుని వైయస్ఆర్సీపీకి తిరిగి చేరుతున్నారని వాసుపల్లి స్పష్టం చేశారు.

ఇక ఓటు వేసిన యువతకు, మహిళలకు, అన్ని వర్గాల ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలతో మోసం చేశారని వాసుపల్లి ధ్వజమెత్తారు.

చివరికి ప్రజలకు కష్టం వచ్చినా కనిపించని నేతలను గెలిపించుకున్నందుకు ప్రజలు సిగ్గు పడుతున్నారన్నారు. చంద్రబాబు లోకేష్ పవన్ కళ్యాణ్ లకు జనాలు చీకొట్టే రోజులు దగ్గర పడ్డాయన్నారు.

సనాతన ధర్మం పేరిట కుల మతాలను వారిగా విడగొట్టి ప్రజలను రెచ్చగొట్టడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలు, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.వైయస్సార్సీపి అధికారంలోకి వస్తేనే ప్రజలకు మంచి రోజులు వస్తాయని వాసుపల్లి అన్నారు. జగన్మోహన్ రెడ్డి పేరు, ఆయనపై ప్రజలు చూపుతున్న అభిమానాన్ని చూసి తట్టుకోలేక తప్పుడు కేసులు బనాయించి చంద్రబాబు చేస్తున్న కుతంత్ర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు.

కార్యక్రమంలో స్టేట్ ఆర్టిఐ ప్రెసిడెంట్ దశమంతులు చిన్ని,స్టేట్ బీసీ సెల్ సెక్రటరీ లంద రమణ,జిల్లా ఆర్టిఏ ప్రెసిడెంట్ వడ్డది దిలీప్ ,జిల్లా మహిళా విభాగం నాయాకులు దశమంతులు రామలక్ష్మి, జిలా సెల్ ఉపాధ్యక్షులు కోనశంకర్, సౌత్ యూత్ ప్రెసిడెంట్ తాడి రవితేజ, సౌత్ అనుబంధ సంఘాల ప్రెసిడెంట్ సువార్త రాజు, లీలా కృష్ణ, వాసుపల్లి బంగారమ్మ,ఆకుల శ్యామ్, వి.టి. కృష్ణ, సూరిని రాము, ముత్తబత్తుల రమేష్,ఏరినమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పందిరి మామిడి నీరా ప్రాజెక్ట్ యూనిట్‌ను పరిశీలించిన మంత్రి కొల్లు రవీంద్ర

**-సీఎం చంద్రబాబు నాయకత్వంలో గీత కార్మికుల అభ్యున్నతే లక్ష్యంగా నీరా ప్రాజెక్ట్ అమలు**

**-గీత వృత్తికి ఆధునిక రూపం తీసుకొస్తున్న కూటమి ప్రభుత్వం-రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు**



పందిరి మామిడి, జూలై 7 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) గీత కార్మికుల జీవనోపాధిని మెరుగుపరచడం, సంప్రదాయ గీత వృత్తికి ఆధునిక రూపం కల్పించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న నీరా ప్రాజెక్ట్ భవిష్యత్తులో గీత కార్మికుల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకువస్తుందని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళవారం అల్లూరిసీతారామరాజు జిల్లా పందిరిమామిడి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర , రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి , పోలవరం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, గౌడ కార్పొరేషన్ చైర్మన్ కృష్ణాజిల్లా తెదేపా అధ్యక్షులు శవీరంకి గురుమూర్తి, రాష్ట్ర గౌడ మరియు శెట్టిబలిజ కార్పొరేషన్ల డైరెక్టర్లు మరియు అధికారులతో కలిసి అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలంలోని పందిరి మామిడి ప్రాంతంలో ఏర్పాటు చేసిన నీరా ప్రాజెక్ట్ యూనిట్‌ను పరిశీలించారు. యూనిట్‌లో నీరా సేకరణ, ప్రాసెసింగ్, నిల్వ విధానాలను పరిశీలించి అధికారులతో వివరాలు తెలుసుకున్నారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ తాటి, ఈత చెట్ల నుంచి లభించే సహజసిద్ధమైన, ఆల్కహాల్ రహిత ఆరోగ్య పానీయం నీరాకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తోందన్నారు. గీత వృత్తిలో ఆధునిక సాంకేతికతను ప్రవేశపెట్టి, ఆధునిక పనిముట్ల వినియోగంతో కార్మికుల శ్రమను తగ్గిస్తూ ఆదాయాన్ని పెంచే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆదరణ-3 పథకం కింద టాడీ టాపర్స్‌కు టీవీఎస్ మోపెడ్‌లు, ఆధునిక పరికరాలు అందజేయడానికి ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసిందన్నారు. నీరా సేకరణ, ప్రాసెసింగ్, నిల్వ కోసం అత్యాధునిక యూనిట్లు ఏర్పాటు చేయడంతో పాటు గీత కార్మికులకు స్వయం ఉపాధి అవకాశాలను విస్తరిస్తున్నట్లు పేర్కొన్నారు. నీరాతో పాటు తాటి బెల్లం, పామ్ హనీ, పామ్ షుగర్ వంటి విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీకి ప్రోత్సాహం అందిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. అలాగే పర్యాటక ప్రాంతాలు, ప్రధాన నగరాల్లో నీరా కేఫ్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విజయవంతంగా అమలవుతున్న నమూనాలను అధ్యయనం చేసి ఆంధ్రప్రదేశ్‌లో మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, గీత కార్మికులకు ప్రమాద బీమా, సంక్షేమ పథకాలు, ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వివరించారు.సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సంప్రదాయ గీత వృత్తికి ఆధునిక రూపం తీసుకువచ్చి యువతను ఆకర్షించడంతో పాటు గీత కార్మికుల ఆదాయాన్ని పెంచి వారి కుటుంబాలకు ఆర్థిక స్థిరత్వాన్ని కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్లు శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్, మట్ట మంగరాజు, నారాయణ గౌడ్, వై లక్ష్మి శైలజ గౌడ్,బడుగు శ్రీకాంత్ గౌడ్,తుమ్మల చంగయ్య మట్టా ప్రకాష్ గౌడ్, పామర్తి వెంకటరామయ్య గౌడ్, వరమహాలక్ష్మి గౌడ్, ఇందిరా ప్రియదర్శిని, వెలగాన సూర్యారావు భాస్కర్ గౌడ్, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్లు గీత కులాల నాయకులు పాల్గొన్నారు

# ఈ వారం రోజులు యుద్ధప్రాతిపదికన ఎస్,ఐ,ఆర్ ప్రక్రియను నిర్వహించారు

**విస్తృత ప్రచారంతో ఈఎఫ్‌ల సేకరణ వేగవంతం చేయాలి**

**: జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్**



( నేటి శుభోదయ జులై :08 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) విశాఖపట్నం, జూలై 7: ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు మిగిలిన వారం రోజులు యుద్ధప్రాతిపదికన పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారితో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్వోలు), అదనపు ఈఆర్వోలు, సహాయ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు (ఏఈఆర్వోలు), స్పెషల్ ఆఫీసర్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జూలై 11, 12 తేదీల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించి ఇంటింటికీ వెళ్లి ఈఎఫ్‌ల పంపిణీ, సేకరణ చేపట్టాలని ఆదేశించారు. ఇంకా ఈఎఫ్‌లు అందని ప్రతి ఓటరికి ఫారాలు అందించి, పూర్తిచేయించి వెంటనే తిరిగి సేకరించాలని సూచించారు.ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేలా జిల్లా వ్యాప్తంగా హోర్డింగులు ఏర్పాటు చేయాలని, సినిమా థియేటర్లలో స్లైడ్లు ప్రదర్శించాలని, సోషల్ మీడియా, ప్రధాన మీడియా, ఆటో మైకుల ద్వారా ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. జూలై 14 వరకు అవగాహన కార్యక్రమాలు, ఈఎఫ్‌ల సేకరణ ప్రక్రియ నిరంతరంగా కొనసాగాలని సూచించారు.అన్ని ఈఆర్వోలు తమ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ సంస్థలు, గేటెడ్ కమ్యూనిటీలు, ప్రముఖులు నివసించే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ఈఎఫ్‌ల సేకరణ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఫోన్ నంబర్ల ఆధారంగా ఆచూకీ లభించని ఓటర్ల వివరాలను సేకరించి, అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రతి స్పెషల్ ఆఫీసర్ ఈ వారం కనీసం మూడు పోలింగ్ కేంద్రాలను తప్పనిసరిగా సందర్శించాలని, ఈఆర్వోలు పోలింగ్ స్టేషన్ వారీగా పురోగతిని ప్రతిరోజూ సమీక్షించాలని కలెక్టర్ తెలిపారు. ఓటర్ల సందేహాల నివృత్తి కోసం కలెక్టరేట్‌లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు గేటెడ్ కమ్యూనిటీలు, ఇతర ప్రాధాన్యత కలిగిన ప్రాంతాల్లో అదనపు హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

### నేడు కలెక్టరేట్, జీవీఎంసీలో ప్రత్యేక శిబిరాలు

బుధవారం కలెక్టరేట్, జీవీఎంసీ కార్యాలయాల్లో ప్రత్యేక ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌లు, శిబిరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కోర్టు కాంప్లెక్స్, వీఎంఆర్డీఏ తదితర ప్రజా రద్దీ ప్రాంతాల్లో కూడా ప్రత్యేక ప్రచార శిబిరాలు నిర్వహించాలని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రతి దశను పారదర్శకంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి, జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా ముగించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# ఆరు నెలల్లో అగ్రి గోల్డ్ బాధితులకు సంపూర్ణ న్యాయం..!!

**వైసీపీ పాలనలో అగ్రిగోల్డ్ ఆస్తుల పత్రాలు ధ్వంసం భూముల రికార్డులు నాశనం చేశారు**

**సీఐడీ దగ్గరున్న హార్డ్ డిస్క్ లు సైతం మాయం**

**అగ్రిగోల్డ్ వల్ల నష్టపోయిన ప్రతి ఒక్క బాధితుడికి అండగా ఉంటాం. ఆస్తుల పరిరక్షణకు జియో ట్యాగింగ్.. ప్రతి 15 రోజులకోసారి మంత్రుల కమిటీ సమీక్ష.. అగ్రిగోల్డ్ సమస్యపై మంత్రుల సబ్ కమిటీ భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్**

కమిటీ భేటీ జరిగింది.హోంశాఖ మంత్రి అనిత రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ అనగాని సత్యప్రసాద్ వైద్యారోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యప్రసాద్ (వీడియో కాన్ఫరెన్స్ ద్వారా) గార్లతో కలిసి శ్రీ మనోహర్ అగ్రిగోల్డ్ సమస్యలపై చర్చించారు. ప్రస్తుత కేసు పరిస్థితి, ఆస్తుల వేలం, ఇంకా ఎంత మంది బాధితులకు చెల్లింపులు జరగాలి, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లే అంశాలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రుల బృందానికి తెలియజేశారు. భేటీ అనంతరం శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మీడియాతో మాట్లాడుతూ "ఎన్నికల సమయంలో అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకునేలా ముందుకు వెళ్తున్నాం. న్యాయపరమైన అంశాలు, చట్టం పరిధిలోని విషయాలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకొని, ప్రతి బాధితుడికీ సొమ్ములు తిరిగి చెల్లించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. గత ప్రభుత్వంలో డిపాజిటర్లకు ఇచ్చిన రూ.882 కోట్లలో కూడా వైసీపీ నాయకులు తప్పుడు పేర్లతో స్వాహా చేయాలని చూశారు. నిజమైన లబ్ధిదారులకు డబ్బులు చేరకుండా, దొంగ అకౌంట్లతో డిపాజిటర్ల సొమ్ము దిగమింగాలని చూశారు. వైసీపీ ప్రభుత్వం అయిదేళ్ల హయాంలో డిపాజిటర్లంతా డబ్బులు వస్తాయని ఆశగా ఎదురు చూసి విసిగిపోయారు. 12 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న అగ్రిగోల్డ్ లబ్ధిదారులందరికీ తగిన న్యాయం చేస్తాం. ఈ రోజు ప్రభుత్వం నుంచి స్పష్టమైన నిర్ణయం తీసుకున్నాం. వచ్చే ఆరు నెలల్లో డిపాజిటర్లందరికీ న్యాయం చేసేలా ముందుకు వెళ్తాం.

### జియో ట్యాగింగ్ ద్వారా ఆస్తుల రక్షణ

అగ్రిగోల్డ్ డిపాజిటర్లు ఆరు రాష్ట్రాల్లో ఉంటే, అత్యధికంగా



( నేటి శుభోదయ జులై : 08 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) అగ్రిగోల్డ్ వల్ల నష్టపోయిన ప్రతి బాధితుడికి న్యాయం జరగాలి. వచ్చే ఆరు నెలల్లో ఓ ప్రణాళిక ప్రకారం న్యాయపరమైన అన్ని అంశాలను పరిష్కరించుకొని డిపాజిటర్ల డబ్బులు తిరిగి చెల్లించేలా ముందుకు వెళ్తున్నాం. అగ్రిగోల్డ్ సమస్యల పరిష్కారానికి ఓ ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ చొరవ తీసుకున్నారు. కోర్టు ఆదేశాలను అనుసరించి, వచ్చే ఆరు నెలల్లో అగ్రిగోల్డ్ ఆస్తులను అమ్మి డిపాజిటర్లందరికీ న్యాయం చేస్తామని అగ్రిగోల్డ్ పై క్యాబినెట్ మంత్రుల సబ్ కమిటీ సభ్యులు, రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖామాత్యులు, జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ చెప్పారు. మంగళవారం సచివాలయంలో అగ్రిగోల్డ్ సమస్య పరిష్కారం కోసం నియమించిన మంత్రుల క్యాబినెట్ సబ్ ప్రభుత్వంలో డిపాజిటర్ల వేదనను పట్టించుకోలేదు. గత వైసీపీ ప్రభుత్వం న్యాయపరమైన చిక్కులను మరింత జటిలం చేసింది. అగ్రిగోల్డ్ లో ఎందరో బాధితులు.. బిడ్డల పెళ్లిళ్లు, చదువులు ఇతర అవసరాల కోసం డిపాజిట్ చేసిన సొమ్ములకు వైసీపీ పాలకులు సమాధానం చెప్పలేదు.

### అగ్రిగోల్డ్ ముసుగులో వైసీపీ భారీ అవినీతి

అగ్రిగోల్డ్ ఆస్తులను గత వైసీపీ ప్రభుత్వం పరిరక్షించడం మాట దేవుడెరుగు... కనీసం ఆస్తుల పత్రాలను కూడా రక్షించలేదు. ఆస్తుల గుర్తింపు, సర్వే నంబర్ల నిర్ధరణ కూడా చేయలేదు. వైసీపీ ప్రభుత్వశీ 5 సంవత్సరాల్లో అగ్రిగోల్డ్ భూముల రికార్డులన్నీ ధ్వంసం చేశారు. ఆఖరికి సీఐడీ అధికారుల వద్ద ఉన్న హార్డ్ డిస్కులను కూడా మాయం చేశారు. ఆస్తులపై వైసీపీ పెద్దలు పెద్ద అవినీతి కుంభకోణం చేశారు.

ఆంధ్రప్రదేశ్ లోనే ఉన్నారు. 11.57 లక్షల మంది డిపాజిటర్లకు అతి త్వరలోనే సమస్యకు పరిష్కారం లభిస్తుంది. అన్ని శాఖలను సమన్వయం చేసుకొని, తగిన విధంగా ముందుకు వెళ్లేలా తగిన ప్రణాళికను రూపొందించాం. రాష్ట్రంలోని డిపాజిటర్లకు రూ.3,944 కోట్లు రావాల్సి ఉంది. దీంతోపాటు సీఐడీ దర్యాప్తులో రూ.2 వేల కోట్లకు సంబంధించిన బాండ్లు ఏజెంట్ల వద్ద ఉండిపోయినట్లు తేలింది. 30 రోజుల లోపు వారి వద్ద ఉన్న బాండ్లను స్వాధీనం చేసుకుంటాం. మొత్తం అగ్రిగోల్డ్ కు 8 రాష్ట్రాల్లో కలిపి 23,599 ఎకరాల భూములున్నట్లు గుర్తించాం. వీటిని సంరక్షించేలా గౌరవ రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ సత్యప్రసాద్ భూములకు జియో ట్యాగింగ్ చేసేలా ఆదేశాలు ఇస్తారు. ఈ ఆస్తులను పరిరక్షించి, కోర్టుల ద్వారా వేలం వేసి డిపాజిటర్లకు తగిన న్యాయం చేస్తాం.

## ఆకాశంలో అద్భుతం.. దశాబ్దాల తర్వాత 'మైక్రో బ్లూ మూన్'



వాషింగ్టన్ : ఆకాశంలో అరుదైన, అత్యంత ఆకర్షణీయమైన ఖగోళ వింత ఆవిష్కృతం కానుంది. ఒకే రోజున అటు 'బ్లూ మూన్'గా, ఇటు 'మైక్రో మూన్'గా చంద్రుడు కనిపించనున్నాడు. ఈ రెండు విభిన్న ఖగోళ విశేషాలు ఒకేసారి కలిసి రావడం దశాబ్దాలకు ఒకసారి మాత్రమే జరిగే అరుదైన విషయమని అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ 'నాసా'-(ఎన్ఎఎస్ఎ) వెల్లడించింది. ఈ అద్భుత దృశ్యం భారతదేశంలోనూ స్పష్టంగా కనిపించనుందని తెలిపింది. సాధారణంగా ఒకే క్యాలెండర్ నెలలో రెండు పౌర్ణమిలు వస్తే, అందులో రెండో పౌర్ణమి నాటి చంద్రుడిని 'బ్లూ మూన్' అని పిలుస్తారు. క్యాలెండర్ ప్రకారం ఇది ప్రతి రెండు మూడు సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. మే 1వ తేదీన మొదటి పౌర్ణమి రాగా, మే 31 రెండో పౌర్ణమి రావడంతో దీనికి బ్లూ మూన్ అని పేరొచ్చింది. అయితే, 'బ్లూమూన్ ' ఉన్నంత మాత్రాన చంద్రుడు నీలం రంగులోకి మారిపోడు. ఎప్పటిలాగే తెల్లగా, ప్రకాశవంతంగానే కనిపించనుంది. ఈ బ్లూ మూన్‌కు 'మైక్రో మూన్' విశేషం కూడా తోడవ్వడమే నేటి ప్రత్యేకత. చంద్రుడు భూమి చుట్టూ తిరిగే క్రమంలో భూమికి అత్యంత దూరంలో ఉండే బిందువు (అపోజీ) వద్దకు వచ్చినప్పుడు పౌర్ణమి సంభవిస్తే దానిని మైక్రోమూన్ అంటారు. దీనివల్ల చంద్రుడు సాధారణ పౌర్ణమి నాటి పరిమాణం కంటే దాదాపు 14 శాతం చిన్నదిగా, 30 శాతం తక్కువ కాంతితో కనిపిస్తాడు. భారతదేశంలో మే 31 సాయంత్రం వేళల్లో ఈ అరుదైన మైక్రో బ్లూ మూన్‌ను ప్రజలు వీక్షించవచ్చు. అయితే, కొన్ని ప్రాంతాల్లో రుతుపవనాల ప్రభావం వల్ల ఆకాశంలో మేఘాలు కమ్ముకుంటే మాత్రం ఆటంకం కలగవచ్చు. దశాబ్దాల తర్వాత వస్తున్న ఈ ఖగోళ సుందర దృశ్యాన్ని వీక్షించేందుకు శాస్త్రవేత్తలు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.

## ఫస్ట్ టైమ్ ప్రజల్లోకి విజయ్.. తిరుచ్చిలో పర్యటన



చెన్నై: తిరుచ్చి ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపేందుకు సీఎం విజయ్ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఇందు కోసం తిరుచ్చి తూర్పు నియోజకవర్గం పరిధిలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. వివరాలు.. సీఎం విజయ్ చెన్నై పెరంబూరు, తిరుచ్చి తూర్పు నియోజకవర్గాలలో పోటీ చేసిన విషయం తెలిసిందే. తిరుచ్చి తూర్పు నియోజకవర్గానికి ఆయన రాజీనామా చేశారు. సీఎంగా బాధ్యతలు చేపట్టడం, మంత్రి వర్గం విస్తరణ, వాగ్దానాల అమలు, ఢిల్లీ పర్యటన అంటూ బిజీగా ఉన్న విజయ్ ఎట్టకేలకు తిరుచ్చి తూర్పు నియోజకవర్గ ప్రజలను కలిసేందుకు నిర్ణయించారు. ఇందుకోసం సోమవారం సాయంత్రం 4 గంటలకు బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తున్నారు. విజయ్ సీఎంగా బాధ్యలు చేపట్టినానంతరం ప్రజలలోకి ప్రథమంగా వస్తున్నారు. చెన్నై నుంచి తిరుచ్చికి విజయ్ విమానంలో వెళ్లారు. తిరుచ్చి విమానాశ్రయం టెర్మినల్ నుండి తన సొంత, ప్రత్యేక వాహనంలో (ఓపెన్ వ్యాన్)లో బయలుదేరుతారు. తిరుచ్చి--పుదుక్కోట్టై రోడ్డులోని టీవీఎస్ టోల్ గేట్, ఓల్డ్ డెయిరీ ఫామ్ ,మిల్క్ స్టేషన్ మీదుగా ప్రయాణించి సెయింట్ జోసెఫ్ కళాశాల మైదానానికి చేరుకుంటారు. ఆయన ఓపెన్ వ్యాన్‌లో నిలబడి ప్రజలకు , కార్యరర్తలకు చేతులెత్తి ధన్యవాదాలు తెలుపుతూ, అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన భారీ సభలో ప్రసంగిస్తారు. ఈ పర్యటన ముగిసిన తర్వాత ఆయన తమిళనాడులోని ఇతర జిల్లాలలో కూడా పర్యటించి ప్రజలకు కృతజ్ఞతలు తెలపనున్నారని సమాచారం.

## బెంగాల్‌లో మరో సంచలనం..
## మమత వార్నింగ్ ఆడియో లీక్



కోల్‌కత్తా: పశ్చిమ బెంగాల్ రాజకీయ పరిస్థితులు ఒక్కసారిగా ఆందోళనకరంగా మారాయి. తృణమూల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీపై దాడి నేపథ్యంలో పశ్చిమబెంగాల్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రజలు రాళ్లు విసరడం, శారీరకంగా దాడి చేయడం వల్ల అభిషేక్ తీవ్రంగా గాయపడ్డారు. ఈ దాడిపై మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ క్రమంలో కోల్‌కతాలోని ఓ ప్రముఖ ప్రైవేటు ఆస్పత్రి సీఈవోకు ఆమె వార్నింగ్ ఇస్తున్న ఆడియో బయటకు వచ్చింది. దీంతో, ఇది కాస్త రాజకీయ దుమారం రేపింది. అభిషేక్ బెనర్జీపై సోనార్‌పుర్‌లో దాడి అనంతరం.. ఆయనను చికిత్స కోసం బెల్ వ్యూ ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ బెల్ వ్యూ ఆసుపత్రి సీఈవో ప్రదీప్ టాండన్‌ను హెచ్చరిస్తున్న ఆడియో బయటకు వచ్చింది. 'టాండన్ మీరు తప్పుచేశారు. మేము మీకు చేసిన సాయాన్ని గుర్తుచేసుకోండి. దేవుడు మిమ్మల్ని క్షమించడు. మీ అహంకారాన్ని గుర్తుంచుకుంటాం. మీరు తప్పుదోవ పట్టిస్తున్నారు. ఆస్పత్రిని నడుపుతున్నారు. ఇప్పుడు బీజేపీ అధికారంలో ఉంది. తర్వాత వాళ్లు అధికారం కోల్పోతే.. మేం చేయాల్సింది చేస్తాం' అని ఆడియోలో ఉంది. అయితే, అభిషేక్ పరిస్థితి తీవ్రంగా ఉన్నప్పటికీ.. డిశ్చార్జ్ చేయాలంటూ బీజేపీ నాయకులు, ఓ సీనియర్ పోలీసు అధికారి ఆస్పత్రిపై ఒత్తిడి తెచ్చారని మమత ఆరోపించారు. తన మేనల్లుడికి ఏమైనా జరిగితే ఆసుపత్రిదే బాధ్యత అని మండిపడ్డారు. కాగా, ప్రస్తుతం అభిషేక్ బెనర్జీకి ఇంట్లోనే చికిత్స అందిస్తున్నట్లు మమత తెలిపారు. కాగా.. ఈ దాడికి సంబంధించి పోలీసులు ఐదుగురిని అరెస్టు చేశారు. ఇదిలా ఉండగా.. సోనార్‌పుర్‌లో అభిషేక్ బెనర్జీపై జరిగిన దాడి తర్వాత ఆయన ఛాతీలో రక్తపు గడ్డలు ఏర్పడ్డాయని మమత తెలిపారు. అభిషేక్‌కు హెల్మెట్ పెట్టకపోయి ఉంటే ఆయన చనిపోయి ఉండేవాడని ఆరోపించారు. ప్రజలు రాళ్లు విసరడం, శారీరకంగా దాడి చేయడం వల్ల తన మేనల్లుడి ఛాతీ, పక్కటెముకల ప్రాంతంలో గాయాలయ్యాయని పేర్కొన్నారు. అభిషేక్‌కు సరైన చికిత్స అందించకుండా ఉండేందుకు ఆసుపత్రులకు పైనుంచి ఒత్తిడి ఉందని విమర్శించారు. అలాగే, అభిషేక్ సోనార్‌పుర్ పర్యటన గురించి పోలీసులకు ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ, వారు ఎందుకు తగిన భద్రత ఏర్పాట్లు కల్పించలేకపోయారని ప్రశ్నించారు. హింసను సృష్టించేందుకే బీజేపీ బయటి వ్యక్తులను రప్పించిందని ఆరోపించారు. బీజేపీ చట్ట ప్రకారం పనిచేయాలని కోరారు. ఆస్పత్రికి వచ్చినవారిలో ఎవరికి చికిత్స చేయాలి? ఎవరికి చేయకూడదు? అనే దానికి బీజేపీ నుంచి అనుమతి కావాలని మండిపడ్డారు. అంత అమానవీయంగా బీజేపీ తయారయ్యిందని ఫైర్ అయ్యారు.

## ఘోర రోడ్డు ప్రమాదం.. ఆరుగురు కూలీల దుర్మరణం



బెంగళూరు: కర్ణాటక రాష్ట్రంలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. చిక్కబళ్లాపూర్ జిల్లా బాగేపల్లి టౌన్ సమీపంలోని జాతీయ రహదారి 44పై జరిగిన ఈ ప్రమాదంలో ఆరుగురు వలస కూలీలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాధితులు బాగేపల్లి టౌన్ శివారులోని గంగోత్రి పెట్రోల్ బంక్ సమీపంలో తమ విధులు ముగించుకుని ఆటోలో ఇంటికి తిరిగి వస్తుండగా, వేగంగా వచ్చిన ఒక ట్రక్కు వారి ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు ఆటోలో ప్రయాణిస్తున్న ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ఆటోను ట్రక్కు బలంగా ఢీకొట్టడంతో పెద్ద శబ్దం వచ్చింది. దీంతో స్థానికులు, వాహనదారులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన స్థానికులు క్షతగాత్రులను అత్యవసర చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

# వైద్యం హక్కా? వ్యాపారమా?



'ఒక దేశం గొప్పదనాన్ని అంచనా వేయాలంటే అక్కడి ప్రజల ఆరోగ్య పరిస్థితిని చూడాలి- అని ప్రపంచ ఆరోగ్య సంస్థ వ్యవస్థాపకుల్లో ఒకరైన బ్రాక్ చిషోల్మ్ అంటారు. ఈ వ్యాఖ్య నేటి భారతదేశ పరిస్థితికి అద్దం పడుతుంది. ఆరోగ్యమే మహాభాగ్యం అన్నది పెద్దలు చెప్పిన మాట. నేడు సంపూర్ణ ఆరోగ్యం పేదలకు అందని ద్రాక్షగా మారింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు వుండవు. తగినంత మంది వైద్యులు వుండరు. పరికరాలు, తగిన వసతులూ అందుబాటులో వుండవు. గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నా వసతులు వుండవు. ఫలితంగా ప్రజలు ప్రైవేటు ఆసుపత్రుల వైపు పరుగులు తీయాల్సి వస్తోంది. 'వైద్యో నారాయణ- అంటారు గానీ, ఇక్కడి వైద్యం ఒక సేవగా కాకుండా వ్యాపారంగా మారడంతో... సామాన్యుడి జీవితం దుర్భరమవుతోంది. అనారోగ్యం ఒక మనిషిని మాత్రమే కాదు, ఒక కుటుంబాన్ని, కొన్నిసార్లు వారి భవిష్యత్తును కూడా అప్పుల ఊబిలోకి నెట్టేస్తుంది. ప్రపంచంలోని అనేక అభివృద్ధి చెందిన దేశాలు విద్య, వైద్యాన్ని ప్రాథమిక హక్కులుగా గుర్తించి, ఉచితంగా లేదా అత్యల్ప ఖర్చుతో అందిస్తున్నాయి. కానీ మన దేశంలో మాత్రం కార్పొరేట్ ఆసుపత్రుల ఆకాశహర్మ్యాలు పెరుగుతున్న కొద్దీ పేదల గుండెల్లో భయం కూడా పెరుగుతోంది. అనారోగ్యం సంభవిస్తే ప్రాణం పోతుందో, ఆస్తి పోతుందో తెలియని పరిస్థితి. దేశంలో సామాన్యుడికి వైద్యం మరింత భారంగా మారిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన 'నేషనల్ హెల్త్ అకౌంట్స్ నివేదిక- స్పష్టంగా చెబుతోంది. ప్రజలు తమ ఆరోగ్య అవసరాల కోసం సొంత జేబు నుంచి చేసే ఖర్చు 2021-22 నాటికి 39.4 శాతం వుండగా, 2022-23 నాటికి 43.4 శాతానికి పెరిగింది. ఇది కేవలం నివేదిక చెప్పిన గణాంకాలు కాదు. లక్షలాది కుటుంబాల కన్నీటి కథలు. కుటుంబంలో ఒకరికి అనారోగ్యం వస్తే- చేతిలో డబ్బులేకపోతే... బంగారం అమ్ముకోవడం, భూమి తాకట్టు పెట్టడం, అప్పుల కోసం గడపగడప తిరగడం వంటి దుస్థితులకు ఈ నివేదికే సాక్ష్యం. కోవిడ్ మహమ్మారి మనకు ఒక గొప్ప పాఠం నేర్పింది. బలమైన ప్రభుత్వ వైద్య వ్యవస్థ లేకుండా ఏ దేశమూ సురక్షితంగా ఉండలేదని ప్రపంచం గుర్తించింది. కానీ కరోనా తర్వాత ప్రజారోగ్య రంగానికి నిధులు తగ్గించడం దూరదృష్టి లోపించడమే. రోడ్లు, భవనాలు, ప్రాజెక్టులు, పరిశ్రమలు ఎంత ముఖ్యమైనవో, ప్రజల ఆరోగ్యం అంతకంటే ముఖ్యమైనది. ఆరోగ్యవంతమైన ప్రజలే దేశానికి అసలైన సంపద. అయితే, కేంద్రప్రభుత్వం ప్రజా వైద్యాన్ని క్రమంగా గాలికొదిలేయడంతో ప్రజలపై అదనపు భారం పడింది. దీంతో దేశ మొత్తం ఆరోగ్య వ్యయంలో ప్రజలు తమ సొంత నగదును అప్పు చేసైనా ఖర్చు చేసుకోవాల్సి వస్తుంది.బిఆరోగ్యశ్రీ వంటి పథకాలు ఉన్నప్పటికీ, ప్రైవేట్ ఆసుపత్రులు వాటిని సరిగ్గా అమలు చేయకపోవడం, లేదా బిల్లుల చెల్లింపుల్లో జాప్యం వంటి సమస్యల వల్ల పేదలకు పూర్తిస్థాయిలో లబ్ధి చేకూరడం లేదు. బి వైద్యం ఎవరి దయాదాక్షిణ్యాలపైనో ఆధారపడే సంక్షేమ పథకం కాదు; ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు. ప్రజల ఆరోగ్యాన్ని కార్పొరేట్లకు అప్పగించిన పాలకులు, ఎంత గొప్ప అభివృద్ధి కథలు చెప్పుకున్నా... అది అసంపూర్ణమే. దేశ భవిష్యత్తు కాంక్రీట్ నిర్మాణాల్లో కాదు, ఆరోగ్యవంతమైన పౌరులలో ఉంటుంది. బడ్జెట్‌లో వైద్యానికి ఖర్చు పెట్టడం వ్యయం కాదు; అది భవిష్యత్తుపై పెట్టుబడి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడలేని అభివృద్ధి, అభివృద్ధే కాదు. గర్భిణీలను డోలీల్లో మోసుకుంటూ వాగులు దాటి ఆసుపత్రులకు తీసుకెళ్లాల్సిన దుస్థితి నేటికీ కొనసాగుతుందంటే, అది కేవలం పరిపాలనా వైఫల్యం కాదు; ప్రజల పట్ల పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం. అంతేకాదు, వైద్య విద్య సైతం పేదలకు అందుబాటులోకి రావాలి. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందాలి. ప్రభుత్వ ఆసుపత్రులు కార్పొరేట్ ఆసుపత్రులకు ప్రత్యామ్నాయంగా నిలబడాలి. నేడు దేశం అడుగుతున్న ప్రశ్న ఒక్కటే --- వైద్యం హక్కా? వ్యాపారమా? అని. ఈ ప్రశ్నకు పాలకులు సమాధానం చెప్పాల్సిన సమయం వచ్చింది. ప్రజల జేబులు కాదు, ప్రభుత్వ విధానాలే ఆరోగ్య భారాన్ని మోయాలి. అదే నిజమైన సంక్షేమ రాజ్యం. 'నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు' అనుకునే జనం... 'నేను పోత బిడ్డో సర్కారు దవాఖానకు' అనే పరిస్థితి రావాలి. అదే ప్రజాస్వామ్యానికి ప్రాణం.

# 6-23 నెలల పిల్లల్లో పెరుగుతున్న పోషకాహార లోపం : జాతీయ ఆరోగ్య సర్వే



న్యూఢిల్లీ : భారతదేశంలో పిల్లల పోషణకు సంబంధించి జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ హెచ్ ఎఫ్ ఎస్-6) ఇటీవల వెల్లడించిన గణాంకాలు ఆందోళనకరమైన వివరాలను వెల్లడించాయి. 6 నుండి 23 నెలల వయస్సు గల పిల్లలలో కేవలం 15.3శాతం మంది మంది మాత్రమే తగినంత పోషకాహారం పొందుతున్నారని తెలిపింది. నెలల వయస్సున్న చిన్నారుల్లో పోషకాహార లోపం పెరుగుతున్నట్లు తెలిపింది. గత సంవత్సరాలతో పోలిస్తే దేశంలో పోషకాహార లోపంలో కొంత మెరుగుదల కనిపించినప్పటికీ, 6-23 నెలల వయస్సు గల పిల్లలలో గణనీయమైన సంఖ్యలో ఇప్పటికీ తగినంత ఆహారం లభించడం లేదు. ఎన్ ఎఫ్ హెచ్ ఎస్ -5లో 11శాతంగా ఉన్న 6-23 నెలల వయస్సు గల పిల్లల నిష్పత్తి, ఎన్ ఎఫ్ హెచ్ ఎస్ -6లో 15.3శాతానికి పెరిగాయని గణాంకాలు తెలిపాయి. పిల్లలకు తగినన్ని కేలరీలు అందుతున్నప్పటికీ, వారి పెరుగుదలకి అవసరమైన ప్రోటీన్లు, సూక్ష్మపోషకాలు, పోషకాలు అధికంగా ఉండే ఆహారం తగినంతగా అందడం లేదని నిపుణులు హెచ్చరించారు. కేవలం తల్లి పాలు మాత్రమే తీసుకునే ఆరు నెలల లోపు పిల్లల సంఖ్య కూడా ఎన్ ఎఫ్ హెచ్ ఎస్ -6లో 55.8 శాతానికి తగ్గినట్లు గణాంకాలు వెల్లడించాయి. ఎన్ ఎఫ్ హెచ్ ఎస్ -5లో వారి సంఖ్య 63.7 శాతంగా ఉండేది. తల్లిపాలు శిశువు ఆరోగ్యంగా ఎదగడానికి అవసరమైన పోషకాలు, యాంటీబాడీలు, మరియు హైడ్రేషన్‌ను సరైన సమతుల్యతతో అందిస్తాయి. అదే సమయంలో, అవి వారి అభివృద్ధి చెందుతున్న జీర్ణ , రోగనిరోధక వ్యవస్థలను ఇన్ఫెక్షన్లు, అలర్జీల నుండి కాపాడతాయి. కేవలం తల్లిపాలు మాత్రమే ఇచ్చే వారి సంఖ్య తగ్గడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, దీనిపై తక్షణమే జాతీయ స్థాయిలో దృష్టి సారించాల్సిన అవసరం ఉందని బ్రెస్ట్‌ఫీడింగ్ ప్రమోషన్ నెట్‌వర్క్ ఆఫ్ ఇండియా (బిపిఎన్ఐ) వ్యవస్థాపకుడు డాక్టర్ అరుణ్ గుప్తా అన్నారు. ఇది ప్రజారోగ్యం, పోషణ, బాలల హక్కులు, జాతీయ అభివృద్ధికి సంబంధించిన అంశమని ఆయన పేర్కొన్నారు. తల్లులు పిల్లలకు పాలిచ్చేలా వ్యవస్థలను పునర్నిర్మించడానికి భారతదేశం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎన్ ఎఫ్ హెచ్ ఎస్ -6 ఫలితాలు స్పష్టంగా చూపిస్తున్నాయని డాక్టర్ గుప్తా అన్నారు. అయితే ఎన్ ఎఫ్ హెచ్ ఎస్ లో తల్లిపాలతో పాటు ఘనాహారాన్ని పొందుతున్న 6--8 నెలల వయస్సు గల పిల్లల నిష్పత్తి 45.9శాతం నుండి 59.5శాతానికి పెరిగినట్లు గణాంకాలు తెలిపాయి. ఎన్ ఎఫ్ హెచ్ ఎస్ -5 (2019--21) మరియు ఎన్ ఎఫ్ హెచ్ ఎస్ -6 (2023--24) మధ్య చేసిన పోలిక ప్రకారం, పిల్లలలో పోషకాహార లోపాన్ని తగ్గించడంలో భారత్ పురోగతి సాధించినప్పటికీ.. సవాళ్లు ఇంకా గణనీయంగానే ఉన్నాయి. ఐదేళ్లలోపు పిల్లలలో వయస్సుకు తగినంత ఎత్తు లేకపోవడం(స్టంటింగ్) ప్రాబల్యం ఎన్ ఎఫ్ హెచ్ ఎస్ -5లోని 35.5 శాతం నుండి ఎన్ ఎఫ్ హెచ్ ఎస్-6లో 32.3 శాతం కి తగ్గింది. తీవ్రమైన పోషకాహార లోపానికి సూచిక అయిన 'వేస్టింగ్' (ఎత్తుకు తగినంత బరువు లేకపోవడం) 19.3 శాతం నుండి 16.3 శాతానికి తగ్గగా, తీవ్రమైన వేస్టింగ్ 7.7శాతం నుండి 5.7శాతానికి తగ్గింది. తక్కువ బరువు ఉన్న పిల్లల (వయస్సుకు తగినంత బరువు లేకపోవడం) నిష్పత్తి కూడా 32.1శాతం నుండి 29.2 శాతానికి తగ్గింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు హెచ్ ఒ) ప్రకారం, 6--24 నెలల వయస్సు పిల్లల పెరుగుదల, మెదడు అభివృద్ధికి అత్యంత కీలకమైన కాలం. అయితే ఆరు నెలల వయస్సు నుండి, కేవలం తల్లిపాలు మాత్రమే సరిపోవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పిల్లలకు రెండేళ్ల వయస్సు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు తల్లిపాలు ఇవ్వడాన్ని కొనసాగిస్తూనే, సురక్షితమైన, పోషకాలతోనిండి, వైవిధ్యభరితమైనఅనుబంధఆహారాలనుఅందించాలని సూచిస్తున్నారు.

# జెన్ - జీ గళం వినిపిస్తోందా?




భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక యువజన జనాభా కలిగిన దేశమని పాలకులు గర్వంగా చెబుతుంటారు. ' యువతే దేశానికి వెన్నెముక ', 'యువశక్తి దేశ భవిష్యత్తు', వంటి పదాలను వేదికలపై పదేపదే వినిపిస్తుంటారు. కానీ అదే యువత ఈ రోజు ఉద్యోగాల కోసం వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? విద్య పూర్తిచేసి సంవత్సరాలు గడిచినా ఉద్యోగం దొరకక నిరాశలో మగ్గుతున్న యువకులు ఎందుకు పెరుగుతున్నారు? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. ప్రస్తుతం దేశంలో జెన్-జీ (+వఅ ౖ)గా పిలవ బడుతున్న యువతరం రాజకీయంగా, సామాజి కంగా గత తరాల కంటే ఎక్కువ అవగాహన కలిగి ఉంది. సోషల్ మీడియా, డిజిటల్ వేదికల ద్వారా ప్రపంచ పరిణామాలను గమనిస్తున్న ఈ తరం కేవలం నినాదాలతో సంతృప్తి చెందడం లేదు. వారికి ఉద్యోగాలు కావాలి, నాణ్యమైన విద్య కావాలి, సమాన అవకాశాలు కావాలి, జీవన భద్రత కావాలి. కానీ పాలకుల నుంచి వినిపిస్తున్నది మాత్రం భారీ హామీలు, ప్రచార ఆర్భాటాలు, ఎన్నికల వాగ్దానాలే. గత కొన్నేళ్లుగా నిరుద్యోగం భారత యువతను వేధిస్తున్న ప్రధాన సమస్యగా మారింది. ప్రభుత్వ రంగ ఉద్యోగాల భర్తీలు తగ్గడం, ఖాళీలు ఉన్నా నియామకాలు జరగకపోవడం, పరీక్షల నిర్వహణలో జాప్యం, ప్రశ్నాపత్రాల లీకేజీలు, నియామక ప్రక్రియలలో పారదర్శకత లోపించడం వంటి అంశాలు యువతలో తీవ్ర అసంతృప్తికి కారణమవుతున్నాయి. లక్షల మంది అభ్యర్థులు ఒక ఉద్యోగానికి పోటీ పడుతున్న దృశ్యాలు దేశ అభివృద్ధి కథనానికి విరుద్ధమైన వాస్తవాన్ని చూపుతున్నాయి. ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా జరిగిన యువజన నిరసనలు ఈ అసంతృప్తికి ప్రతిబింబం. రైల్వే ఉద్యోగాలు, సైనిక నియామకాలు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలు, పరీక్షల నిర్వహణలో అవకతవకలు వంటి అంశాలపై యువత వీధుల్లోకి రావడం యాదృచ్ఛికం కాదు. ఇది అవకాశాలు కోల్పోతున్న ఒక తరం వ్యక్తం చేస్తున్న ఆవేదన. కానీ ఈ నిరసనలను వినాల్సిన పాలకులు వాటిని రాజకీయ కోణంలో చూడడం, ప్రశ్నించే యువతను విమర్శించడం ఆందోళనకర పరిణామం. యువతను దేశ నిర్మాణంలో భాగస్వాములుగా చూడాల్సిన ప్రభుత్వం, వారిని కేవలం ఎన్నికల సమయంలో ఓటు బ్యాంకుగా మాత్రమే చూడడం ప్రమాదకరం. ఉద్యోగాల గురించి ప్రశ్నిస్తే దేశభక్తి పాఠాలు చెప్పడం, జీవనోపాధి గురించి అడిగితే అభివృద్ధి గణాంకాలు చూపించడం సమస్యలకు పరిష్కారం కాదు. ఆకలి, నిరుద్యోగం, అసమా నతలు గణాంకాలతో తగ్గవు. వాటికి అవసరమైనది సమర్థమైన విధానాలు. ఇటీవలి రాజకీయ పరిణామాలు కూడా యువతలో అనేక ప్రశ్నలను లేవనెత్తుతు న్నాయి. పాలకుల విధానాలపై అసంతృప్తికి తాజా ప్రతీకగా నిలిచింది 'కాక్రోచ్ జనతా పార్టీ' (సిజెపి). మొదట ఇది ఒక వ్యంగ్య రాజకీయ-సామాజిక ఉద్యమంగా ప్రారంభ మైంది. నిరుద్యోగ యువతను 'కాక్రోచ్లు', 'పరాన్న జీవులు'గా అభివర్ణించారన్న ఆరోపణల నేపథ్యంలో సోషల్ మీడియాలో యువత ఆగ్రహం వ్యక్తమైంది. ఆ ఆగ్రహం క్రమంగా ఒక డిజిటల్ ఉద్యమంగా మారింది. వ్యంగ్య పోస్టులు, మీమ్స్, వీడియోలతో ప్రారంభమైన ఈ ప్రచారం కొన్ని రోజుల్లోనే కోట్లాది మంది యువతను ఆకర్షించింది. కాక్రోచ్ జనతా పార్టీ అసలు బలం దాని పేరులో కాదు, దాని వెనుక ఉన్న ఆవేదనలో ఉంది. ఉద్యోగాలు లేక, భవిష్యత్తుపై భరోసా లేక, ప్రభుత్వాల హామీలపై నమ్మకం కోల్పోతున్న ఒక తరం తన అసంతృప్తిని కొత్త భాషలో వ్యక్తం చేస్తోంది. ఇది కేవలం సోషల్ మీడియా ట్రెండ్ కాదు. యువత మనస్తత్వంలో జరుగుతున్న మార్పుకు సంకేతం. నేడు అవకాశవాద రాజకీయాలు, ప్రజా సమస్యల కంటే ప్రచార రాజకీయాలకు ప్రాధాన్యత పెరగడం, కార్పొరేట్ ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యం లభిస్తున్నదన్న విమర్శలు యువతలో విశ్వాస సంక్షోభాన్ని పెంచుతున్నాయి. రాజకీయ పార్టీలు యువతను ఆకర్షించడానికి సోషల్ మీడియా ప్రచారాలకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ, ఉద్యోగాల కల్పనకు మాత్రం తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదు. జెన్-జీ తరం కోరుకుంటున్నది చాలా స్పష్టమైనది. వారికి మత విద్వేషాలు అవసరం లేదు. కుల, మత రాజకీయాల కంటే ఉద్యోగ భద్రత ముఖ్యం. ద్వేష ప్రసంగాల కంటే మంచి విద్య ముఖ్యం. భారీ విగ్రహాలు, ఆర్భాట ప్రాజెక్టుల కంటే ఉపాధి అవకాశాలు ముఖ్యం. వారు ప్రపంచ స్థాయి నైపుణ్యాలు సంపాదించ డానికి సిద్ధంగా ఉన్నారు. కానీ ఆ నైపుణ్యాలకు తగిన అవకాశాలు దేశంలోనే లభించాలనుకుంటున్నారు. నేడు అనేక మంది యువకులు విదేశాలకు వలస వెళ్లేందుకు ప్రయత్నించడం కూడా దేశీయ ఉపాధి పరిస్థితులపై ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఇంజినీరింగ్, వైద్య, సాంకేతిక విద్యల్లో ప్రతిభ కనబరిచిన యువత దేశం విడిచి వెళ్లాల్సిన పరిస్థితి గర్వకారణం కాదు. ఇది దేశ విధానాల వైఫల్యానికి సంకేతం. యువత శక్తిని దేశాభివృద్ధికి వినియోగించలేకపోతే, అది సామాజిక అసంతృప్తికి దారితీస్తుంది. పాలకులు గుర్తుంచు కోవాల్సిన విషయం ఏమిటంటే, జెన్-జీ తరం మౌనంగా ఉండే తరం కాదు. ప్రశ్నించే తరం. సమాచారాన్ని పరిశీలించే తరం. వాస్తవాలను పోల్చిచూసే తరం. అందువల్ల ప్రచారాలతో మాత్రమే వారిని ప్రభావితం చేయడం సాధ్యం కాదు. ఉద్యోగాల కల్పన, ప్రభుత్వ రంగ నియామకాల వేగవంతం, విద్యావ్యవస్థ బలోపేతం, స్టార్టప్లకు మద్దతు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ప్రోత్సాహం వంటి చర్యల ద్వారానే యువత విశ్వాసాన్ని గెలుచుకోవచ్చు. భారత యువత ఈ రోజు అడుగుతున్నది - 'మాకు భవిష్యత్తు ఎక్కడ?' ఈ ప్రశ్నకు సమాధానం ఇవ్వకుండా దేశం అభివృద్ధి చెందుతోందని చెప్పడం సరిపోదు. యువత ఆగ్రహం, నిరాశ, అసంతృప్తి మరింత పెరిగితే అది కేవలం ఒక వర్గం సమస్యగా మిగలదు. అది దేశ ఆర్థిక, సామాజిక, రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపుతుంది. అందుకే కేంద్ర ప్రభుత్వం కాక్రోచ్ జనతా పార్టీ వాటిపై ఆగ్రహం వ్యక్తం చేయకుండా, ముందు జెన్ - జీ ఆవేదనను అర్థం చేసుకోవాలి. లేదంటే పాలకుల మెడలు వంచే శక్తి యువతకే ఉంటుంది.

# వర్క్ ఫ్రమ్ హోమ్.. కొత్త కండీషన్




టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ , విప్రో అడుగుజాడల్లో నడుస్తూ మరో దేశీ ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్.. తన వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని మరింత కఠినతరం చేసింది. అదనపు వర్క్ ఫ్రమ్ హోమ్ రోజులను కోరుకునే ఉద్యోగుల కోసం కొత్త షరతులను ప్రవేశపెట్టింది. బెంగళూరు ప్రధాన కార్యాలయంగా ఉన్న ఇన్ఫోసిస్, ఇకపై ఒక్కో త్రైమాసికంలో గరిష్టంగా ఐదు అదనపు వర్క్ ఫ్రమ్ హోమ్ రోజులు లేదా వర్క్ ఫ్రమ్ ఆఫీస్ మినహాయింపులకు మాత్రమే అనుమతి ఇస్తుంది. ఉద్యోగి లేదా అతనిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు సంబంధించిన క్లిష్టమైన వైద్య పరిస్థితులు ఉన్నప్పుడు మాత్రమే దీనికి మినహాయింపు ఉంటుంది. అలాంటి సందర్భాల్లో డాక్టర్ వెరిఫికేషన్‌తో పాటు అవసరమైన డాక్యుమెంట్లు తప్పనిసరిగా సమర్పించాలి. ప్రస్తుతం జాబ్ లెవల్ 5, అంతకంటే తక్కువ స్థాయిలో ఉన్న ఉద్యోగులు నెలకు కనీసం 10 రోజులు కార్యాలయం నుంచి పని చేయాల్సి ఉంటుంది. ఈ కొత్త నిబంధనలు, అదనంగా సహాయక వర్క్ ఫ్రమ్ హోమ్ రోజులు కోరే అభ్యర్థనలపై మరింత నియంత్రణకు ఉద్దేశించినవిగా కంపెనీ తెలిపింది. ఉద్యోగులకు మేనేజర్లు పంపిన ఈమెయిల్స్ ప్రకారం.. అదనపు వర్క్ ఫ్రమ్ హోమ్ ఆమోదం కోసం వచ్చే అభ్యర్థనల సంఖ్య ఇటీవల గణనీయంగా పెరిగింది. ఈ నేపథ్యంలో ఏదైనా వర్క్ ఫ్రమ్ హోమ్ అభ్యర్థన ఉంటే ఈమెయిల్ ద్వారా కాకుండా సిస్టమ్ ద్వారా ముందస్తు ఆమోదం పొందాలని స్పష్టం చేశారు. చివరి నిమిషంలో సమస్యలు తలెత్తకుండా ఉద్యోగులు ముందుగానే ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. "పాలసీ ప్రకారం అభ్యర్థన ఆమోదించబడకపోతే, మేనేజర్లుగా తాము చేయగలిగేదేమీ లేదు" అని పేర్కొన్నారు. దేశంలో రెండవ అతిపెద్ద ఐటీ సంస్థగా ఉన్న ఇన్ఫోసిస్‌లో 3 లక్షల మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. కంపెనీ 2023 నవంబర్ 20న రిటర్న్-టు-ఆఫీస్ విధానాన్ని ప్రకటించినప్పటికీ, దాన్ని 2024 మార్చి 10 నుంచి పూర్తిస్థాయిలో అమలు చేయడం ప్రారంభించింది. ఈ విధానం ప్రకారం ఉద్యోగులు కార్యాలయంలో కనీసం మూడు గంటలు గడపాల్సి ఉంటుంది.

# ఈ-గేమింగ్ రంగంలో నియామకాలు భళా!


భారతీయ గేమింగ్ పరిశ్రమ ప్రస్తుతం ఒక కీలక మలుపులో ఉంది. రియల్ మనీ గేమింగ్ పై ఉన్న ఆంక్షలు సుమారు రెండు లక్షల ఉద్యోగాలపై ప్రభావం చూపుతాయనే ఆందోళనల మధ్య, ఈ-గేమింగ్ రంగం అనూహ్య రీతిలో పుంజుకుంటోంది. గడిచిన ఐదు నెలలుగా పరిశ్రమ తన వ్యూహాలను మార్చుకుంటూ, ప్రతిభను నిలుపుకోవడమే కాకుండా కొత్త విభాగాల్లో ఉపాధి అవకాశాలను సృష్టిస్తోంది.

## కోర్ డెవలప్‌మెంట్‌కు క్రేజ్

ప్రస్తుతం భారతీయ గేమింగ్ మార్కెట్ కేవలం వినోదం కోసమే కాకుండా హై-ఎండ్ గేమ్ డెవలప్‌మెంట్ హబ్‌గా మారుతోంది. ఇన్‌స్టాహైర్ గణాంకాల ప్రకారం, ప్రస్తుతం ఈ రంగంలో 50,000 నుంచి 60,000 వరకు ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. యూనిటీ , అన్‌రియల్ డెవలపర్లు, సీంం ఇంజినీర్లు, 3డీ ఆర్టిస్టులు, గేమ్ డిజైనర్లకు గిరాకీ పెరిగింది. మొత్తం ఉద్యోగాల్లో వీటి వాటా 70-80 శాతంగా ఉంది. భారతీయ స్టూడియోలు ఇప్పుడు అంతర్జాతీయ స్థాయి ~~~ క్వాలిటీ టైటిల్స్ రూపొందించడంపై దృష్టి పెట్టాయి. టోర్నమెంట్ మేనేజర్లు, కంటెంట్ క్రియేటర్లు, అనలిస్ట్ ఉద్యోగాల సంఖ్య వేగంగా పెరుగుతోంది. 2026 చివరి నాటికి గేమింగ్ రంగంలో ఉపాధి 60-70 శాతం వృద్ధి చెందుతుందని ఇన్‌స్టాహైర్ అంచనా వేసింది.

## నియంత్రణలతో భరోసా

'ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ చట్టం, 2025' అమల్లోకి రావడం పరిశ్రమకు ఒక వరంలా మారిందని కొందరు నిపుణులు చెబుతున్నారు. ఇది ఆర్‌ఎంజీ, సాధారణ ఈ-గేమ్స్ మధ్య స్పష్టమైన సరిహద్దులను ఏర్పరిచినట్లు తెలుపుతున్నారు. '75 శాతం భారతీయ ఈ-స్పోర్ట్స్ ప్లేయర్లు ఈ రంగాన్ని ఒక గౌరవప్రదమైన కెరీర్‌గా భావిస్తున్నారు. కేవలం ప్లేయర్లుగానే కాకుండా కోచ్‌లు, ఈవెంట్ మేనేజర్లుగా మారేందుకు 56 శాతం మంది ఆసక్తి చూపుతున్నారు' అని జెంట్‌సింథసిస్ సర్వే తెలిపింది.



## ప్రతిభను వదులుకోని కంపెనీలు

ఆర్‌ఎంజీ కంపెనీల్లో గతంలో నియామకాలు తాత్కాలికంగా నెమ్మదించినప్పటికీ అక్కడ ఉన్న నైపుణ్యం కలిగిన సిబ్బందిని ఇతర గేమింగ్ విభాగాలు అందిపుచ్చుకుంటున్నాయి. డ్రీమ్ స్పోర్ట్స్ తమ వద్ద ఉన్న ప్రతిభను వదులుకోకుండా తమ గ్రూప్‌లోని ఇతర ఏడు ప్లాట్‌ఫారమ్‌ల్లో ఉద్యోగులను సర్దుబాటు చేస్తామని ప్రకటించింది. ఫెలిసిటీ గేమ్స్ గతంలో ఆర్‌ఎంజీ విభాగాల్లో పనిచేసిన హెడ్ ఆఫ్ ఇంజినీరింగ్, అనలిటిక్స్ వంటి కీలక నిపుణులను నియమించుకుంది. పరిశ్రమ నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఆర్‌ఎంజీపై ఆంక్షలు ఒక రకంగా ఇతర గేమింగ్ విభాగాలు గ్లోబల్ స్థాయిలో ఎదిగేందుకు మార్గం సుగమం చేశాయి.

# యాప్‌రే యాప్..

## డౌన్‌లోడ్స్‌లో ప్రపంచంలో మనమే టాప్

మొబైల్ అంటేనే యాప్స్. ఉత్పాదకత, వినోదం, సోషల్ మీడియా, విద్య, యుటిలిటీ, ఈ--కామర్స్.. అవసరం ఏదైనా మొబైల్ అప్లికేషన్స్‌తోనే (యాప్స్) మన జీవితం ముడిపడి ఉంది. ప్రపంచవ్యాప్తంగా గత ఏడాది 14,900 కోట్ల యాప్ డౌన్‌లోడ్స్ నమోదయ్యాయంటే వీటికి ఉన్న డిమాండ్ అర్థం చేసుకోవచ్చు. డౌన్‌లోడ్స్‌తోపాటు వినియోగంలోనూ భారత్ అగ్రస్థానంలో ఉంది. ఐఓఎస్, గూగుల్ ప్లే స్టోర్ వేదికగా ప్రపంచవ్యాప్తంగా గత ఏడాది నిమిషానికి వివిధ రకాల యాప్స్‌నకుగాను 2,84,000 డౌన్‌లోడ్స్ నమోదయ్యాయి. ఫీచర్స్, కంటెంట్, సేవల కోసం మొబైల్ యూజర్లు ఈ యాప్స్‌నకు నిమిషానికి రూ.2.9 కోట్లు ఖర్చు చేశారు. తొలిసారిగా గేమ్స్ కంటే యాప్స్‌పై అధికంగా వ్యయం చేశారని అమెరికాకు చెందిన డిజిటల్ ఇంటెలిజెన్స్, యాప్ డేటా ఎనాలిసిస్ కంపెనీ సెన్సార్ టవర్స్ వెల్లడించింది. ఈ నేపథ్యంలో యాప్‌ల కథాకమామీషు ఎలా ఉందో చూద్దాం..







**2025లో మొబైల్ యాప్ ప్రపంచం**

| | |
|---|---|
| యాప్ డౌన్‌లోడ్స్ 14,900 కోట్లు | వెచ్చించిన టైమ్ 5.3 లక్షల కోట్ల గంటలు |
| కస్టమర్ల ఖర్చు రూ.15,29,720 కోట్లు | సగటు సమయం ఒక్కో యూజర్ రోజుకు 3.6 గంటలు |
| వినియోగం - నెలకు 34 యాప్స్ | |

**2025లో యాప్ డౌన్‌లోడ్స్‌లో టాప్-5 దేశాలు.. (కోట్లలో)**

| | |
|---|---|
| భారత్ | 2,550 |
| అమెరికా | 1,260 |
| బ్రెజిల్ | 929 |
| ఇండోనేసియా | 778 |
| చైనా | 615 |

**2025లో భారత్‌లో విభాగాల వారీగా టాప్ డౌన్‌లోడ్స్, యాప్ వివరాలు**

| విభాగం | మొత్తం డౌన్‌లోడ్స్ (కోట్లలో) | టాప్ యాప్ |
|---|---|---|
| సోషల్ మీడియా | 89.6 | ఇన్‌స్టాగామ్ |
| వీడియో ఎడిటింగ్ | 66 | మాస్ట్ |
| ఫొటో ఎడిటింగ్ | 62.5 | రెమిని |
| షాపింగ్ | 55.5 | మీషో |
| ఓటీటీ | 55.2 | జియోహాట్‌స్టార్ |

# ఈ ఆరు అలవాట్లు పాటిస్తే మధుమేహాన్ని అదుపులో పెట్టుకోవచ్చట..!

మనం తినే ప్రతి ముద్ద శరీరానికి శక్తిని ఇవ్వడమే కాదు, రక్తంలో చక్కెర స్థాయిల (రాబస్త్రుతీ శ్రీవజవశ్రీం) ను కూడా నిర్ణయిస్తుంది. ఒకసారి బ్లడ్ షుగర్ ఎక్కువైనా, ఒక్కసారిగా తగ్గిపోయినా శరీరం వెంటనే సంకేతాలు ఇస్తుంది. అలసట, ఆకలి, చిరాకు, ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు మొదలవుతాయి. అయితే రోజువారీ జీవితంలో కొన్ని సాధారణ అలవాట్లు పాటిస్తే బ్లడ్ షుగర్‌ను రోజంతా స్థిరంగా ఉంచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. పాటించాల్సిన ఆ అలవాట్లు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం..

## సమతుల ఆహారం

బ్లడ్ షుగర్‌ను నియంత్రించడంలో సమతుల ఆహారం కీలకంగా పనిచేస్తుంది. ప్రతి భోజనంలో ప్రొటీన్, పీచు, గుడ్ కొలెస్ట్రాల్ ఉండేలా చూసుకోవాలి. చికెన్, చేపలు, గుడ్లు, పప్పులు, టోఫూ వంటి ప్రొటీన్ ఆహారాలు మంచివి. కూరగాయలు, చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలి. తీపి పదార్థాలు, ప్రాసెస్డ్ ఫుడ్, శీతల పానీయాలను తగ్గించడం మంచిది.

## తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్

అన్ని కార్బోహైడ్రేట్లు ఒకేలా పనిచేయవు. తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న ఆహారం నెమ్మదిగా జీర్ణమవుతుంది. దాంతో రక్తంలో చక్కెర ఒక్కసారిగా పెరగదు. ఓట్స్, బ్రౌన్‌రైస్, క్వినోవా, పప్పులు, పీచు ఎక్కువగా ఉన్న కూరగాయలు ఇందుకు మంచి ఎంపికలు. వీటిని రోజువారీ ఆహారంలో చేర్చడం వల్ల గ్లూకోజ్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి.

## భోజనం సమయం

ఉదయం అల్పాహారాన్ని ఎప్పుడూ మానేయొద్దు. నిద్రలేచిన రెండు గంటల్లోపు బ్రేక్‌ఫాస్ట్ చేయడం మంచిది. మూడు నుంచి నాలుగు గంటల వ్యవధిలో ఆహారం తీసుకోవాలి. తినేటప్పుడు ముందుగా కూరగాయలు, తర్వాత ప్రొటీన్, చివరగా కార్బోహైడ్రేట్లు తీసుకోవడం ఉపయోగకరం. చిన్న ప్లేట్లు ఉపయోగిస్తే ఆహార పరిమాణాన్ని కూడా సులభంగా నియంత్రించవచ్చు.

## రోజువారీ అలవాట్లు


భోజనం చేసిన వెంటనే పది నిమిషాలు నడవడం మంచి ఫలితాలు ఇస్తుంది. వారానికి కనీసం మూడు రోజులు కండరాల బలం పెంచే వ్యాయామాలు చేయాలి. మొత్తం వారానికి 150 నిమిషాల శారీరక శ్రమ ఉండేలా చూసుకోవాలి. రోజూ 7 నుంచి 9 గంటల నిద్ర అవసరం. ఒత్తిడిని తగ్గించేందుకు ధ్యానం లేదా శ్వాస వ్యాయామాలు చేయడం కూడా మంచిదే. రోజంతా తగినంత నీరు తాగడం మర్చిపోవద్దు.

## ఆహార పరిమాణం

ఎంత ఆరోగ్యకరమైన ఆహారం అయినా మోతాదుకు మించి తింటే ప్రయోజనం తగ్గుతుంది. అందుకే ఒకేసారి ఎక్కువగా తినకుండా జాగ్రత్త పడాలి. చిన్నచిన్న మోతాదుల్లో ఆహారం తీసుకోవడం మంచిది. మధ్యలో ఆకలివేస్తే పండ్లతోపాటు బాదం, వాల్‌నట్స్ లేదా కొద్దిగా చీజ్ తీసుకోవచ్చు. ఇలా చేస్తే ఆకలి కూడా అదుపులో ఉంటుంది.

## తరచూ పరీక్ష

మధుమేహం ఉన్నవారు రక్తంలో చక్కెర స్థాయిలను క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలి. ఏ ఆహారం తిన్న తర్వాత షుగర్ ఎలా మారుతోందో గమనించాలి. ఆ సమాచారం ఆధారంగా ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవచ్చు. అవసరమైతే వైద్యుడి సలహాతో డైట్ ప్లాన్‌ను మార్చుకోవాలి.



NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .